

# తూర్పుకనుమల్లో గిరిజనుల మనుగడపై ప్రభుత్వ విధానాల ప్రభావం






# తూర్పుకనుమల్లో గిరిజనుల మనుగడపై ప్రభుత్వ విధానాల ప్రభావం

**సీమాముండోలి**
ధాత్రి సెంటర్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ అండ్ సమత

2011

# ధన్యవాదాలు


"తూర్పుకనుమల్లో గిరిజనుల మనుగడపై ప్రభుత్వ విధానాల ప్రభావం" అనే సూక్ష్మస్థాయి అధ్యయనం ద్వారా స్థానిక ప్రజలపై నిర్దిష్ట ప్రభుత్వ విధానాల ప్రభావాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లాలోని షెడ్యూలు ప్రాంతాల్లో నివసించే ఆదివాసులు/గిరిజనులు/మాలవాసులు తమ భూమిలోను, అడవులతోను విశిష్ట అనుబంధం కలిగి ఉన్నారు. వారి సంప్రదాయక వ్యవసాయ పద్ధతులు ఒక రకమైన ఆహారభద్రత కల్పిస్తుండగా, చుట్టుపక్కల ఉండే అడవులు వారి రోజువారీ ఇంటి ఖర్చులు, నగదు అవసరాలను తీరుస్తున్నాయి. ఆదివాసీల జీవితాలను మెరుగుపరిచేందుకు అనేక ప్రభుత్వ కార్యక్రమాలను పథకాలను ప్రవేశపెట్టడం, ప్రతిపాదించడం జరిగింది. వీటిలో కాఫీతోటల పెంపకం ఎప్పటి నుంచో ఉండగా ఇటీవల తూర్పుకనుమల్లో బాక్సైట్ తవ్వకానికి ప్రతిపాదనలు వచ్చాయి. గిరిజనుల ఆదాయాన్ని పెంచడం, వారిని అభివృద్ధి చేయడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని చెబుతున్నారు. అయితే ఈ రెండు కార్యక్రమాలూ స్థానిక ఆదివాసీ ప్రజల జీవితాలపై, పర్యావరణంపై భిన్నమైన, దీర్ఘకాలికమైన ప్రభావాన్ని చూపాయి. ఈ ప్రాంతంలోని గిరిజనుల అభివృద్ధికి దోహదం చేయగల ఉత్తమ పద్ధతులు ఏవి అన్న విషయాన్ని అర్థం చేసుకునే – ***అవసరమైన ప్రశ్నలు కూడా లేవనెత్తే*** – ప్రయత్నం ఈ సూక్ష్మస్థాయి అధ్యయనంలో జరిగింది. ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లా దమన్‌జోడిలో బాక్సైట్ మైనింగ్ కారణంగా నిరాశ్రయులైన గిరిజనుల పరిస్థితులను గురించి కూడా ఈ నివేదిక ప్రస్తావిస్తుంది.

అధ్యయనానికి అవసరమైన ప్రాథమిక సమాచారాన్ని విశాఖపట్నం జిల్లా బీస్‌పురం, నిమ్మలపాడు గ్రామాలతోపాటు బాక్సైట్ మైనింగ్ ప్రభావితప్రాంతమైన దమన్‌జోడి నుంచి సేకరించాం. మాకు సమయం ఇచ్చి మేము అడిగిన అనేక ప్రశ్నలకే ఓపిగ్గా సమాధానమిచ్చిన వారందరికీ నా కృతజ్ఞతలు. వారిలో ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అలాగే విశాఖపట్నం పాడేరు కేంద్రంగా పనిచేస్తున్న సామాజికసంస్థ ఆదివాసిమిత్ర కార్యకర్తల బృందానికీ నా కృతజ్ఞతలు. వారి సహాయసహకారాలు లేనిదే ఈ అధ్యయనం సాధ్యమయ్యేదికాదు. నా అసంఖ్యాక సందేహాలు, ప్రశ్నలకు ఓపిగ్గా జవాబులిచ్చిన, క్షేత్రస్థాయి సమాచార సేకరణకు సమన్వయకర్తగా వ్యవహరించిన కె.మన్మథరావుగారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఆయన బృందం సభ్యులు – ముఖ్యంగా కె.సన్నిబాబు, కె.రేఖ, ఆర్.కృష్ణారావు, జి.గుండన్న, వి.సూర్యప్రసాద్, కె.రామరాజు, ఎం.నూకాలమ్మ, కె.రామన్నల సహకారం మరవలేనిది. అదే విధంగా ఒరిస్సాలోని దమన్‌జోడిలో సమాచార సేకరణకు కుఫాగరడ ఎంతగానో సహాయపడ్డారు.

ఈ అధ్యయనంలో మొదటి నుంచి చివరివరకు తమ అమూల్యమైన మద్దతు అందించిన సమత సిబ్బంది అందరికీ నా కృతజ్ఞతలు. ముఖ్యంగా సమన్వయపరంగా సహాయపడిన కె.వి.సీతారామరాజు, సుశీలామరార్‌లకు, అనువాదంలో సహాయపడిన స్వరూప పి.రాజ్యలక్ష్మి, దాలయ్యలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.కొన్ని ఫోటోలు ఉపయోగించుకోడానికి అనుమతించిన కల్పవృక్షకు చెందిన పంకజ్‌సెఖ్‌సారియాకు మిగతా ఫోటోలు ఇచ్చిన సమతకు నా ధన్యవాదాలు.

ఈ అధ్యయనాన్ని నిర్వహించేందుకు ఆర్థిక సహాయం అందించిన అశోక ట్రస్ట్ ఫర్ రిసెర్చ్ ఇన్ ఇకాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్‌కు నా కృతజ్ఞతలు. అలాగే వివిధ దశల్లో అవసరమైన సహాయాన్ని ఓపిగ్గా అందించిన డాక్టర్ సీమాపురుషోత్తమన్‌కు ధన్యవాదాలు.

అన్నిటికంటే ముఖ్యంగా అధ్యయనం మొదలు పెట్టినప్పటినుంచి తుది నివేదిక పూర్తయ్యేవరకు మార్గదర్శకత్వం వహించి ఈ ప్రాజెక్టును విజయవంతంగా నిర్వహించడంలో కీలకపాత్ర వహించిన ధాత్రి రిసోర్స్ సెంటర్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ డైరెక్టర్ కె.భానుమతికి నా ప్రప్రత్యేక కృతజ్ఞతలు. ఈ ఘనత చాలా వరకు ఆమెకే చెందుతుంది.



**సీమాముండోలి**

ధాత్రి సెంటర్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ అండ్ సమత

## విషయసూచిక


**సెక్షన్ 1 :** తూర్పుకనుమలు – పర్యావరణం, ప్రజలు, న్యాయరక్షణల – నేపథ్యం.

తూర్పుకనుమలు : జీవవైవిధ్యం, పర్యావరణాల చిత్రం

తూర్పుకనుమలకు ముప్పు, పరిరక్షణ

తూర్పుకనుమల్లో గిరిజన సమూహాలు, వారి జీవనవిధానాలు, జీవనోపాధులు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆదివాసులకు రాజ్యాంగ, న్యాయరక్షణలు ఆంధప్రదేశ్ తూర్పుకనుమల్లో ఏకపంటగా కాఫీసాగు, బాక్సైట్ మైనింగ్ : నేపథ్యం.

**సెక్షన్ 2:** ఉదాహరణాత్మక అధ్యయనాలు (కేస్ స్టడీస్)

ఒకటో భాగం : విశాఖపట్నం జిల్లా బీస్‌పురం, నిమ్మలపాడు గ్రామాలలో ఆదివాసి జీవనోపాధులు, ఆహారభద్రతపై ఉదాహరణాత్మక అధ్యయనం.

జిల్లా నేపథ్యం

గ్రామం, కుటంబాల వివరాలు

భూమి వివరాలు

వ్యవసాయం, ఆహారభద్రత

కాఫీసాగు

అడవే ఆధారం

కోళ్ళు, పశువులు

ఉపయోగించుకునే ప్రభుత్వ పథకాలు

వలసలు, రోజు కూలీ

ప్రధాన అంశాలు, చర్చ

భాగం : 2 కోరాపుట్ జిల్లాలో బాక్సైట్ మైనింగ్ వల్ల జరిగిన స్థానిక ప్రజల నిరాశ్రయత ప్రభావాలపై ఉదాహరణాత్మక అధ్యయనం.

జిల్లా నేపథ్యం

నిరాశ్రయత, పరిహారం/పునరావాసం

ప్రభావిత గ్రామాలలో నివసించే పిల్లల చదువుల పరిస్థితి

బాలశ్రామికులు

ఆరోగ్యం, పర్యావరణకు సంబంధించిన భయాలు

సామాజిక కల్లోలం, లైంగిక వేధింపు

స్థానికులు కోల్పోయిందేమిటి

అధ్యయనంలో ప్రధానంగా తేలిన అంశాలు, చర్చలు

**సెక్షన్ 3 :** సిఫార్సులు, ముగింపు

ప్రస్తావనలు

అనుబంధాలు

పదాలు

# తూర్పు కనుమలలోని ఆదివాసి తెగల జీవనోపాధి పరిరక్షణ- ప్రభుత్వ విధానాల ప్రభావము

భారత దేశ జనాభాలో ఎనిమిది శాతం పైగా ఉన్న ఆదివాసులు, షెడ్యూలు తెగలు, దేశ ప్రజలకు మన భారత రాజ్యంగము ప్రత్యేక పరిరక్షణ హోదా కల్పించింది. తరిగిపోగా మిగిలిన అడవులో వీరు నివాసముంటున్నారు. తొమ్మిది రాష్ట్రాలలో అత్యధికంగా గిరిజన తెగలు ఉన్న వారి పరిరక్షణ, నియంత్రణ విధానాలను నిర్దేశిస్తూ రాజ్యంగంలో ఐదవ షెడ్యూలు రూపొందించడమైనది. ఆంధ్రరాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలు, విశాఖపట్నం జిల్లాతో సహా ఈ ఐదవ షెడ్యూలు పరిధిలోకి వస్తాయి. సుమారుగా యాభై లక్షల మంది జనాభా వేరు వేరు తెగలకు చెందిన వారు ఈ జిల్లాలో నివాసితులై ఉన్నారు. ఇందులో కోదు (పిటిజి) తెగలు వారు కూడా ఉన్నారు. వీరు తూర్పు కనుమలలోని అడవులలోను, కొండలపైన ఉండేపల్లెలోను నివసించుతున్నారు. ఈ నాటికీ పోడు వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తూ ఎన్నో రకాల ధాన్యం, జొన్న, పప్పు దినుసుల, నూనెగింజలు, కూరాగాయలు పండిస్తున్నారు. కలపేతర అటవీ ఫలసాయ సేకరణ వారి జీవన విధానంలోను, ఆధాయ వనరులలోను, భాగమైనది. వీటిని కొంత సొంత వినియోగానికి, కొంత అమ్మకానికి వినియోగిస్తున్నారు. ఈ ప్రాంతములలోని అడవులలో అమూల్యమైన వాణిజ్య పంటలు, పండ్లతోటలు, ఔషధ మొక్కలు విరివిగా పండుతున్నాయి. ఇది కాక పూటతోటలు, పళ్ళతోటల పెంపకానికి ఎంతో ప్రోత్సహం లభించినది.

అదివాసి తెగల జీవితాలు అడవితోనూ, అటవీ భూములతోనూ, సహజ వనరులతోనూ పూర్తిగా ముడిపడి ఉన్నాయి. అవే వారి జీవనానికి మూలధారాలు నేలను దున్నడం, పంటలు పండించడం, అటవీ సమాగ్రి పోగు చేయడం వంటి పనులు పైకి వారి జీవన విధానం చాలా సామాన్యంగా ఉన్నట్లు కనిపింపచేస్తుంది. కానీ అందులో వారికి తరతరాలుగా అందుతున్న క్లిష్టమైన ఒక జీవన విధానపు సూత్రం మిళితమై ఉన్నది. దీని వలనే వీరు చుట్టూ ఉన్న వనరులను ఎక్కువ కాలం ఉపాధి కల్పించే విధంగా మలచుకొనే విధానము అలవరుచుకున్నారు. అయితే ఇది ఏమీ ప్రశాంతమైన జీవితం కాదు. నిరక్షరాసత్య, అనారోగ్యము, మృత్యువాత, పోషకాహారలోపము వారి జీవితాలను వెంటాడుతూ వస్తున్నాయి. ప్రభుత్వం నుంచి కానీ, బయట సంఘం నుంచి కానీ ఏ విధమైనా సహాయ సహాకారాలు అందకపోయినా వీరు బ్రతుకు వెళ్ళదీస్తూనే ఉన్నారు. అయితే ఇటీవల తూర్పు కనుమలలోని ఆదివాసులు, అంతే కాదు మన దేశంలోని ఇతర ప్రాంతాలలోను ప్రపంచంలోను అనేక ప్రదేశాలలో నివసించే ఆదివాసి గిరిజన తెగలకు, తమ ప్రమేయం, అభిమతానికి సంబంధం లేని బాహ్యాశక్తుల ప్రభావానికి ఎదుర్కొంటున్నారు. చాలా సమయాలలో ఈ మార్పులు వారి ఇష్టాయిష్టాలుకు సంబంధం లేకుండా వారితో సంప్రదించకుండా వారిపై నిర్దేశింపబడుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ తూర్పు కనుమలలలో జరుగుతున్న మార్పులు రెండు ప్రధానమైనవి. ఒకటి కాఫీ ఏకసాగు, రెండవది బాక్సైట్ గనులు. ఈ రెండు కార్యక్రమాలు ఆదివాసీ గిరిజన తెగల ఆర్థిక పురోగతికి ఆ ప్రాంతపు అభివృద్ధికి దోహదపడతాయి అనే వాగ్దానముతో భరోసాతో మొదలైయాయి. సాంప్రదాయకంగా కాఫీ పండించమని ఈ ప్రదేశాలలో కాఫీ తోటలు పెంపకం ముఖ్యమైన సామాజిక ఆర్థిక పురోగతి లక్ష్యంగా చూపబడుతుంది. మొదటిది బలహీనమైన తెగలకు ఆధిక రాబడి కల్పించడం మరియు దేశంలోనూ, ప్రపంచంలోని ఉన్న సేంద్రియ కాఫీ అవసరాలను తీర్చుట, రెండోది బాక్సైట్ గనులు

కూడా ఈ ప్రాంతపు ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిగలవనే, అందు వలన అధిక రాబడి, మెరుగైన మౌలిక సదుపాయములు కలుగునని ప్రచారము చేస్తున్నారు. అయితే ఈ నిర్ణయాల వలన కలుగు ప్రభావం ఆ ప్రాంతపు జీవన వైవిధ్యము మరియు పర్యావరణపై ఎంతో ప్రభావం చూపుతుంది. దీని వలన ఈ అడవులపైనా, ఈ అటవీ నేలపైనా ఆధారపడిన గిరిజన తెగల ఉనికిపైనా, వారి మనుగడపైనా దీని ప్రభావం ఉంటుంది. ఈ పరిస్థితి కొత్తదేం కాదు. ప్రోత్సాహపరుచుట మరియు "అభివృద్ధి కార్యక్రమాలు" గిరిజన భూములలో జరగడం దేశ వ్యాప్తంగా ఎక్కువుతోంది. అయితే ఈ సమయంలో మనం అధ్యాయనం చేయవలసినది. ఈ పథకాల వలన తరతరాలుగా ఇక్కడ సహజ వనరులపై ఆధారపడిన గిరిజన తెగలకు కలిగే అనర్థాలు, మార్పులు. ఇదే కాక ఇక్కడ జరిగే ఈ మార్పులకు వారితో సంప్రదింపు అంగీకారము ఎంత వరకు గ్రహింపబడ్డాయనేది విచారించవలసిన విషయము. కాఫీతోటలు పెంపకం, బాక్సైట్ గనుల నేపథ్యంలో గిరిజన తెగల జీవన సరళిపై అక్కడ పరిసరాలపై ప్రజలపై అభివృద్ధి పథకాల వలన కలుగు మార్పు అధ్యయనం చేయడమే ముఖ్యోద్దేశ్యము.

ఈ అధ్యయనం గురించి

అవసరం

దేశంలోని ఇతర గిరిజన ఆదివాసి తెగల వలనే తూర్పు కనుమలలో గిరిజన తెగలు కూడా ఈ అటవీనేలపైన, ఈ అడవులోను తమ జీవనాన్ని కొనసాగించ గలుగుతున్నారు. వీరిలో చాలా తెగలు దారిద్ర్యంలో ఉన్నా, మరీ అత్యవసర పరిస్థితులలో వారు సహజ వనరులపై ఆధారపడుతున్నారు. సాంప్రదాయకంగా వస్తున్న మిశ్రమ వ్యవసాయ విధానలు వారి ఆహార భద్రతకు, వారి అవసరాలు తీర్చుటకు ఉపయోగించ గలుగుతున్నారు. ఈ మధ్య కాలంలో కొన్ని ప్రభుత్వాలు ఆదివాసుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికై కొత్త విధానాలు, పథకాలు ప్రవేశ పెట్టారు. ఇవి ఆదివాసీ గిరిజన తెగల జీవితాలలోను, వారు ఆధారపడే పరిసరాలపైనా రెండు మూడు విధాలుగా ప్రభావం చూపేవిగా ఉన్నాయి. ఇందులో ముఖ్యమైన నిర్ణయాలు తూర్పు కనుమలలో విశాఖపట్నంలో ఏక సాగు కాఫీ తోటల పెంపకం మరియు బాక్సైట్ గనుల త్రవ్వకం. కాఫీ ఏకసాగు ఆర్థికంగా ఎక్కువ ఉపయోగబడి రైతుకు డబ్బు రూపేణా చేరవచ్చు అయితే ఇక్కడ మనం గమనించి అర్థం చేసుకోవాల్సింది ఈ ఆదివాసీ గిరిజన తెగలకు మార్కెటు, వీటిలో ఉండే హెచ్చుతగ్గులు అర్థం చేస్కోని ఎదుర్కొనే అవాగాహన లేదని మరియు ఈ డబ్బు ఎంతవరకు పై విధంగా వారి ఈదాయానికి మదుపు అవుతుందని. ఈ విషయాలపై అవాగాహన లేకపోవడం మరియు ఈ ఏకసాగు వలన ఈ ప్రాంతపు జీవన వైవిధ్యంపై ఆహార భద్రతపై ప్రభావం విషయమై వ్యాకులత చెందల్సి ఉంది. ఖనిజ మూల వెలిక తీయడమనేది దేశ పురోభివృద్ధికి ఏ విధాయకమైనదిగా కనిపిస్తుంది. కొంత వరకూ ఈ వాదనలో సత్యమున్నా మనం ఆలోచించ వలసినది పర్యావరణపై దీని వలన కలిగే శాశ్వతమై సరిద్దిదలేని ప్రభావం అంతేకాక ఆదివాసీ గిరిజన తెగల ఆర్థిక సామాజిక చట్టముపై ప్రభావం ఈ రూపంలో అభివృద్ధి పేరిట మనం చెల్లిస్తున్న మూల్యము హెచ్చుగా ఉన్నదనేది సత్యము.

ఈ అద్యయనం యొక్క ప్రదమ ఉద్దేశ్యం ఆంధ్రప్రదేశ్ తూర్పు కనుమలలోని విశాఖపట్నంజిల్లాలో బాక్సైట్ ఖనిజ గనులు, కాఫీ సాగు నేపద్యంలో ఆదివాసీ గిరిజన తెగలు వారి జీవనోపాయము రక్షించిపోషించుటకై ఏర్పరచిన ప్రభుత్వ విధానాలు, కార్యక్రమలపై ప్రభావం దాని వలన కలుగు మార్పు. దీని వలన గిరిజన తెగల హక్కుల పరిరక్షణ సమర్థించడం ఒక కారణమైతే

సశస్త్రీయమైన అనుభవైక నిదర్శనాలు సమకూర్చుకుని ఈ వాదనను బలోపేతం చేయడం వలన ఒక ఆరోగ్యకర వాదనకు తెరిలేపినట్టవుతుంది. దీని వలన ఆచరణ సాధ్యమైన ప్రత్యమ్నాయాలు వెదుకుటకు, వారి జీవన ప్రామాణికములు పెంచుటకు మరియు అక్కడి జీవన వైవిధ్యం పరిరక్షించుటకు సహాయపడుతుంది. అంతేకాక ఈ అధ్యయనం ఆ తెగలు వారి జీవనానికి, జీవనోపాయానికి ప్రత్యక్ష ప్రభావం చూపే అభివృద్ధి అంశాలపై సమాచార సహిత ఎంపికకు అవకాశం కల్పించడానికి వీలవుతుంది.

విధానము:

ఈ అధ్యయనంలో ప్రాధమిక మరియు మాధ్యమిక లేదా పరోక్ష విషయసేకణ పరిగణలోనికి తీసుకొనబడినది. ప్రాధమిక విషయ సేకరణ మూడు ప్రాంతాలలో జరిగింది. ఇది ప్రత్యేక వ్యక్తి గత సంభాషణలు మరియు చిన్న చిన్న సమూహములలో సమావేశాల ద్వారా సేకరించబడినది. ఈ విషయసేకరణ విశాఖపట్నంజిల్లా అనంతగిరి మండలం, బీసుపురం, నిమ్మలపాడు గ్రామాలలో జరపగా మూడోది ఒరిస్సాలోని కొరాపుట్ జిల్లాలోని కొరాపుట్ మండలం దామన్‌జోడిలో జరిగింది. బీసుపురం గ్రామం దగ్గర బాక్సైట్ గనులు త్రవ్వకానికి నిర్దేశించబడిన ప్రదేశంలో ఉంది. వీరు కాఫీ గింజల సాగుతోపాటు, సాంప్రదాయుక వ్యవసాయం కొనసాగిస్తున్నారు. నిమ్మలపాడు పల్లెలో సాంప్రదాయుక వ్యవసాయం సాగుతోంది. దామన్‌జోడిలో సమావేశమైన వారు నేషనల్ అల్యూమినియం కంపెనీ (నాల్కో) ప్రాజెక్టు ద్వారా నిర్వాసితులు కాబడినవారు. ఈ ప్రక్రియ ద్వారా బాక్సైట్ తవ్వకాల వలన ప్రత్యక్షంగా ప్రభావితం అయిన ప్రజల జీవనం లోతుగా అధ్యయనం చేయగలిగే అవకాశం దొరికింది.

మాధ్యమిక విషయ సేకరణ రకరకాల ప్రచురణం వలన సాధ్యపడింది. నివేదికలు, పత్రికలు, వార్తాపత్రికలు, పుస్తకాలు, వ్యాసాలు మరియు ఇంటర్‌నెట్, ఎన్నో సంస్థల వెబ్‌సైట్‌ల సహాయంతో సేకరించబడినది. ఈ అధ్యయనంలో రాజ్యాంగ భద్రతలపై విశ్లేషణ, చట్టపరిధి, దానిధిక్కారము, ప్రతిపాదించబడుతున్న విధానకరణ మార్పులు, వాటివల్ల ఈ గిరిజన తెగలకు, పర్యావరణానికి కలిగే ప్రభావంపై దృష్టి సారించడమైనది. విశాఖపట్నం జిల్లాలో సామాజిక న్యాయం గురించి పోరాడుతున్న "సమత" అనే సంస్థ, ఆదివాసి హక్కుల గురించి, వారి పురోభివృద్ధి గురించి సంఘ ఆధార సంస్థ అయిన "ఆదివాసీమిత్ర"తో కలిసి వారి అనుభవాలను దృక్పధాలను పంచుకొన్నాము.

ఈ అధ్యయనం మూడు భాగాలుగా విభజించబడినది. మొదటి భాగంలో ఈ అధ్యయనానికి నేపధ్యంగా ఈ ప్రాంతపు జీవనవైవిధ్యానికి, పర్యావరణ పరారక్షణకు, సరియైన రాజ్యాంగ పరిరక్షణలు మరియు చట్టములు, కాఫీ తోటలు పెంపకం, ఖనిజాల త్రవ్వకం అనే కార్యక్రమాల ఉత్పత్తి క్రమం ప్రస్తుత ప్రతిపత్తి అనే భాగాలుగా విభజించడమైనది. ఇందులో మొదటి భాగంగా ఆంధ్రప్రదేశ్ విశాఖపట్నం జిల్లాలోని బీసుపురం, నిమ్మలపాడు (నిమ్మలపాడులోని శివారు గ్రామాలైన కరకవలస, రాళ్ళవలస కలిపి) విషయ అధ్యయన పద్ధతిలో సేకరించిన విషయాలను చర్చించడమైనది. ఇందులో దానికి సంబంధించిన మాధ్యమిక విధానంలో సేకరించిన విషయాలు, ముఖ్యమైన చర్చనీయాంశాలపై దృష్టి సారించడమైనది. రెండవ భాగంలో బాక్సైట్ గనులు దానికి సంబంధించి ప్రాధమిక సమాచార విశ్లేషణ, గనుల తవ్వకం తర్వాత అక్కడ దృశ్యములు వివరించబమైనది. దీనికి కావల్సిన సమాచారం ప్రాధమికంగా 2009-10లో సమాంతరముగా పిల్లలపైన గనుల ప్రభావం గురించి సేకరించిన విషయాల నుంచి గ్రహించబడినది. మూడో భాగంలో సిఫారసులు ముగింపు కలదు.

## సెక్షన్ 1 : తూర్పుకనుమలు –పర్యావరణం, ప్రజలు, న్యాయరక్షణల నేపథ్యం

జీవవైవిధ్యానికి ఎదురవుతున్న ముప్పులతో సహా ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుకనుమల్లో పరిసరాలు, పర్యావరణాన్ని ఈ సెక్షన్ స్థూలంగా పరిశీలిస్తుంది. తూర్పుకనుమల్లో అనేక గిరిజన సమూహాలు ఎన్నో వందల ఏళ్ళుగా అడవులు, భూమిపై ఆధారపడి జీవిస్తున్నారు. అడవులపై ఆధారపడి జీవించే ఈ ఆదివాసి సమూహాలు, వారి జీవనవిధానాలను క్లుప్తంగా వివరించడం జరిగింది. చరిత్రలో వారికి దూరం చేయబడిన హక్కుల్ని, ముఖ్యంగా ఐదవషెడ్యూలు ప్రాంతాలలో అనేక ప్రగతిశీల చట్టాలు ప్రయత్నించాయి. ఆంధ్రప్రదేశ్ విషయంలోనూ ఈ ప్రయత్నం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో గిరిజన ప్రజల హక్కుల పరిరక్షణకు ఉద్దేశించిన రాజ్యాంగ నిబంధనలు, చట్టాలను సంక్షిప్తంగా ఈ సెక్షన్‌లో వివరించడం జరిగింది. దీంతోపాటు ఈ నిబంధనలు, చట్టాల ఉద్దేశం, చట్టాలు, రక్షణల ఉద్దేశం, వాస్తవాలను సరిపోల్చే ప్రయత్నం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని షెడ్యూలు ప్రాంతాలు గిరిజనులకే కాక రాష్ట్రానికి, ప్రైవేటు కంపెనీలకు కూడా ఆర్థికంగా ప్రాధాన్యం కలిగి ఉన్నాయి. ఇక్కడ చేపట్టిన రెండు కార్యక్రమాలు కాఫీసాగు, ఖనిజాల తవ్వకం. ఇవి రెండు స్థానిక పరిసరాల మీద, ప్రజల మీద విభిన్న ప్రభావాలను చూపి భిన్న పర్యవసానాలకు దారితీశాయి. రాష్ట్రంలో ఈ కార్యక్రమాల చారిత్రక నేపథ్యం, ప్రస్తుత పరిస్థితులను కూడా వివరించే ప్రయత్నం ఈ సెక్షన్‌లో జరిగింది.

## తూర్పుకనుమలు : జీవనవైవిధ్యం, పర్యావరణాల చిత్రం తూర్పు కనుమల పర్వతశ్రేణి : కొన్ని సూచికలు

తూర్పుకనుమలు భారతదేశం తూర్పుతీరంలో ఒక క్రమపద్ధతిలో లేని పర్వతశ్రేణులు. ఇవి $11^{\circ}$ 30', $22^{\circ}$ ఉత్తర అక్షాంశం, $76^{\circ}$ 50' – $86^{\circ}$ 30' తూర్పు రేఖాంశాల మధ్య ఈశాన్యం – నైరుతి దిశలో వ్యాపించి ఉన్నాయి. దక్కన్ పీఠభూమి తూర్పు పశ్చిమ కనుమల మధ్య ఉంటుంది. తూర్పుకనుమలకు తూర్పున బంగాళాఖాతానికి సమాంతరంగా తీరమైదాన ప్రాంతం ఉంటుంది. తూర్పుకనుమలు దాదాపు 75వేల కిలోమీటర్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్నాయి. వీటి పొడవు సగటున ఉత్తరానికి 220 కిలోమీటర్లు, వెడల్పు దక్షిణానికి 100 కిలోమీటర్లు ఉంటుంది.

తూర్పుకనుమలు ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, తమిళనాడుల్లో వ్యాపించి ఉన్నాయి. కర్నాటకలోని మైసూరు, కోలర్ జిల్లాలను కూడా ఇవి స్పృశిస్తాయి. వీటిని ఉత్తర, మధ్య ఆగ్నేయ కనుమలుగా విభజించారు. కనుమల ఉత్తభాగం మహానది నుంచి గోదావరి వరకు విస్తరించి ఉన్నాయి. ఒరిస్సాలో




[1] Dhaatri-Samata and HAQ. 2010. India's childhood in the 'pits': A report on the impacts of mining on children in India. Dhaatri Resource Centre for Women and Children-Samata, Visakhapatnam, Andhra Pradesh and HAQ: Centre for Child Rights, New Delhi.



తూర్పుకనుమలు సుసంపన్న సహజవనరులు, జీవవైవిధ్యం

సంబల్పూర్, అంగుల్, కటక్, బిలందీర్, మయూర్‌భంజ్, కలహండి, గంజామ్, దెంకనాల్, గజపతి, పూల్‌బని, కోరాపుట్, ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో, ఖమ్మంలో కొన్ని ప్రాంతాలు వీటి పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతంలో తూర్పుకనుమల ఎత్తు 400 మీటర్లపైగా ఉంటుంది. కొన్ని శిఖరాలైతే 1100 మీటర్ల ఎత్తువరకు ఉంటాయి. అన్నిటిలోకి ఎత్తైన మహేంద్రగిరి పర్వతశ్రేణి 1516 మీటర్ల ఎత్తు ఉంది. మధ్యతూర్పుకనుమలు కృష్ణానది నుంచి, దక్షిణాన చెన్నై(తమిళనాడు) వరకు విస్తరించి ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా, నల్గొండ, మహబూబ్‌నగర్, కర్నూల్, నెల్లూరు, అనంతపూర్, కడప, చిత్తూరు, ప్రకాశం జిల్లాలో ఈ శ్రేణి విస్తరించి ఉంది, వీటి సగటు ఎత్తు 750 మీటర్లు, ఆగ్నేయ తూర్పుకనుమలు నీలగిరి ప్రాంతంలోని ఎత్తైన పశ్చిమ కనుమల పర్వతశ్రణులను తాకుతాయి. తమిళనాడులోని ఉత్తర ఆర్కాట్, విల్లుపురం, సేలం, చెంగల్పట్టు, ధర్మపురి, తిరుచిరాపల్లి, కోచయంబత్తూర్‌లలో ఇవి వ్యాపించి ఉన్నాయి.

జనవరిలో సగటు ఉష్ణోగ్రత 20$^{\circ}$ సెంటీగ్రేడ్ నుంచి 32.5$^{\circ}$ సెంటీగ్రేడ్ వరకు, వేసవిలో 30$^{\circ}$ సెంటీగ్రేడు నుంచి 35$^{\circ}$ సెంటిగ్రేడ్ వరకు ఉంటుంది. ఉత్తరం నుంచి దక్షిణానికి వెళ్ళే కొద్దీ గరిష్ట ఉష్ణోగ్రత 41$^{\circ}$ సెంటిగ్రేడ్ వరకు చేరుకోవచ్చు. తూర్పుకనుమలు ఉష్ణమండల రుతుపవన శీతోష్ణమండల పరిధిలోకి వస్తాయి. ఇక్కడ నైరుతి రుతుపవనాలు, నిష్క్రమిస్తున్న ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో వర్షాలు పడతాయి. తూర్పుకనుమల ఉత్తరభాగంలో వార్షిక వర్షపాతం 1,000 మిమీ నుంచి 1,600 మిమీ వరకు ఉంటుంది. గనుక పాక్షిక తేమ వాతావరణం ఉంటుంది. అయితే ఒరిస్సాలోని కొన్ని ప్రాంతాల్లో వర్షపాతం చాలా ఎక్కువగా 2,000–3,000 మిమీ వరకు ఉంటుంది. మధ్య తూర్పుకనుమల సగటు వార్షిక వర్షపాతం 685 మిమీ. దక్షిణ ప్రాంతంలో 600 మిమీ నుంచి 1,0000 మిమీ వర్షపాతం ఉండి పాక్షికంగా పొడి వాతావరణం ఉంటుంది. తీరప్రాంతంలోని తూర్పుభాగంలో శీతాకాలంలో భారీవర్షాలు, తుఫానులు సాధారణం. వానాకాలంలో తేమ శాతం అత్యధికంగా 70–75 శాతం వరకు ఉంటుంది.

## సహజవనరులు, జీవవైవిధ్యం, పర్యావరణ ప్రాముఖ్యం

జీవవైవిధ్యంలో పశ్చిమ కనుమలు సుసంపన్నం. అయితే తూర్పుకనుమల్లో కూడా జీవవైవిధ్యానికి, సహజవనరులకు కొదవలేదు. అయితే పశ్చిమ కనుమల విషయంలో మాదిరిగా తూర్పుకనుమల్లోని జీవ, సహజ వనరుల వివరాలు గ్రంథస్తం కాలేదు. తూర్పుకనుమల ప్రాతంలోని వృక్ష, జంతుజాలంపై సమగ్ర అధ్యయనాలు దాదాపు జరగలేదనే చెప్పాలి. ఈ ప్రాంతంలోని అనేక వన్యమృగసంరక్షణ కేంద్రాలు, అభయారణ్యాలు జీవవైవిధ్యాన్ని కాపాడుతున్నాయి.

### వృక్షజాతుల వర్గీకరణ

ఇక్కడి అడవుల్లో ఉష్ణమండలాల్లోని తేమతో కూడిన ఆకురాలు అడవులు, తేమలేని ఆకురాలు అడవులు, మిశ్రమ తేమలేని అకురాలు అడవులు, తేమ లేని పచ్చిక అదువుల, ముళ్ళ పొదలు, ఉష్ణమండల పాక్షిక సతతహరితారణ్యాలు వంటివి విభిన్న రకాలైనవి ఉన్నాయి. (పట్టిక) : తూర్పు కనుమల్లోని అడవుల రకాలు

**పట్టిక 1 : తూర్పు కనుమల్లోని అడవుల రకాలు**

| **అడవుల రకం** | **ప్రాంతం** |
|---|---|
| ఉష్ణమండల సతత హరితారణ్యాలు | ఆగ్నేయ తూర్పుకనుమల్లోని షెవరోయ్ గుట్టలలోయలు, ఉత్తర తూర్పు కనుమల్లో విశాఖపట్నం జిల్లా లక్ష్మీపురంలోని చిన్న ప్రదేశంలోని అడవులు. |
| ఉష్ణమండల పాక్షిక సతతహరితారణ్యాలు | సిమ్లిపాల్ అడవుల్లోని తేమతో కూడిన లోయలు, అటాయ్, మహేంద్రగిరి, బంగూర్ అడవులు, గంజాం, కోరాపుట్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలు, సప్పర్ల, ధరకొండ, గాలికొండ, తంజవనం, మినుములూరు, ఉత్తరతూర్పుకనుమల్లోని అనంతగిరి, నులకమద్ది, మారేడుమిల్లిలోని కొన్ని ప్రాంతాలు, ఆగ్నేయతూర్పుకనుమల్లోని షెవరోయ్ గుట్టలు. |
| ఉష్ణమండలంలోని తేమతోకూడిన ఆకురాలు అడవుల విభజన: | |
| ఎ. ఉత్తర ఉపఉష్ణ సరిహద్దు మండల ఆకురాలు అడవులు(సాలఅడవులు) | కలహండి, పూల్బని, గంజామ్, కోరాపుట్, శ్రీకాకులం, విజయనగరం జిల్లా ఈశాన్య ప్రాంతాలు |
| బి.దక్షిణభారత ఉష్ణ మండలపు తేమతోకూడిన ఆకురాలు అడవులు (సాలేతర అడవులు) | తూర్పుగోదావరిజిల్లా రంప ఏజెన్సీ అడవులు, మారేడుపల్లి, పశ్చిమగోదావరి జిల్లాలోని కొన్ని భాగాలు, నల్లమలలోని చిన్న భాగాలు, మధ్యతూర్పుకనుమలలోని తలకోన, శేషాచలంగుట్టల లోని భాగాలు, దక్షిణ తూర్పు కనుమల్లోని కొన్ని భాగాలు. |
| సి.దక్షిణ ఉష్ణమండల తేమలేని ఆకురాలు నదీతీర అడవులు | నదుల తీరాల్లోను, ఎండిపోయిన నదీతంలోను చాలా పరిమితంగా వ్యాపించి ఉన్న అడవులు. ఇవి విశిష్టమైన స్వభావాన్ని కలిగిఉంటాయి. |
| ఉష్ణమండలపు తేమలేని ఆకురాలు అడవుల వర్గీకరణ : | |
| ఎ.టేకునిచ్చే అడవులు | ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తర, మధ్య తూర్పుకనుల్లో వ్యాపించి ఉన్నాయి. విలువైన టేకుజాతులు వీటిలో అధికం. |
| బి.టేకేతర అడవులు | మధ్యతూర్పుకనుమల శేషాచలం గుట్ట శ్రేణి పాదవునా, దక్షిణ తూర్పుకనములలోని ఉత్తర ఆర్కాట్‌లోనూ ఉన్నాయి. |
| మిశ్రమ తేమలేని ఆకురాలు అడవుల వర్గీకరణ | |
| ఎ.ఉత్తరమిశ్రమతేమ లేని ఆకురాలు అడవులు | సుకింద–రెబ్నా, కియోంజర్‌గఢ్ ప్రాంతాల్లోను, నిగిర్దా–లూంగా ప్రాంతం(మయూర్‌భంజ్‌జిల్లా, ఒరిస్సాలోని అంగుల్, కలహంది, గంజాం, కోరాపుట్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతల్లోను పరిమితంగా వ్యాపించి ఉన్నాయి. |
| బి.దక్షిణమిశ్రమతేమ లేని ఆకురాలు అడవులు | తూర్పుకనుమల్లోని అన్ని పొడి ప్రాంతాల్లోనూ కనిపిస్తాయి. |
| పొడిపచ్చికబయలు అడవులు | ప్రధానంగా జంతుజాలం ప్రమేయంతో ఏర్పడినవి. ఈ ప్రాంతం అంతా చెల్లాచెదురుగా కనిపిస్తాయి. వీటిలో ఎదుగుదల ఆగిపోయిన వృక్షజాతులే కనిపిస్తాయి. |
| ముళ్ళపొదఅడవులు | విస్తారమైన, చిన్న చిన్న ప్రదేశాల్లోను తూర్పుకనుమల పాదవునా కనిపిస్తాయి. |
| ఉష్ణమండలపు తేమ లేని సతతహరితారణ్యాలు | దక్షిణకడమ, శ్రీహరికోట, శేషాచలంగుట్టశ్రేణిలోని మామండూరులోయలోను కనిపిస్తాయి. |
| ఉష్ణమండలపు తేమలేని పొదల సతతహరితాంణ్యాలు | తమిళనాడులోని సైదాపేట డివిజన్, మదురాంతకం |

మూలం : సంధ్యారాణి, ఎస్.టి.పుల్లయ్య, 2002. తూర్పుకనుమల్లో వృక్షజాతుల సర్వే.

పుష్ప సంపద - భిన్నత్వం

విస్తృతంగా ప్రత్యక్ష మరియు లభించే సమాచారం వలన ఈ తూర్పు కనుమలలో 80 కుటుంబాలకు చెందిన 262 జాతులు విభజించబడిన 560 రకాల చెట్లు ఉన్నాయి. అందులో 2500 రకాలు పుష్పించే చెట్లు తూర్పు కనుమలలో ఉన్నాయి. దేశంలో 13 శాతం పుష్పాల సంపద ఇక్కడ ఉంది. పరిశోధనలో 77 రకాలు, 27 కుటుంబాలు ఒక తూర్పు కనుమల ప్రాంతంలో ఉన్నాయి.

తూర్పు కనుమలలో కొన్ని ప్రాంతాలు పర్యావరణ ద్వీపాలుగా కొన్ని విలక్షణ, విశిష్టి మొక్కలు పెరుగుతూ ఉన్నాయి. ఇది ఒరిస్సాలోని గంజాం, కోరాపూట్ ప్రాంతం, విశాఖపట్నంలో అరకులోయ తదితర కొండలు, మడ్గోల్ కొండలతో కలుపుకుని నల్లమలై, కడపశ్రేణి, ఆంధ్రప్రదేశ్ తిరుపతి కొండలు, షేర్వారోయన్, తమిళనాడు ఉత్తర, దక్షిణ ఆర్కాట్ జిల్లాలో ఉన్నాయి. ఉదాహరణకు ఈ మధ్యనే 'సిధియా నీలగిరిమన్సిస్' అనే పేర్ని జాతి చెట్టు దక్షిణ భారతంలోనే ఉపవిష్టమైనది. ఇది ప్రత్యేకంగా అనంతగిరి, గాలికొండ మరియు సుంకరమెట్ట కొండలు, అరకులోయ, విశాఖపట్నం జిల్లాలోను రోడ్డు ప్రక్కన పెరుగుతూ ఉన్నాయి. కొన్ని ప్రాంతాలలో ఇంతకు ముందు విస్తృతంగా సస్యశ్యామలంగా ఉండే అడవులు ప్రస్తుతం నామమాత్రంగా మిగిలిపోయాయి. కొన్ని రకాలు చోట్లే ఉండడం, విస్తృతంగా వ్యాపించకుండా ఉండడానికి కారణం తూర్పు కనుమలు అవిచ్ఛనంగా కొనసాగే పర్వతశ్రేణి కాకుండా మధ్య మధ్యలో మైదానములతో ముక్కల ముక్కలుగా ఉన్నది. ఇందు వలన అనేక జాతి చెట్లు ప్రత్యేకంగా పరిమితంగా వ్యాపించడానికి ఈ భౌగోళిక పర్యావరణ, భూరసాయనిక వాతావరణ అవరోధాలు ఎక్కువగా ఉన్నాయి. వీటిలో పోలిస్తే పశ్చిమ కనుమల పర్వతశ్రేణి అవిచ్ఛనంగా ఉంది. దాదాపు ఒకే రకమైన వాతావరణ పరిస్థితి ఉండడం వలన అక్కడ పెరిగే స్థానిక మొక్కలు



ఒక వృక్షజాతి ఫెర్న్

ఎక్కువ ప్రాతానికి విస్తృతంగా వ్యాపించాయి. తూర్పు కనుమలంతా స్థాకంగా ఉండే మొక్క ఏది లేదు. ఇక్కడ పెరిగే రకరకాల పూల మొక్కలలో ఎన్నో రకాలు ఆర్థిక పూలు అందులో 10 రకాలు జాతులు అంతరించే దశలో ఉన్నవి-ఉన్నాయి. మహానది గోదావరి, కృష్ణా, కావేరి నదీ కయ్యాల వద్ద శ్వాస వేళ్ళు గల మడచెట్లు ఉన్నాయి. ఇవి కాక ఎన్నో రకాల ఔషధ మొక్కలకు ఇది నివాసం. ఇందులో కొన్ని అంతరించే పోయే ప్రమాద దశలో ఉన్నాయి. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు దూరంగా ఉండే ఈ ఆదివాసులకు తమ అనారోగ్యాలకు చేదోడు ఔషధ మొక్కలే. ఇవికాక పవిత్రంగా పరిరక్షింపబడే తోపులు, ఉపవనాలు ఈ నాటికీ కదిలించకుండా కాపాడుకుంటూ వచ్చారుఈ గిరిజనులు. ఇంకొక్క ఆసక్తి కరమైన విషయమేమనగా హిమాలయలలో ఉండే పుష్పజాతులు తూర్పు కనుమలలోనే ఒరిస్సా రాష్ట్రంలోని మహేంద్రగిరి

ప్రాంతంలో కనిపిసాయి

ఈ రకరకాల పూల వృక్ష సంపదని గిరిజనులు ఆహారంగాను, ఔషధంగాను, కలపేతర అటవీ ఫలసాయ సేకరణను కలపగాను, వంట చెరుకుగాను ఉపయోగిస్తున్నారు.

వన్య ప్రాణులు-భిన్న రకాలు

ఇక్కడ నివశిస్తున్న వన్యప్రాణులు గురించిన సమాచారం ప్రకారం అనేక రకాల వన్యప్రాణులు-స్థాన జాతి జంతువులు, సర్పాలు, ప్రాణులు, ఉభయ చరాలు, పక్షులు ఇందులో కొన్ని అరుదైనవి. అంతరించే దశలో ఉన్నవి. ఈ ప్రాంతంలో నివశిస్తున్నాయి. స్థానజాతి జంతువులలో పులి, అడవి మరియు చిరుతపులి, అడవి పందులు, నీలగ్రై, గేర, చుక్కల జింకలు, సాంవార్, చుంచుజింక, అరిచే జింకలు, ఇండియన్ చెవులపిల్లి, ఆంటిలోప్, ముళ్ళ పంది, ఇండియన్ ముళ్లపంది, నల్లకుందేలు, గుంట నక్కలు, చారల సివంగి, ఇండియన్ అడవి కుక్క, ఇండియన్ నక్క, కోతులు, లంగూరు, ఎలుగు బంటి, ముంగేస

మరియు ఎన్నో రకాలు గబ్బిలాలు, ఎలుకలు ఉన్నాయి. ఇండియన్ పెంగోలియన్, ఫిషింగ్‌కాట్, తోడేలు ఇక్కడ మాత్రమే అదురుగా కనిపించే స్థానజాతి జంతువులు. పాకే సర్పాలలో, ఉభయ చరాలు, అనేక రకాలు ఇక్కడ ఉన్నట్లు సేకరించబడిన సమాచారం.



పరిసరాల రంగులను సంతరించుకునే ఒక తొండజాతి జంతువు.

Picture courtesy P. Sekhsaria

ఇందులో కొన్ని అరుదైనవి అంతరించే దశలో ఉన్నవి. గొల్డెన్‌హిల్ గీకో, ఇండియన్ మానిటర్ లిజార్డ్, కొండ చిలువలు, సోలిటరి స్పీసెస్ ఆఫ్ యూరొపిల్‌టెడ్ స్నేక్, బుర్రోయింగ లింబ్‌లెస్ స్కిన్‌క్, ఇక్కడ ఉన్నట్లు నమోదైంది. ఆంధ్రప్రదేశ్ విజయనగరం జిల్లా సాలూరు మండలంలోని సాలూరు వన్యప్రాణి సంరక్షణ కేంద్రంలో కోడెత్రాచు కూడా ఉంది. ఈ కొండలలో అనేక విషపురిత, విషరహిత సర్పాలు కనిపిస్తాయి.

తూర్పు కనుమలు ఎన్నో రకాల పక్షులకు ఆలవాలం. ఈ ప్రాంతంలో 425 వర్గ ఉపవర్గాలతో 57 రకాల పక్షలున్నాయి. జెర్డాన్స్‌కొర్సర్ అనే పక్షి అంతరించిపోయిందనుకున్నది ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ తూర్పు కనుమలలోని శ్రీ లంకమల్లేశ్వరం పక్షిరక్షణ కేంద్రంలో ఉంది. బ్లివిట్స్ అనే అంతరించిపోతున్న గుడ్లగూబ జాతి పక్షి స్థానికంగా ఈ అడవులలో ఉన్నదని సమాచారం. ఇవి కాక ఎన్నో రకాలు కీటకాలు, సీతాకోక చిలుకలు ఉన్నాయి. అనేక రకాల చేపలు, పీతలు ఇక్కడ అడవులలో ప్రవహించే నదీ పాయలలో ఉన్నాయి.

నదులు

తూర్పు కనుమలు పెద్ద నదులకు ఉత్పత్తి స్థానాలకు వేరపర్చుకోనడమైనది. నాలుగు పెద్ద నదులు ఈ కొండల నుండి వేరు వేరు ప్రాంతాలలో ప్రవహిస్తున్నాయి. ఒరిస్సాలో మహానది, ఆంధ్రప్రదేశ్ కృష్ణా గోదావరి, తమిళనాడులోని కావేరి ప్రవహిస్తున్నాయి. ఇవి కాక వందలు కొద్దీ నదిపాయలు, చిన్న నదులు ఈ ప్రాంతంలో పుట్టి మొత్తం తూర్పు కనుమలలో అన్ని ప్రాంతాలకు ప్రవహిస్తున్నాయి. ఇందులోని ఒరిస్సాలోని రుషికల్యా, వంశధార, లంగూల్యా, బ్రాహ్మణి, సువర్ణలేఖ, వైతరణి, సాలండి, సారియా, బుడబలంగ, జమీర, కొలాచ, బహుదొ ఉన్నాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో పెన్నార్, పాపఘ్ని, చిత్రావతి, చెయ్యర, గుంజనా, నాగావళి,

పట్టిక-2: తూర్పు కనుమలలోని ముఖ్యమైన పర్వతశ్రేణులు .

| పర్వతశ్రేణి నామము - జిల్లా | పర్వతముల ఎత్తు |
|---|---|
| ఉత్తర తూర్పు కనుమలు<br>ఒరిస్సా సంబలపూర్, బొలాంగిర్ జిల్లా (గ్రందమర్ధన కొండలు) మయూర్ భంజ్, కలహండి జిల్లాలు (ఖొండమల్ కొండలు), ఫూల్‌బని, కోరాపూట్ జిల్లాలు ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం (పాలకొండ,అంతికొండ, బుర్ర కొండ శ్రేణులు) విజయనగరం మరియు విశాఖపట్నం (మడ్డోలు కొండలు, అనంతగిరి, చింతపల్లి, సప్పర్ల, గూడెం, మర్రిపాకలు, కొండ శ్రేణులు) తూర్పు గోదావరి జిల్లా ( గుత్తేడు, అడ్డతీగల, రంపచోడవరం, మారేడుమిల్లి శ్రేణులు) పశ్చిమ గోదావరి (పోలవరం, పాపికొండలు) | ఎత్తు 400 మీ. కొన్ని కొండలు 1100 మీ కంటే ఎత్తులో ఉన్నాయి. మహేంద్రగిరి 1510 మీ. దేబమల్లిప్రబర, 1672 మీ. (కోరాపూట్ జిల్లా) కోరాపూట్ 1515 మీ. సింగరాజుపరబర్ 1516 మీ. దేవగిరి 1381.2 మీ. తురాయి కొయాండో 1598 మీ. హదీమలి 1391 మీ. చంద్రగిరి 1269 మీ. అర్మకొండ 1680 మీ. ధారకొండ 1365 మీ. సంబరీకొండ (గూడెంపల్లె దగ్గర) 1527 మీ. గాలికొండ 1623 మీ. |
| మధ్య తూర్పు కనుమలు<br>ఆంధ్రప్రదేశ్, కృష్ణా (కొండపల్లి కొండలు) కర్నూలు, మహాబూబ్‌నగర్, ప్రకాశం (నల్లమల్లి కొండలు) అనంతపురం, కడప, చిత్తూరు, ప్రకాశం (పాలకొంగ, శేషాచలం-లంకమాల-నగరి కొండలు) నెల్లూరు (వెలిగొండ శ్రేణి) | సరాసరి ఎత్తు 750 మీ. నల్లమల్లెలు-800 మీ. శేషాచలం కొండలు- 850 మీ. |
| దక్షిణ తూర్పు కనుమలు<br>తమిళనాడు – ఉత్తర ఆర్కాట్ (జావతి కొండలు) దక్షిణ ఆర్కాట్ (జింజి కొండలు), సేలం, (షెవారోయి, కొల్లిమల్లె కొండలు, కాలారాయన్ మరియు బోడమల్లె కొండలు) ధర్మపురి (మేలహిరి కొండలు) తిరుచారపల్లి (పంచమల్లె కొండలు) | జవాది కొండలు ఎత్తు దాదాపు 1375 మీ. పంచమల్లె, 1000 మీ. షేవరాయ్ కొండలు - (400-1600 మీ.) కొలికొండలు (1000-1500 మీ.) |

సేకరణ:- సుధ్యారాణి, టి. పుల్లయ్య 2002లో తూర్పు కనుమలలోని వృక్షాలపై వర్గీకరణ పరిశోధన తూర్పు కనుమల పరిరక్షణ జీతీయ సదస్సులో ప్రసావించినది. 24-26 మార్చి 2002, తిరుపతి, ఆంధ్రప్రదేశ్, ఇండియా; పేజీ - 5-15

చెయ్యర, గుంజనా, నాగావళి, సీలేరు. ఇంద్రావతి, మాచ్‌కండ్, తమిళనాడులోని వెల్లార్, పొన్నియార్, అమరావతి, వైగై, తాంబరపల్లి ఉన్నాయి

పర్వత శ్రేణులు

పర్వత శ్రేణుల ఎత్తు పశ్చిమ కనుమలతో పోల్చి చూస్తే తూర్పు కనుమలలో తక్కువగా ఉంది. కొన్ని కొద్దీ మీటర్లు ఎత్తులో ఉంటే మరి కొన్ని 1680 మీటర్లు ఎత్తు దాకా ఉన్నాయి. సగటు ఉత్తే సుమారు 750 మీ అయి ఉంది. అయతే గబీకొండ 1643 మీ, ఆర్మకొండ 1680 మీ, ఎత్తు ఉన్నాయి. తమిళనాడులో నీలగిరి పర్వతశ్రేణి వలన పశ్చిమ ప్రాంతంలో కొండల ఎత్తు దాదాపు 900 మీ దాకా ఉంది. పశ్యిమ కనుమలలో పోల్చి చూస్తే తూర్పు కనుమలకి ఇంకా పురాతన మరియు క్లిష్టమైన భౌమ చరిత్ర ఉంది.

పర్వతశ్రేణి నామము - జిల్లా

ఉత్తర తూర్పు కనుమలు

ఒరిస్సా సంబలపూర్, బొలాంగిర్ జిల్లా (గ్రందమర్ధన కొండలు) మయూర్ భంజ్, కలహండి జిల్లాలు (ఖొండమల్ కొండలు), పూల్‌బని, కోరాపూట్ జిల్లాలు ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం (పాలకొండ,అంతికొండ, బుర్ర కొండ శ్రేణులు) విజయనగరం మరియు విశాఖపట్నం (మడ్డోలు కొండలు, అనంతగిరి, చింతపల్లి, సప్పర్ల, గూడెం, మర్రిపాకలు, కొండ శ్రేణులు) తూర్పు గోదావరి జిల్లా ( గుత్తేడు, అడ్డతీగల, రంపచోడవరం, మారేడుమిల్లి శ్రేణులు) పశ్చిమ గోదావరి (పోలవరం, పాపికొండలు)

మధ్య తూర్పు కనుమలు

ఆంధ్రప్రదేశ్, కృష్ణా (కొండపల్లి కొండలు) కర్నూలు, మహాబూబ్‌నగర్, ప్రకాశం (నల్లమల్లి కొండలు) అనంతపురం, కడప, చిత్తూరు, ప్రకాశం (పాలకొంగ, శేషాచలం-లంకమాల-నగరి కొండలు) నెల్లూరు (వెలిగొండ శ్రేణి)

దక్షిణ తూర్పు కనుమలు

తమిళనాడు - ఉత్తర ఆర్కాట్ (జావతి కొండలు) దక్షిణ ఆర్కాట్ (జింజి కొండలు), సేలం, (షేవారోయి, కొల్లిమల్లె కొండలు, కాలారాయన్ మరియు బోడమల్లె కొండలు) ధర్మపురి (మేలహిరి కొండలు) తిరుచారపల్లి (పంచమల్లె కొండలు)భూ విజ్ఞానము, ఖనిజములు:

తూర్పు కనుమలు భూగర్భశాస్త్ర పరిభాషలో గ్రాన్యులైట్ ప్రదేశంగా ప్రసావించబడుతున్నది. ఇది ఈ శాన్యం నుంచి వాయుద్యం వరకు తూర్పు తీర ప్రాంతంలో 1000 కి.మీ వరకు విస్తరించి ఉంది. ఈ భూమి రెండు తరవలుగా తయారైనట్లు తెలుస్తోంది. ఇది మొదలిది, మధ్యది, చివరి వయస్సులలో ప్రోటెరోజోయిక్. ఇందులో ఎక్కువగా కనిపించే రాళ్ళు ఖోండాలైట్స్, చార్నోకైట్స్, మాములు గ్రాన్యులైట్స్, లైఫ్టినైట్స్, మెగాక్రైస్టక్ గ్రానైట్స్ ఉండి ఇందులో ఆల్కలైన్, అల్ట్రామాఫిక్, ఆనర్థోసిటిక్, పొరలు గాను, ఒకే రాయి ఏకరాయి) రాళ్ళు విస్తరించి అన్ని (టెక్టోటినకర్‌గా) విరూపకారక ప్రాంతాలుగా ఉంది.

ఇందులో రెండు ముఖ్యమైన రకాలు చార్నోకైట్స్, ఖోండాలైట్స్ కాంబ్రియన్ యుగం పూర్వముపి ప్రధమంగా బ్రిటిష్ భూగోళ శాస్త్రవేత్తలు భారత దేశంలోని ఈ రాళ్ళ ఈ పేర్లు పెట్టారు. ఒక పేరు పెట్టింది. జాబ్‌చార్నోక తలకత్తాను స్థాపించినవారు. రెండోది టి.ఎల్ వాకర్ అక్కడి ప్రాంతంలో నివశిస్తున్న ఖోండ్ జాతుల పేరున ఈ పేర్లు పెట్టారు. ఇవి చాలా ఉత్క్రష్టమైన రూపాంతర వర్గాలకు చెందినవి. ఇవి కణికలుగా పేరు పొందినాయి. కణికల సమూహం రాళ్ళ ఈ రూపాంతరం చెందడానికి అత్యధిక ఉష్ణోగ్రతతో భూమి లోతులలో జరిగి ఉంటుంది. ఇప్పటి దాకా మన

దగ్గరున్న ఈ భూగోళ పరిమణాక్రమ విషయాన్ని విశ్లేషిస్తే ఇవి ఉత్క్రష్టమైన రూపాంతర వర్గీకరణ పరిస్థితులలో కొన్ని వేల లక్షల సంవత్సరాలు ఉండి ఉంటాయి. ఈ అధిక ఉష్ణోగ్రత ఖనిజాలు గ్రాఫైట్, ఘనీభవించిన పాలరాయి, మ్యాంగనీసు ముడి పదార్థాలు, విలువైన రాళ్ళు, రత్నాలు లభిస్తున్నాయి. అంతేకాక చాలా కాలంగా వాతావరణ రాపిడికి లోనై ఆమ్లజనీకరణ వలన మ్యాంగనీసు ముడి ఖనిజం, బాక్సైట్ తయారయ్యాయి. రూప నిర్మాణంలో ఈ ప్రాంతమంతా సూచ్యాకృతి గల శంకురూపంలో ఉన్న కొండలున్నాయి. అటునుంచి కొంచెం జారు పేరభూమి తర్వాత విశాలమైన పరిమిత లోయలున్నాయి. ఈ పేరభూములు ఖొండలైట్, రాళ్ళు ఉంటే చార్నోకైట్ పేరభూమి దిగువ ప్రాంతంలో మధ్యలో ఉండే లోయలలో ఉంటాయి. ఆర్ధికంగా ముఖ్యమైన ఖనిజాలు-సున్నపురాయి, బాక్సైట్, క్రోమైట్, గ్రాఫైట్, మ్యాంగనీసు, మైకా, బొగ్గు, ఆస్‌బెస్టాస్, బారైట్ ఇనుపధాతువు, టంగస్టన్ ఉన్నాయి. ఇవికాక అపాటైట్, నిర్మాణానికి పనికి వచ్చే రాళ్ళు, క్వార్జ లభిస్తున్నాయి. విలువైన జాతిరత్నాలు, కెంపు, వైఢూర్యం, చంద్రకాంతి మణిశిల, అపాట్రైట్ ఆగ్రేడ్, అలెగ్జాండ్రైట్, జిర్కాన్, సిలిమినేట్, లాంటి అనేక విలువైన రంగు రాళ్ళు ఇక్కడ కోకొల్లలు.

తూర్పు కనుమలకు ఎదురయ్యే ప్రమాదాలు, వారి పరిరక్షణ, పదిల పర్చు విధానం:

తూర్పు కనుమలు ప్రస్తుతం విపరీతమైన పర్యావరణ ఒత్తిడికి లోనవుతున్నాయి. ఇక్కడి సహజ వనరులు పరిరక్షణకు ఎక్కువ కాలం పోషక ఫలాలు ఇచ్చే సరియైన పర్యావరణ సూత్రాలు పాటించుట లేదు. ఈ కనుమలలో అడవి ప్రాంతం భర్తీ కాక క్రమం కంటే అంతరించే క్రమం ఎక్కువగా ఉంది. ఇవికాక అక్కడి ప్రాంత ప్రజల సాంఘిక, ఆర్ధిక వాతావరణంలో చాలా మార్పులు వస్తున్నాయి. దీనికి అనేక కారణాలున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలైన జలవిద్యుత్తు ఆనకట్టలు, గనుల తవ్వకం, సేద్యపు పథకాలు, వీటి వలన నిర్వాసితం, అడవుల నరికివేత, జరుగుతున్నాయి. ప్రభుత్వ పథకాలైన - అటవీ పెంపకం, (ఉమ్మడి అటవీ నిర్వహణ) కమ్యూనిటీ ఫారెస్టు మేనేజమెంట్ మరియు ఒకే పంట సాగు ( కాఫీ, జీడిపప్పు లాంటివి) పర్యావరణానికి వ్యతిరేక ప్రభావం కలిగిస్తున్నాయి. పశుసంపద, పశుమేత అక్కడ వృక్షసంపదపై ప్రభావం చూపుతున్నాయి. అశాస్త్రీయంగా కలపేతర అటవీ ఫలసాయం వలన అక్కడి ఉత్పత్తి స్థానాలు తరిగిపోతున్నాయి. అడవిలో అగ్ని ప్రమాదాలు - ప్రమాదవశాత్తు జరిగినా, ఉద్దేశ్య పూర్వకంగా జరిగినా అక్కడ అడవి కాలిపోవడం, సంపద నాశనమవడమే కాక అక్కడ మట్టి కోత జరుగుతుంది. పర్యాటకం పెరగడం వలన పర్యావరణపై ప్రభావం చూపుతోంది. విదేశీ జాతులైన ట్రాపికల్ పైన్ చెట్లు ,యూకలిప్టస్ తోటలు , జట్రోపా లాంటివి పెంచడం వలన ఇక్కడి జీవనభిన్నత్వం నశిస్తోంది. గిరిజన జనాభా పెరగడం, అంత కంటే ఎక్కువగా బయట నుంచి వచ్చి అక్కడ స్థిరపడే వారి సంఖ్య పెరగడంతో ఉన్న కాస్త వనరులు, భూమి చాలడం లేదు. దీనికి తోడు అడవి ప్రాణులతో వ్యాపారం, దొంగతనంగా కలప రవాణా చేయడం లాంటి అసాంఘిక కార్యక్రమాలు పెరిగాయి. వీటన్నిటి వలన అక్కడి భిన్నత్వం, జీవన భిన్నత్వం, ప్రజల జీవన విధానం, ముఖ్యంగా ఆ ప్రాంతపు ఆదివాసులపై ఈ ప్రభావం చాలా ఎక్కువగా ఉంది. మామూలుగా ఇక్కడ లభించే వేళ్ళు, కందమూలాలు, ఔషధ మొక్కలు, చిన్నచిన్న జంతువులువీటి ఆహార క్రమంలో భాగమయ్యేవి. వీటి ఉత్పత్తి స్థానాలలో తేడా వలన వీరిపోషక ఆహార వెలువలలో తేడా వచ్చింది. జీవనోపాయాలపై ప్రభావం చూపింది. అడవులు కనుమరుగవడంతో అటవీ ఉత్పత్తులైన ఇంటి కప్పుకి కావల్సిన గడ్డి, ఇల్లు కట్టుకోవటానికి కావల్సిన కలప,

వ్యవసాయ పరికరాలు, పశుగ్రాసం, పశువుల మేత భూమి అన్నింటికీ కొరత ఏర్పడుతుంది.

పడమటి కనుమలలోని సమృద్ధియైన జీవన భిన్నత్వం వలన నిరంతరం అవసరమైన పర్యావరణ ప్రముఖుల శ్రద్ధను ఆకొట్టుకొంటుంది. అలా అని తూర్పు కనుమలకు పొంచి ఉన్న ప్రమాదాలు తక్కువకావు. ఈ ప్రాంతంలో కూడ అనేక సంఘాలు పని చేస్తున్నాయి. కొన్ని పర్యావరణ పరిరక్షణపై శ్రద్ధ వహిస్తే మరి కొన్ని అడవితో సహజీవనం సాగించే గిరిజనులపై శ్రద్ధ పట్టాయి. ప్రభుత్వం కూడా ఈ ప్రాంతాన్ని పరిరక్షించే విషయంలో ప్రాముఖ్యతను గమనించి ఆ దిశగా ప్రయత్నాలు చేసింది. ఈ పరిరక్షిత/అభయ, పర్యావరణ శాసనాలుతో పాటు ఈ ప్రాంతంలో చాలా అడవులును అభయారణ్యలుగా, వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలుగా, జాతీయ పార్కులుగా రక్షిత కేంద్రాలుగా కేటాయించబడ్డాయి. కేంద్రప్రభుత్వం కూడా ఇక్కడి ప్రాంతపు విశిష్టమైన పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని దాని రక్షణ, భద్రత దిశగా ఆంధ్రప్రదేశ్‌లో రెండు జీవావరణ పరిరక్షిత కేంద్రాలుగా అభివృద్ధికి పథకాలు వేసింది. అందులో ఒకటి విశాఖపట్నంలోని చింతపల్లి. ఇది హర్షించదగ్గ విషయమైన ఇది సత్ఫలొతం ఇవ్వడానికి ఈ పథాకలపై ప్రభుత్వంకు ఉండే చిత్తశుద్ధి, బలీయమైన గనుల పరిశ్రమల పెద్దలు బత్తిడులకు లోనుగాకుండా ఉండే స్థిరత్వంపై ఆదారపడి ఉంటుంది. [2]

తూర్పు కనుమలలో గిరిజన తెగలు వారి జీవనోపాయులు, జీవన విధానాలు:

తూర్పు కనుమలు ఎన్నో రకాల గిరిజన తెగలకు అందులో కొన్ని పి.టి.జి లకు నివాస స్థలమై



విశాఖపట్నంలోని తూర్పుకనుమల్లో గల అనంతగిరికి చెందిన ఒక ఆదివాసి మహిళ.

ఉంది. ఇందులో ఒరిస్సా ప్రాంతంలో 62 రకాల గిరిజన తెగలున్నాయి. అందులో ఖొండు(కందూ), గోండ్, సంతార్, సోరా, కోల్హా, షాబర్, ముండా, పరోజా, భోటాడా, భూన్యా(భూయన్), కిస్సాన్, ఒరాయన్, భూమియా, భాటాడి, జారియా, బింజ్వల్, కోయ, కోల్, సౌంటి, గడబా, మిర్ధాలు, ఉయాంగ్‌లున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 35 రకాల గిరిజన తెగలున్నాయి అందులో 32 తెగలు తూర్పు కనుమలలో నివసిస్తున్నారు. అవి అంధ్, బగాటా, భిల్, చెంచు, ధూలియా, గడబా, గోండ్, గౌడు, కొండరెడ్లు, జతూవు, కొండకమ్మర, కట్టునాయకన్, కొండకాపు, ఖోండ్, కొంటియా, కోయ, కులియా, దూలి, మన్నెదొర, నూక/ముఖదొర, నాయకపోడ్, నాయక్, పరధాన్, పోర్జా/పరంగిపోర్జా, రెడ్డిదొర, రోనా/రేనా, సవర, తోటీ, వాల్మీకి, తమిళనాడులో 36 వరకు

[2] At the time of finalising this report the state government of Andhra Pradesh is reported to have rejected the suggestion by the MoEF to designate Chintapalli as a biosphere reserve citing problems for the local population and for the development of industries like mining in the region.

గిరిజన తెగలున్నాయి. అందులో మూడు – షోలాగా, ఉరాలి, మలయాళి తూర్పు కనుమలలో నివశిస్తారు.

వీరిసాంప్రదాయుకవైన ఆర్ధిక ఆదాయవనరులు–వేటాడటం, ఆహార సేకరణ, పోడు వ్యవసాయుము, వల్లవు నేల వ్యవసాయం, కూరగాయలు పెంచుట, కలపేతర అటవీ వస్తువుల ఫలసాయం. అక్కడి భౌగోళిక, స్థలాకృతి, మిగిలి ఉన్న అడవి, నేల, నీరు బట్టి వారి సాంప్రదాయక జీవనోదాయం మారుతూ ఉంటుంది. గృహావసారలకు కావల్సిన వరి, అనేక రకాల సంప్రదాయక పంటలైన జొన్నలు, ధాన్యాలు, కాయధాన్యాలు మొదలగునవి పండిస్తారు. వీటికి తోడు కూరగాయలు, పండ్లు, వేళ్ళు, కందమూలలు,వంటి కొన్ని అడవిలో సేకరిస్తారు. ఇంకా అడవిలో లభ్యమయ్యే ఫలసాయం వీరు ఆహారంలో భాగవైంది. ఉదాహరణకు తేనె, ఉసిరికాయ, అడవి వారి వంట చెఱుకుకు, కలపకు, ఔషధలకు, ఆధారమైనవి. ప్రాచీన వస్తు మార్పిడి పద్ధతిలో వస్తుకొనబడి అనే విధానంలో అనేక మార్పులు వచ్చి ఇపుడు ఉద్యానవనాలు, తోటలు, ఏకపంటసాగు, వాణిజ్యపంటలు లాంటి మార్పులు చోటు చేసుకున్నాయి. ఉదాహరణకు కాఫీ, జీడిపప్పు, పైనాఫిల్ (అనాస) తేయాకు లాంటివి.

ఈ గిరిజన తెగలలో ఎక్కువ మంది ముఖ్యముగా పిటిజి దూరంగా విసిరేసినట్టుండే చిన్నచిన్న పల్లెలో, గ్రామాలలో ఉండి ప్రాధమిక అవసరాలు అయిన ఆరోగ్యం, చదువు, రోడ్డు, రవాణా వారికి అందుబాటులో లేవు. పేదరికం, పోషకాహార లోపం మరియు అనారోగ్యం వారి జీవితాలలో ప్రతి అడుగులో వారిని పీడిస్తోంది. ఈ రోజున వారి ప్రత్యేక భాష, సంస్కృతి, ఆచారాలు, సంప్రదాయాలు, కొన్ని వందల సంవత్సరాలుగా కాపాడుకొంటున్నవి. అంతరించిపోయా భావితరాలకు అందే అవకాశం లేకుండాపోయింది.

ఆంధ్రప్రదేశ్ ఆదివాసుల కొరకు రాజ్యాంగ పరమైన, చట్టపరమైన చర్యలు:

ఆంధ్రప్రదేశ్ తూర్పు కనుమలలో నివసించే ఆదివాసులు, గిరిజన తెగలు, అందులో కొన్ని (పి.టి.జి) లాగా గుర్తించబడినవి. ప్రవేశమార్గంలేని కొండలలో ఉంటున్నారు. చారిత్రాత్యకంగా వారు అక్కడ కొన్ని వందల సంవత్సరాలుగా ఉంటున్నారు. కనుక వారి మనుగడ అడవులు, అటవీ భూములు, జీవారణ్యము మీద జహజముగా ఆధారపడి ఉంది. ఆ ప్రదేశములలోని సహజ వనరులును వలసలు మొదలైనప్పటి నుంచి, బయట ప్రభావములు వారివారి స్వార్ధానికి ఉపయోగించటం ప్రారంభమైనది. ఆ ప్రాంతంలోని భూములు, చెట్లు, ఇంకా వేటిపైన వారు ఆధాపడి ఉన్నారో వాటిని ఇతరులు ఆక్రమించుట వలన మరియు అభివృద్ధి ప్రణాళికలు వలన వారు వలసలు వెళ్ళటం వలన నిరంతర దుష్ప్రభావములు చూపుతున్నాయి. కొన్ని ప్రణాకళికలు ఇప్పటికీ ఒకటి కాదు అనేక వలసలకు కారణమయ్యాయి. రాజ్యాంగబద్ధమైన, చట్టపరమైన సంరక్షణ చర్యలు ఉన్నటికీ ఇవి జరుగుతున్నాయి.

ఐదవ షెడ్యూలు మరియు షెడ్యూలు ప్రాంతములు:

మన దేశంలో అయిదవ షెడ్యూలు (ఆర్టికల్ 244(1) షెడ్యూల్డు ప్రాంతాలు, షెడ్యూల్డు తెగల నిర్వాహణ నియంత్రణ ప్రణాళికలు) భారత రాజ్యాంగం) దేధములో ఆదివాసులకు, వారి భూములపై ఆధికారమునకు హక్కనకు చారిత్ర అభయం ఇస్తున్నది. ఈ అయిదవ షెడ్యూలు కొన్ని ప్రత్యేకమైన ప్రాంతములలో (షెడ్యూల్డు ఏరియాలు) నివసించు తెగల వారికి, పరిపాలన మరియు నియంత్రణకు సంబంధించి వివరణ ఇస్తుంది. 1950లో భారత దేశ రాష్ట్రపతి, అయిదవ షెడ్యూల్డు

క్రింద తనకు సంక్రమించిన విశేష అధికారములతో దేశములోని కొన్ని ప్రాంతాలను షెడ్యూలు ప్రదేశాలుగా ప్రకటించారు. ప్రస్తుతం భారతదేశంలోని తొమ్మిది రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, గుజరాత్, మహారాష్ట్ర, ఒరిస్సా, హిమాచల్‌ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ మరియు రాజస్థాన్‌లలో సరిహద్దులు సూచింపబడిన ప్రాంతాలు షెడ్యూలు ఏరియాలుగా ఉన్నాయి.

ఈ ఐదవ షెడ్యూలు ప్రకారం, షెడ్యూలు ప్రాంతంలోని ఒక ప్రత్యేక ప్రాంతము లేదా పూర్తి ప్రాంతము షెడ్యూల్డు ప్రాంతముగా (రక్షిత ప్రాంము) నిర్దేశించుటకు పూర్తి అధికారము రాష్ట్రపతి వద్ద ఉన్నది. షెడ్యూలు ప్రాంతము యొక్క విస్తీరణము పెంచుటకు ఆ రాష్ట్రగవర్నర్‌ని సంప్రదించిన తర్వాత ఆ ప్రాంతమునకు సరిహద్దులు మార్చుటగాని, సవరణ చేయుట, తరువాత ఆ ప్రాంతాలని షెడ్యూలు ప్రాంతాలుగా ప్రకటించుట, షెడ్యూలు ప్రాంతములకు సంబంధించిన ఉత్తర్వులు రద్దు పరచి కొత్తవి చేయుట రాష్ట్రపతి యొక్క అధికారములు.

నిర్వాహణ పరంగా ఈ ఐదవ షెడ్యూలు ప్రాంతాలు అవి ఉన్న రాష్ట్రములలో భాగమై ఉన్నవి. కనుక ఆ రాష్ట్రగవర్నరు ఆ ప్రాంతములలో శాంతి మరియు సుపరిపాలన అందించుటకు నియమములు లేక చట్టములను చేయువచ్చును. అవి ఈ నియమాలతోపాటు ఉండును.

ఎ) షెడ్యూలు తెగలు కాని వారితో భూబదలాయింపు జరుగుట నిషేధించుట, వాటిని అరికట్టుట.

బి) షెడ్యూలు ప్రదేశాలలో షెడ్యూలు తెగలకు భూకేటాయింపులు క్రమబద్ధీకరించుట.

సి) ఆ ప్రాంతాలలో షెడ్యూలు తెగలకు డబ్బు అప్పుగాఇచ్చు వారి వ్యాపారం క్రమబద్ధీకరించుట ఈ చట్టములను లుక నియమములను తయారు చేయుటకు ఆ రాష్ట్రగవర్నరు (ట్రైబల్ ఎడ్వజరీ కౌన్సిల్) గిరిజన తెగల సలహా కేంద్రము (టిఎసి)ను సంప్రదించవలయును. గవర్నరు తన అధికార పరిధిలోని షెడ్యూలు ఏరియా నిర్వహణ గురించిన విషయాలను గురించి ప్రతి ఏడాది లేక కోరినప్పుడు రాష్ట్రపతికి నివేదిక సమర్పించవలయును.

పట్టిక–3 జిల్లా వారిగా ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డ్ ఏరియాలు

| జిల్లా | జిల్లా మొత్తం విస్తీతరణ చ.కి.మీ | షెడ్యూల్డ్ ప్రాంతం | జిల్లాలో షెడ్యూల్డ్ ప్రాంతం శాతం |
|---|---|---|---|
| ఆదిలాబాద్ | 16,105 | 6138.50 | 38.12 |
| తూర్పు గోదావరి | 10,807 | 4191.65 | 38.79 |
| ఖమ్మం | 16,029 | 6899.92 | 43.05 |
| మహబూబ్‌నగర్ | 18,432 | 1191.90 | 6.47 |
| శ్రీకాకుళం | 5,837 | 1289.32 | 22.09 |
| విశాఖపట్నం | 11,161 | 5904.51 | 52.09 |
| విజయనగరం | 6,539 | 1740.98 | 26.62 |
| వరంగల్ | 12,846 | 3122.46 | 24.31 |
| పశ్చిమగోదావరి | 7,742 | 1006.10 | 13 |
| మొత్తం | 1,05,489 | 31,485.10 | 29.84 |

సేకరణ: ఎపిటిడబ్ల్యూ-2006; ఆంధ్రప్రదేశ్ గిరిజనాభ్యుదయశాఖ; హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ ఇండియా.

పంచాయితీ షెడ్యూల ప్రాంతాలకు విస్తరణ చట్టం 1996:

ఈ ఐదవ షెడ్యూలు ఇరవై మంది సభ్యులను మించని గిరిజన సలహా మండలిని నియమించాలి. ఆ ఇరవై మంది సభ్యులలో నాల్గింట మూడవ వంతు సభ్యులు షెడ్యూల తెగలకు ఆ రాష్ట్రశాసనసభలో ప్రతినిధులుగా అయి ఉండవలెను. ఆ రాష్ట్రములో షెడ్యూలు తెగల సంక్షేమము మరియు పురోగతికి సంబంధించిన విషయమై సలహాలు, సూచనలు చేయుటకు టిఎసి యొక్క విధి. మరియు వారు షెడ్యూలు తెగల వారిని వేరుగా చూచుట, దోపిడికి గురిచేయుట నుండి కాపాడి వారి సంక్షేమానికి సాధనముగా పని చేయవలెను. టిఎసి సభ్యుల సంఖ్య సభ్యుల మరియు సభాధ్యక్షుని నియాయకం, నియమ నిబంధనలు ప్రతిపాదించుట, సమావేశములు నిర్వహించుట మరియు ఇతర విషయములకు గవర్నరు విశేష అధికారములను ఇవ్వబడినవి.

ఐదవ షెడ్యూలు ప్రాంతాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములలో 31,485-34 చ.కి.మీ పైగా విస్తరించియున్నది. అని రాష్ట్ర పూర్తి విస్తరణలో 11 శాతంగా ఉంది. 9 జిల్లాలలో విస్తరించియున్నది. అని శ్రీకాకుళం, వి.యనగరం, తూర్పు మరియు పశ్చిమగోదావరి, అవి వరంగల్, ఆదిలాబాద్ మరియు మహబూబ్‌నగర్ ఈ షెడ్యూలు ప్రాంతం ఈ జిల్లాలలోని 5948 గ్రామాలకు విస్తరించియున్నది.

## పంచాయితీ (షెడ్యూలు ప్రాంతాలకు విస్తరణ) చట్టం 1996

భారత రాజ్యాంగం 1993 జరిగిన 73 వ విస్తరణ పంచాయితీ రాజ్ సంస్థలకు రాజ్యాంగపరమైన అధికారం ఇచ్చింది. దీనిలో భారతదేశంలో అధికార వికేంద్రీయణ ప్రజాస్వామ్యానికి నూతన శకం ప్రారంభం అయింది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పంచాయితీ రాజ్యవ్యవస్థ ప్రభుత్వంలో ప్రజలు విస్తృతంగా ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పిస్తుంది. కేంద్రప్రభుత్వం 1993 పంచాయితీ రాజ్ చట్టం అమలులోకి తెగానే దాదాపు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు వారివారి చట్టాలను అమలులోకి తెచ్చాయి. అయితే దేశంలో గిరిజనులు సమస్యలు తీరక వారి అసహనం పెరగడం, భూమి అన్యాక్రాంతమవ్వడం, అభివృద్ధి లేకపోవడం, గిరిజనేతరుల దోపిడి కొనసాగుతూనే ఉండి గిరిజన సంక్షేమం కోసం చేసిన పథకాల్నీ కొద్దిపాటి విజయాన్ని సాధించామని సూచిస్తున్నాయి. 1994లో భూరియ కమిటీ దేశంలో ఆదివాసీ గిరిజనేతరుల జీవన పరిస్థితులు పరిశీలించి 73వ సవరణ ఏ విధంగా షెడ్యూల ప్రాంతాలకు విస్తారించవచ్చో విచారించమని నిర్దేశించబడినది. భూరియా కమిటీ నివేదిక ఆధారంగా 1996, 24, డిసెంబరులో పంచాయితీరాజ్ ఎక్సటెక్షన్ టు షెడ్యూల్డ్ ఏరియా (పిసా) (పంచాయితీ రాజ్ చట్టం షెడ్యూలు ప్రాంతాలకు విస్తరణావకాశలు) అనే చట్టాన్ని అమలులోకి తెచ్చి పంచాయితీ రాజ్ చట్టం షెడ్యూల్డ్ ప్రాంతాలకు కూడా విస్తరింప చేయడం జరిగింది. దీని క్రింద పల్లెలోని ముఖ్యులు, పెద్దలు గ్రామసభగా ఏర్పాటవుతారు. గ్రామపంచాయితీలో ప్రతినిధులు ఎన్నోకోబడతారు. ఇక్కడకి ఇదే సర్వశ్రేష్టంగా పరిగణించబడినది. ఇలాంటి గ్రామసభలకు అక్కడి ప్రజల సంస్కృతి, ఆచారాలు, పరిరక్షించి పదిలపరచడానికి, వారి సాంస్కృతిక లక్షణాలను, సమిష్ట జీవనోపాయములను కాపాడడానికి, ఏమైనా విచేశాలు ఉంచే వారి సాంప్రదాయ పద్ధతిలో సానేకూల పరుచుకోవడానికి అవసరమైన సామర్థ్యత, అధికారం కలదని గుర్తించారు. ఐదవ షెడ్యూల ప్రాంతాలున్న రాష్ట్రప్రభుత్వాలు ఆమోదచట్టలను తయారు చేసి నియామక సూత్రాలు తయారు చేసుకోవాలి.

## ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టము 1998 (సవరణ):

1998 జనవరి 16న ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం 1994 సవరణకు ప్రకటించబడి 1998

బాక్స్ 1: ఆరవ షెడ్యూలు:

భారత రాజ్యాంగం (ఆర్టికల్స్ 244/2 మరియు 275(1)లో షెడ్యూల్ అస్సాం, మేఘాలయ, త్రిపుర, మజోరం రాష్ట్రాతలో గిరిజన ప్రాంతాల పరిపాలన విధానంలో కొన్ని ఏర్పాట్లు ముందుగానే చేసింది. ఆరవ షెడ్యూల్ నిబంధనల మేరకు నిర్ధిష్టత రాష్ట్రాలలో కొన్ని జిల్లాలను, ప్రాంతాలను స్వయం ప్రతిపత్తి గల ప్రాంతాలుగా ఏర్పాటు చేయవచ్చు. ఈ రాష్ట్ర గవర్నరలకు ఐదవ షెడ్యూలు ప్రాంతాలలో లాగా, పరిపాలన విషయంలో విశేష అధికారం ఉంది. అలాగే, జిల్లా కేంద్రాలు, ప్రాంత కేంద్రాలని ఏర్పాటు చేయడానికి విది విధానాలని ఏర్పాటు చేయడానికి ఆయన అనుమతి అవసరం అవుతుంది.

జిల్లాలలోను, ప్రాంతాలలోను ఏర్పాటు చేసే జిల్లా సమితులకు, ప్రాంతీయ సమితులకు ఈ ప్రాంతంలో విధివిధానాలను నియంత్రించడానికి, చట్టపరంగా శాసనాలు చేసే అధికారం ఈ క్రింది విషయాలలో ఉంది.

1) కేటాయింపు ఉపయోగించు లుక ఆక్రమించుకనాట, భూమిని కేటాయించుట (రిజర్వు అడవుల భూమి కాక) వ్యవసాయానికి, పశుగ్రాసానికి, నివాసానికి, వ్యవసాయేతర కార్యక్రమాలకు లేదా ఆ ఉంది, పట్టణ ప్రజలు అభివృద్ధికి తోడ్పడే ఏ కార్యక్రమానికైనా వినియోగించవచ్చును (అయితే ఇందులో ప్రజాప్రయోగాలకు రాష్ట్ర ప్రభుత్వం, స్వంతదారుల లేకా పోరంబోకు భూమిని ప్రభుత్వ క్రాంతం చేసుకోవచ్చు అనే లాండ్ అక్విజషన్ ఎక్ట్ "భూమి స్వాధీన చట్టం" కు ఇవి మినహాయింపు కాదు)

2) అడవుల నిర్వహణ. (రిజర్వడు అడవుల మినహా)

3) కాలువలు, ఇతర నీటి ప్రవహలను వ్యవసాయం కోసం ఉపయోగించుట.

4) షిఫ్టింగ అగ్రికల్చర్ లేక స్థల మార్పు వ్యవసాయం అనే పద్ధతిని క్రమపరచడం (ఇక్కడ ఇది "ఝుం" అని వ్యవహరించబడుతున్నది.

5) పల్లె, లేక పట్టణ నిర్వహణకు ఏర్పాటు చేయడం, వాటి అధికారాలు.

6) పల్లె, పట్టణనిర్వహణకు సంబంధించిన అంశాలు – పోలీసు, ప్రజా ఆరోగ్యం, పారిశుద్ధతతో సహా.

7) తర్వాత ప్రాధమిక వచ్చే ముఖ్యుడు లుక పెద్దవి నియమించడం.

8) ఆగ్తి సంక్రమణ (వివహం, విడాకులు)

9) సామాజిక ఆచారం.

జిల్లా సమితులు, ప్రాంత సమితులు ఆయా పల్లె సభులు లేదా న్యాయస్థానాలు ఏర్పాటు చేసి ఒక ప్రదేశంలో నివసించే ఒక తెగకు చెందిన వివాహలను పరష్కరించుకొనుట, న్యాయనిర్ణయాలు, దీనిని సంబంధించిన శాసనాలు తయారు చేయడం చేసుకోవచ్చు. జిల్లా సమితులకు పాఠశాలలు (ఏ భాషలో, ఏ బోధన పద్ధతిలో విద్య నేర్పించవచ్చు కూడా నిర్ణయించవచ్చు) ఔషధశాలలు, వ్యాపార సంతలు, పుట్టీలు,మత్స్యశాఖ, రోడ్డు, రోడ్డు రవాణా, కాలువలు, నీటాపారుదల లాంటి ప్రారంభించి, నిర్మాణం చేసి నిర్వహించే అధికారం ఉంది. రాష్ట్రగవర్నరు జిల్లా సమితులు, నిబంధనలకు లోబడి లేక నిబంధరహితంగా వ్యవసాయం, పశుపోషణ, సహకారసంస్థలు, సమిష్ట ప్రాజెక్టులు, సామాజిక సంక్షేమం, పల్లెల ప్రణాళిక, ఇంకా ఏ విషయం పైనైనా నిర్ణయం తీసుకునే అధికారం ఇవ్వచ్చు. సమితులు ఈ ప్రణాళికలు అమలు పరిచేందుకు అవసరమైన నిధులు కేటాయించబడును. వారికి భూమిశిస్తూ నిర్ణయించి, వసూలు చేసుకునే అధికారం భవనాలపైన, భూమిపైన పన్ను విధించి, వసూలు చేసే అధికారం ప్రజలు నివసించే ప్రాంతాలలో సుంకం వేసే అధికారం కూడా ఉన్నాయి. ఇవికాక జిల్లాసభులు సుంకం నిర్ణయించి పన్ను వసూలు చేసుకోగలిగే అంశాలు.

1) వ్యాపారం, వృత్తులు, ఉద్యోగం, వృత్తిపనులు 2) వాహనాలు, పశువులు, పడవలు 3) వ్యాపార సంతలకు వస్తువుల రాక మరియు అమ్మకం 4) పట్టిలసై రవాణా చేసే వస్తువులపై ప్రయాణకులపై సుంకం మరియు 5) రోడ్డు రవాణా, పాఠశాల నిర్వాహణకు కావల్సిన నిధులు

జిల్లా సభ లైసెన్సు భూమి లేదా గనుల తవ్విఖనజాల తీయిడానికి ఇచ్చే భూమి కౌలు మీద రాయల్టీ, వచ్చే ఆదాయంపై ధనలాభము, అక్కడ ధనాలు ఋణాల్విడానికి పై నియంత్రణ, నియామకలు, గిరిజనేతరులు చేసే వ్యాపారులు (ఋణాల్విడంతో సహా) లైసెన్సు ఉన్న వారికి అవకాశం ఇవ్వడం, ఋణదాత విధించే వడ్డీని నిర్ణయించడం కూడా చేయవలెను.

ఆరవ షెడ్యూలు నిర్దిష్టమైన పద్ధతులు, గవర్నరుకు ఆ ప్రాంతాలలో అక్కడి ప్రజల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని చట్టాలను రద్దు పరిచే అధికారాలు కూడా స్పష్టంగా నిర్దేశించినది.

ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టముగా (సవరణ)గా ఆమోదించుబడినది. ఈ చట్టము ఆదివాసీయులకు ఆ ప్రాంతముల యొక్క స్థానిక, పరిపాలన మరియు నిర్ణయములు చేయు విధానములలో ఈ చట్టము రిజర్వేషన్ (ప్రత్యేక స్థానము)లను కల్పిస్తున్నది.

- ఆయా ప్రజలు ఆచార సంప్రదాయాలు వారి సాంస్కృతిక ప్రత్యేకతలను సమాజమాలములను ఆ కాలములో ఎటువంటి చట్టముల వలనైనా ఏ విధమైన నష్టము జరగకుండా సంప్రదాయ బద్ధమైన వివాద పరిష్కారములను సంరక్షించి, పరిరక్షించుటకు ప్రతి గ్రామసభకు అధికారము ఉండవలయును.
- సాంఘిక, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు, ప్రణాళికలను గ్రామం స్థాయిలో గ్రామ పంచాయితీ చేపట్టక మునుపే గ్రామసభ వాటిని ఆమోదించ వలయును.
- అభివృద్ధి ప్రణాళిక యోచన కొరకు షెడ్యూలు ప్రాంతాలలో భూసేకరణ చేయుటకు మరియు అట్టి ప్రణాళికల కొరకు షెడ్యూలు ప్రాంతాల నుండి పండివేయబడ్డ వారి పునరావస కల్పన వంటి విషయాలు ముందుగా మండలి పరిస్థితులను సంప్రదించవలెను. షెడ్యూలు ప్రాంతాలలో అట్టి ప్రాజెక్టులు, వాస్తవ ప్రణాళికలు మరియు వాటి అమలు చేయుట వంటివి రాష్ట్రస్థాయిలో పర్యవేక్షించాలి.
- షెడ్యూలు ప్రాంతాలో చిన్న నీటి వనరుల ఏర్పాటు, నిర్వహణాధికరము ఆయా సంపర్భానుసరము సమసరించి గ్రామ పంచాయితీలు, మండల పరిషత్‌లు లేక జిల్లాపరిషత్తులకు ఇవ్వబడినది.
- షెడ్యూలు ప్రాంతాలలో చిన్న ఖనిజ అన్వేషణకై అనుమతి లేదా గనుల నిర్వహణ ఒడంబడుకలు మంజూరులో, వేము ద్వారా స్వల్ప ఖనిజాల ఉపయోగమునకు సమ్మతి మంజూరు వంటి విషయాలలో గ్రామ పంచాయితీల సిఫారసులను తప్పక తీసుకోనవలయును.
- గ్రామసభ లేక గ్రామ పంచాయితీ సందర్భావసరమును బట్టి వాటి అధికారాలను ఈక్రింది విషయాలను సంబంధించిన వాడవచ్చును.
  - మత్తు నదార్ధముల అమ్మకము మరియు వాడకము
  - చిన్నచిన్న అటవీ ఉత్పత్తులపై యాజమాన్యం
- షెడ్యూల ప్రాంతాలలో భూముల ఆక్రమణ నివారించి, వాటిని తిరిగి షెడ్యూల తెగల వారికి అందజేయుట.
- గ్రామీణ సంతలను క్రమముగా నిర్వహించుట
- తెగలకు చెందిన వ్యక్తికి డబ్బు అప్పుగా ఇచ్చుటపై అదుపుదలను అమలు చేయుట.

1959 ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు ప్రాంతపు భూ బదలీ నియమము చట్టము మరియు సవరణలు.

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల తెగలకు చెందిన ప్రాంతములలో డబ్బు అప్పుగా ఇచ్చువారు మరియు జమీందారలపై ఆ రాష్ట్రం ఎన్నో తిరుగుబాటు ఉద్యమాలు చవిచూసింది. 1839 గంజాల మరియు విశాఖపట్నం చట్టము అప్పటి మద్రాసు రాష్ట్రములోని ఉత్తర జిల్లాలోని తెగలకు చెందిన ప్రాంతాలలో విస్తరించిన అనిశ్చిత పరిస్థితికి ప్రతి ఫలముగా చేయబడినది. ఈ చట్టప్రకారం ఆయా గిరిజన తెగలకు సంబంధించిన ప్రాంతాలు సాధారణ చట్టాల పరిధిలో నుండి తొలగించబడినవి. మరియు కలెక్టరు ప్రభుత్వకర్తగా అసాధారణమైన అధికారములు పొందియున్నారు. గిరిజన తెగలపై దోపిడి ఇంకా

జరుగుతూనే ఉండుట వలన తిరుగుబాటు పెరిగినది. ఈ అల్లర్లు వలన " ఏజెన్సీ ట్రాక్స్ ఇంటరెస్ట్ " మరియు భూబదిలీ చట్టము 1917 తీసుకు రాబడినవి. ఈ చట్టము యొక్క ఉద్దేశ్యం గిరిజన తెగలకు సంబంధించిన ప్రాంతాలలో భూబదిలీలు క్రమపరుచుట సంబంధిత అధికారి లేదా ప్రభుత్వకర్తలు అనుమతి లేకుండా గిరిజన తెగలకు, గిరిజనేతరులకు మధ్య భూ బదిలీ నిషేధించడమైనది. 1940 గిరిజనులకు చెందిన భూమి మరియు అటవీ రిజర్వేషన్ నియమాలు అన్యాక్రాంతం వలన ఆదిలాబాద్‌లో తిరుగుబాటుకు కారణం అయింది. ఆ తిరుగుబాటు 1946లో గిరిజన ప్రాంతాల రెగ్యులేషన్ 1356 ఫిసా అనే చట్టం ఏర్పాటుకు దోహదబడినది. ఈ చట్టము ప్రభుత్వమునకు నిర్దేశించిన తెగలకు ప్రాంతాల పరిపాలనకు అవసరమైన నియమాలను చేయు అధికారములను సమకూర్చినది. ఈ చట్టము యొక్క పూర్తి సారంశము గిరిజన తెగల ప్రాంతాల రెగ్యులేషన్ 1359 పీసా చట్టములో 1949లో తలపడినది. మరియు ఈ చట్టము యొక్క ఒడుబడికలను నెరవేర్చగలిగే నియమాలు నోటిఫైడ్ ట్రైబల్ ఏరియా రూల్స్ 1359 - నిర్ధేశిత గిరిజన ప్రాంత విధానాలు 1359 క్రింద నియమియబడినది. ఈ చట్టము యొక్క ప్రాముఖ్యమైన ఒడంబడిక ఏమనగా ఈ గుర్తించి గిరిజన తెగలకు సంబంధించిన ప్రాంతాలలో భూమి, ఇళ్ళు లేదా ఇళ్ల స్థలాలు ఆక్రమణ ఆశించుట, అద్దెను తీసుకున్న లేదా ఆ ఆస్తుల నుంచి గిరిజనులు బలవంతంగా కానీ న్యాయం ప్రకారం గానీ నిర్వాసితుడిని చేస్తే ఆ చట్టానికి సంవత్సర కాలం పూర్వకాలం జరిగిన నిర్ణయాలపై నోటిఫైడ్ ట్రైబల్ ఏరియా క్రింద ఏ న్యాయస్థానానికి లేదా ఏ రెవిన్యూ అధికారి పరిధిలోకి రావు. వారి అధికారము ఈ ప్రాంతాలలో చెల్లదు. కనుక ఆ ఒడుంబడికలు రద్దు చేయబడును.

1950లో భారత రాజ్యాంగం అమలులో దాని ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగిస్తూ రాష్ట్రగవర్నరు ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు ప్రాంతాలకు భూబదిలీ నియమాల చట్టము (రెగ్యులేషన్ 1959)ను మార్చి - 4 1959లో అప్పటి వరకు ఉన్న ఏజెన్సీ ట్రాక్ట్స్ ఇంటరెస్ట్ అండ్ లాండ్ ట్రాన్సట్ యాక్టు-1917 మరియు ట్రైబల్ ఏరియా రెగ్యులేషన్ 1359 ఫసాలి 1949లను ఉపసంహరించుకుంటా రద్దు పరుస్తూనట్లు ప్రకటన ఆమోదించారు. ఈ 1959 రెగ్యులేషన్ ప్రకారము గిరిజన తెగలకు చెందిన వారిచే షెడ్యూలు ప్రాంతాలలో ఏ స్థిరాస్థి బదిలీ అయినా గిరిజన తెగలకు చెందిన ఇతర వ్యక్తికి లేదా గిరిజన తెగల సభ్యులుగా ఉండే రిజిష్టర్ చేయబడిన సమితులకు లేదా రాష్ట్రం అంతకు ముందు అంగీకరించబడిన లేదా సంబంధిత అధికారి తన అంగీకారాన్ని వ్రాత పూర్వకంగా ఇచ్చి ఉంటేనే అది చెల్లుతుంది. లేదా ఆ బదిలీ రద్దు అవుతుంది. ఈ రెగ్యులేషన్ 1953 క్రింద సవరణ చెంది మరి కొన్ని ప్రాంతాలు ఈ చట్టం క్రిందకి వచ్చాయి.

ఇదిలా ఉన్నప్పటికీ రెగ్యులేషన్-1959 అమలులో ఉన్నా చాలా మంది గిరిజనేతరులు పేద ఆదివాసీయుల నిరక్షరాస్యత, అమాయకత్వాన్ని అసరాగా తీసుకుని ఇందులో నిబంధనలు అతిక్రమించేందుకు మార్గాలు కనుక్కోగలిగారు. ఈ విధిమైన దోపిడి పరిస్థితులు దీనికి తోడు ప్రభుత్వం నిరాసక్తత, ప్రేక్షకపాత్ర వహించిడం గిరిజన భూమి గిరిజనేతరులకు మారడం అవకపోవడమే నక్సల్ (మావోయిస్టు) ఉద్యమం శ్రీకాకుళం ప్రాంతంలో 1968 నుండి 1970లో ప్రారంభం కావడానికి కారణమైనది. బయట వారి ఆక్రమణాల వల్ల నిరాశ చెందిన గిరిజనులకు బలవంతంగా గుర్తించి అక్కడ శాంతిభద్రతలు కాపాడి, గిరిజన తెగలను షెడ్యూలు ప్రాంతలలో దోపిడి నుంచి కాపాడాలంటే గిరిజనేతరుల ఆక్రమాణను వెంటనే

ఆపివేయివలసిన పరిస్థితిని గుర్తించింది. దాని తరువాత రెగ్యులేషన్ -1 - 1970 తదుపరి సవరణగా గవర్నరు చేత ఆమోదించబడినది. ఈ సవరణ వల్ల గిరిజన తెగల భూమి హక్కు బలపరిచి ఈ క్రింది సవరణలు చేసింది.

1) షెడ్యూలు ప్రాంతాలలో స్థిరాస్తులను గిరిజనుడు లేక షెడ్యూలు తెగలకు చెందిన సభ్యుడైననూ, కాకపోయిననూ గిరిజనేతరులకు సంపూర్ణ బదిలీ నిషేధించమైనది అయితే ఇది పధకాలకు, వారసత్వహక్కులకు వర్తించదు.

2) షెడ్యూలు ప్రాంతాలలో గిరిజనేతరులు స్థిరాస్తి ఉన్నట్లుయితే అది వేరే విధంగా స్థిరారించే వరకు ఆ ఆస్తి అతను కానీ, అతని పూర్వీకులు కానీ గిరిజన తెగల సభ్యుడి నుంచే బదిలీ అయి ఉంటుందని చట్టబద్ధంగా భావించబడుతున్నది.

3) ఒక గిరిజనుడు తన భూమిని వేరొక గిరిజనుడికి న్యాయమైన లాభకరమైన ధరకు అమ్ముకో లేకపోతే, ఆ భూమిని ప్రభుత్వానికి న్యాయమైన ప్రతిఫలానికి ఇవ్వొచ్చు.

ఈ రెగ్యులేషన్‌లో తదుపరి సవరణలు ఏమనగా:-

1) రెగ్యులేషన్-2 1970 ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు ప్రాంతాలలో కొన్ని భూములకు రైతువారి పరిష్కారమునకు అవకాశం కల్పించడం.

2) రెగ్యులేషన్-1 1971 చట్టం ఏ విధమైన స్థిరాస్తి హక్కుదారుడు కొన్ని ఏదైనా సహకార, బ్యాంకు లేక ఏ ఇతర ప్రభుత్వం ఆర్థిక సంస్థకు తనఖీ పెటవచ్చు. అయితే ఏ కారణం చేతయినా ఆ ఋణం తీర్చలేకపోతే ఆ భూమి ఏ ఆదివాసికైనా, లేదా ఆదివాసులు మాత్రమే సభ్యులుగా ఉండే సహకార సంస్థకి మాత్రము అమ్మాలి.

3) గిరిజనేతరులకు అనుకూలంగా పత్రాలను రిజిష్టరు చేయుట నిషేధించి ఈ చట్టము క్రింద అన్ని వ్యతిరేక చర్యలను విచారింపదగినవిగా పరిగణిస్తూ మరియు దోషులను శిక్షింపదగునట్లుగా 1978 రెగ్యులేషన్ -1 చట్టము చేయబడినది. ఈ చట్టము గిరిజనేతరులకు భూ బదలాయింపుపై ఖచ్చితమైన నిషేధం ఉన్నప్పటికీ, వారికి అనుకూలంగా రిజిష్ట్రేషన్‌లు జరుగుట మరియు గిరిజనులకు తిరిగి ఇచ్చిన భూములను మరల ఆక్రమించుట జరుగుతున్నందు వలన ఈ సవరణ చేయబడినది.

సమత తీర్పు:

1997 జులై 11 తారీఖున రెండున్నర సంవత్సరాల న్యాయ పోరాటం తర్వాత భారతదేశంలోని గిరిజనులకు, ఆదివాసి ప్రజలకు అనుకూలంగా పూర్తి సామర్థ్యం గల సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రత్యేక రిట్ పిటిషన్‌లో చారిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. ఈ సమతా తీర్పు[3] గిరిజనులు వారి భూముల కోసం, వనరుల కోసం, మైలురాయిగా నిలిచిపోయే తీర్పు నిచ్చింది. ఈ తీర్పులోని ముఖ్యాంశాలు:-

1) భారత రాజ్యాంగములోని ఐదవ షెడ్యూలుకు వ్యతిరేకముగా షెడ్యూలు ప్రాంతాలలోని ప్రభుత్వ భూములు, అటవీ భూములు, గిరిజనులు భూములు గిరిజనేతరులకు లేదా ప్రైవేటు కర్మాగారాలకు, గనుల తవ్వకంతో సహా, లీజుకు ఇవ్వడం చెల్లదు.

2) షెడ్యూలు ప్రాంతాలలో గనుల త్రవ్వకం అటవీ సంరక్షణ చట్టం 1980 పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 నిబంధనలు లోబడి గిరిజనులే వ్యక్తి గతంగా లేదా సహకార సంస్థలుగా ఏర్పడి

[3] Named so after the advocacy organisation, Samata that filed the petition

కానీ ప్రభుత్వ ఆర్థిక సహాయంలో లేదా ఆంధ్రప్రదేశ్ ఖనిజ అభివృద్ధి కార్పోరేషన్ సలహాలతో సాగించవచ్చు.

3) న్యాయస్థానం 73వ రాజ్యాంగ సవరణను గుర్తించి-పంచాయితీరాజ్ చట్టం-1993, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ (సవరణ) చట్టం 1998ను గుర్తించి గ్రామసభలకు వారి సమిష్టి వనరులను కాపాడుకొని, పదిల పరుచుకునే సమర్ధత ఉందని, అదే విధంగా గిరిజన తెగలకు వారు స్వయం పరిపాలన చేసుకునే హక్కు ఇవ్వవల్సి అవసరం ఉందని అభిప్రాయపడినది.

4) అవసరమైతే రాష్ట్రముఖ్య కార్యదర్శి ఒక కమిటీ ఏర్పాటు చేసి అందులో ఆయన మరియు పరిశ్రమ, అటవీశాఖ, సామాజిక సంక్షేమశాఖ కార్యదర్శిలు సభ్యులుగా ఉండాలనీ, వారు అక్కడి పరిస్థితులను, వాస్తవాలను నిజ నిర్ధారణ చేసుకొని అక్కడి గనులు త్రవ్వేందుకు అవకాశం ఉందో లేదో, అని నిర్ధారించాలని న్యాయస్థానం అభిప్రాయపడింది. ఆ కమిటీ ఆ కంపెనీకి లైసెన్స్ పొడిగించాలో లేక ఇంక గనుల త్రవ్వకానికి అంతటిలో నిషేదించాలో అనే విషయాన్ని పరిశీలించాలని అన్నది. ఒక వేళ ఇలాంటి చట్టాలే ఇతర రాష్ట్రాలలో షెడ్యూలు ప్రాంతాలలో భూములకు, గనులకు లీజింగ్ ఇచ్చేందుకు పూర్తిగా నిషేధం విధించకపోతే, ఇదే విధంగా అక్కడ కార్యదర్శిలుతో మరియు రాష్ట్ర కేబినేట్ ఉప కమిటీలు ఏర్పాటు చేసి ఆ తర్వాత నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్రప్రభుత్వం ఒక కంపెనీకి లీజుకి ఇచ్చేముందు ముందుగానే కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి మరియు ఇతర కకేంద్రమంత్రులతో ఉపకమిటీ యొక్క అంగీకారం పొందాలి.

5) అన్ని రాష్ట్ర ముఖ్యమంత్రులతోను, ఆయా శాఖల కేంద్రమంత్రులతోను ఒక సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయమై అన్ని ప్రాంతాలలో గిరిజనుల భూమిని ఖనిజ సంపద కోసం వాడుకొనేటప్పుడు తీసుకోవాల్సిన ప్రణాళికలు గురించి ఒకే రకమైన సరియైన విధాన కరణమైన నిర్ణయం తీసుకోవాలని న్యాయస్థానం అభిప్రాయపడింది.

6) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వాని అక్కడ ఉన్న అన్ని పరిశ్రమల గనుల త్రవ్వకాన్ని వెంటనే ఆపుచుయాలని ఆదేశించింది.

7) నికర లాభాలలో ఇరవై శాతం శాశ్వత నిధిని పరిశ్రమ వాణిజ్య కార్యక్రమం క్రింద వేరుగా ఉంచి నీటి వనరులు ఏర్పాటు మరియు నిర్వహణ, పాఠశాలలు, వైద్యాశాలలు, పారిశుద్ధ్యం, రవాణా సౌకర్యార్థం రోడ్డు నిర్మాణం లాంటి కార్యక్రమాలకు వినియోగించాలని నిర్దేశించినది. ఈ ఇరవైశాతం కేటాయింపు అటవీ పెంపకానికి, పర్యావరణ సంరక్షణకు అయ్యే ఖర్చులతో భాగం కారాదు.

షెడ్యూల తెగలు మరియు సాంప్రదాయకంగా అటవీ నివాసితుల (హక్కుల గుర్తింపు) 2006.

షెడ్యూలు తెగలు మరియు సాంప్రదాయకంగా అటవీ నివాసితుల (హక్కుల గర్తింపు) చట్టం 2006, లేక అటవీ హక్కుల చట్టం (ఫారెస్టు రైట్స్ ఆక్ట్) ప్రాధమికంగా అడవిలో నివసించే వారి హక్కులు గుర్తించి అటవీ సంరక్షణ మరింత జవాబు దారీగా చేయాలని అక్ష్యంగా పెట్టుకుంది. ఈ చట్టం న్యాయపరంగా సాంప్రదాయకంగా అడవిలో నివసించే జాతుల హక్కులు గుర్తించి ఇవ్వబడినది. మరియు చారిత్రాత్మకంగా అడవి చట్టాల వలన వారికి జరిగిన అన్యాయాలను సరిచేసే ప్రయత్నం చేసింది. ఇది ఈ

జాతులను, ప్రజలకు, అటవీ మరియు వన్యప్రాణి సంరక్షణలో వారి అభిప్రాయాలు వినిపించే అవకాశానికి మొట్టమొదటి అడుగు.

ఈ చట్టం మూడు రకాల హక్కులను గుర్తించింది. భూమి హక్కు, ఉపయోగించుకునే హక్కు, మరియు సంరక్షణ, భద్రత విషయంలో హక్కు ఇది గిరిజన మరియు సాంప్రదాయకంగా అడవిలోనే నివసించే వారి వ్యక్తి గత మరియు సమిష్ట హక్కులను గుర్తించింది. 13 డిసెంబరు 2005కు ముందు ఈ భూములలో వ్యవసాయం చేస్తున్నవారు 4హె (9.88ఎ) వరకు పట్టాపొందే హక్కు ఉంది. ఈ పట్టాభూములు భార్యభర్తల ఉభయుల పేరుతో ఉంటాయి. వారికి అమ్మే హక్కు లేదు కానీ వారసత్వంగా అధీనం చేయవచ్చు. ఈ చట్టం అడవిలో నివసించే జాతులను, గిరిజనులకు, షెడ్యూల తెగలతో సహ సాంప్రదాయకంగా అడవిలో నివసించే వారికి కలపేతర అటవీ ఫలసాయం, కలపతో సహా సేకరించే హక్కు, అక్కడి భూములలో పశుగ్రాసం కోసం భూములను, నీటి వనరులను ఉపయోగించుకొనే హక్కును ఇచ్చింది. ఈ చట్టం గిరిజనులకు, షెడ్యూల తెగలకి అటవీ బాధ్యత సంరక్షణ బాధ్యత అప్పగించింది. ఇంతకు ముందు అడవి భద్రత అటవీశాఖ విశేష అసాధారణ అధికారంగా ఉంది.

ఆగష్టు 31, 2010కి దేశం అన్ని వైపుల నుంచి 27.73 లక్షల హక్కు ధరఖాస్తుల సమర్పించబడితే అందులో 10.13 లక్షలకు పైగా హక్కు ధృవీకరణ చట్టబద్ధంగా పంచిపెట్టడమైనది. 30,000పైగా పంచిపెట్టుటకు సిద్ధంగా ఉన్నాయి. ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోను హక్కు ధరఖాస్తులు గ్రామసభస్థాయిలో స్వేకరించినవి 3,29,858 (3,22955 వ్యక్తి గత 6903 సమిష్టి) అందులో గ్రామ సభలు అభివృద్ధి కమిటికీ సిఫార్సులు చేయబడినది. 2,30,476 (2,26,943 వ్యక్తి గత 2533 సమిష్టి) రాష్ట్రస్థాయి కమిటీ అందులో 1,92, 239 హక్కు ధరఖాస్తులను జిల్లాస్థాయి కమిటికీ సిఫారసు చేసినది. జిల్లాస్థాయి కమిటీ ధృవీకరించి అంగీకరించిన ధరఖాస్తులు 1,74, 244 ఇందులో పట్టాలు పంచిపెట్టినవి 1,66,749 (1,64,698 వ్యక్తి గత 2051 సమిష్టి) నిరాకరించన ధరఖాస్తులు 1,49,903 పంచిపెట్టబడిన అటవీ భూమి విస్తీరణ 5,77,701.209 హెక్టర్లు (14,27,531 ఎకరాలు) రాష్ట్రంలో గ్రామసభలు 3744 అటవీ హక్కుల కమిటీలను ఏర్పాటు చేసింది.

రాజ్యాంగ మరియు న్యాయపరమైన రక్షణలతో ఆదివాసుల భూమివనరుల భద్రత హక్కులకై చట్టాలు విధించడమైనది. అయినప్పటికీ గిరిజనులు – ప్రైవేటు పరిశ్రమల నుండి గిరిజనేతరుల నుండి అన్నింటి కంటే ఆందోళన గురి చేసే విధంగా రాష్ట్రం నుండి దోపిడికి గురవడం కొనసాగుతునే ఉంది. ఇది ఆంధ్రప్రదేశ్‌లో కూడ ఉన్న వాస్తవం న్యాయస్థానాల వివరణ, తాత్పర్యాలు, సమతా తీర్పు యొక్క ప్రభావము నిర్వీర్యం చేసేవిధంగా పరిస్థితులు మిగతా ఐదవ షెడ్యూలు భూమి అధీనము చట్టానికి సవరణలకు శ్రీకారం చుట్టింది.

ఫీసా చట్టం 1996 క్రింద స్వీయపరిపాలన అనే వాగ్ధానానికి, వాస్తవలాలలో అది అములు పరచడంలో పూర్తి అంతరం ఉంది ఈ నాటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'పీసా" చట్టం క్రింద రాష్ట్రస్థాయిలో నిబంధనలు తయారు చేయవలసి ఉంది. 2007 ముసాయిదా ప్రతి తయారయినప్పటికీ దానిని టి.ఎ.సి (ట్రైబల్ ఎడ్వైసరీ కమిటీ)కు పంపనందు వలన ప్రకటించడం జరగలేదు. ఈ నిబంధనలు లేకుండా రాష్ట్ర "ఫీసా" చట్టం అచరణలో పెట్టడం వాస్తవంలో జరగనేలేదు. రాష్ట్ర "పీసా" చట్టం చెల్లక నిరర్ధకమైనది. రాష్ట్ర "పీసా" చట్టం కేంద్ర చట్టానికి అంగీకారంగా

శాసనం తయారు చేయవలసిన దానిలో కూడ సరిదిద్ద వలసిన లోటుపాట్లు చాలా ఉన్నాయి. అందులో ముఖ్యంగా ప్రస్తుతానికి సంబంధించిన కలపేతర అటవీ ఫలసాయంపై హక్కు కలపేతర అటవీ ఫలసాయం ఆదివాసుల ఆర్థిక వ్యవస్థలోను, వారి జీవితాలలోను ముఖ్యపాత్ర వహిస్తోంది. అయితే ఈ న్యాయ చట్టంలో చాలా అంశాలు ఈ ఆదివాసుల హక్కులను హాని కలిగించేవిగా ఉన్నాయి. అందులో మొట్టమొదటిది కలపేతర అటవీ ఫలసాయం అనే పదానికి నిర్వాచనంలోనే అస్పష్టత ఉంది. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల ప్రాంత చిన్న అటవీ ఫలసాయం (వ్యాపార నియంత్రణ) చట్టం 1979 కలపేతర అటవీ ఫలసాయాన్ని నిర్వచించలేదు. పైగా అది చాలా స్వేచ్ఛగా, సంపాదక పదాలను ఉపయోగించింది. అలాగే రాష్ట్ర "పీసా" చట్టం షెడ్యూలు ప్రాంతాలలో గ్రామ పంచాయితీ లేక గ్రామసభలకు స్వయం పరిపాలన అధికారం కలదిగా కలపేతర అటవీ ఫలసాయంపై హక్కు ఉండగా, రాష్ట్రచట్టం అనగా ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు ప్రాంతం చిన్న అటవీ ఫలసాయం చట్టం 1979 దీనిలో సమ్మతిగా లేదు. రాష్ట్ర "పీసా" చట్టంలోని చిన్న ఉప నిబంధన "ఇప్పుడు ఆచరణలో ఉన్న చట్టానికి వ్యతిరేకంగా ఉండకుండా" అనే మాటల వల్ల కలపేతర అటవీ ఫలసాయంపై ఏదైనా వివాదం వస్తే ఆచార పరంగా వివాదతీర్మాణం చేసుకునే పద్ధతిని నిర్వీర్యం చేసి అంతకు ముందు ఆచరణలో ఉన్న అటవీ చట్టాలు అమలులోకి వస్తాయి.

కేంద్ర " పీసా " చట్టం కలపేతర అటవీ ఫలసాయంపై హక్కు స్వతంత్ర అధాకరం సరియైన సమమైన సమయాలలో గ్రామపంచాయితీలకు, గ్రామసభలకు కూడ సంక్రమించేలా చేసింది. అయితే రాష్ట్ర "ఫీసా" చట్టం దీనికి వ్యతిరేకంగా గ్రామసభకు కానీ, గ్రామపంచాయితీకి కానీ రెండిటిలో ఒక్కటినే హక్కుదారునిగా చేసి "అది ఏది" అని నిర్ణయించే హక్కు రాష్ట్రం తన పరిధిలో ఉంచుకుంది. అదికాక రాష్ట్ర "పీసా" చట్టం కలపేతరఫలసాయంపై హక్కుదారత్వం గ్రామసభలు, గ్రామపంచాయితీలకు ఇచ్చినా "వన సంరక్షణ సమితులు" అటవీశాఖ పర్యవేక్షణలో అటవీ ఫలసాయాన్ని నియంత్రిస్తున్నాయి. "హక్కుదారుడు" అనే దానికి నిర్వచనం సంపూర్ణ హక్కులు కలిగి ఉండడం అనగా తలపేతర అటవీ ఫలసాయం పెంచడం, సేకరించడం కూడ చెట్టుకోవడం, అమ్ముకోవడం అన్నీ కలిగి ఉంటాయి. కానీ ప్రస్తుతం ఇవి ఆంక్షలలో ఉన్నాయి. ప్రభుత్వ సంస్థ అయిన గిరిజన సహకార సంస్థ (జిసిసి)కి ఇచ్చిన గుత్తాధిపత్యం కలపేతర అటవీ ఫలసాయం సేకరణ అమ్మఆనికి సంబంధించినవి "ఫీసా" చట్టానికి వ్యతిరేకంగా ఉంది. "ఫీసా" చట్టం క్రింద కలపేతర అటవీ ఫలసాయంపై హక్కు ఆదివాసులు, గిరిజనులుకు బదిలీ చేయవలసి ఉండగా దీనికి వ్యతిరేకంగా ప్రభుత్వ సంస్థ అయిన వీటి సేకరణ. అమ్మకంపై గుత్తాధిపత్యం ఇవ్వబడినది.

అటవీ హక్కుల గుర్తింపు చట్టం అమలు పరచుటలో చాలా పెద్ద తారతమ్యం గ్రామసభస్థాయిలో జరిగింది. అటవీ హక్కుల సమితీలు (హక్కు దృవీకరణ ధరఖాస్తు స్వీకరించి, నిరూపణ చేయు) ఏర్పాటు చేయబడ్డాయి. ఇంకా చాలా రాష్ట్రాలలో లాగా ఆంధ్రప్రదేశ్‌లో కూడ అటవీ హక్కుల సమితిని పంచాయితీస్థాయిలో ఏర్పరచినది. కానీ గ్రామ/ పల్లెస్థాయిలో కాదు. ఇది ఎఫ్ఆర్ఎ చట్టాన్నే కాక "పీసా" చట్టాన్ని కూడ ఉల్లంఘించుట దీని వలన చాలా ప్రాంతాల గ్రామాలు, ఎన్నో పల్లెలు ఒక గ్రామసభ పరిధిలోకి వచ్చి ఈ చట్టం ప్రజాస్వామ్య పద్ధతిలో పారదృకంగా ఆచరణలో తెచ్చుట అసాధ్యమైంది. దీనికి తోడు చాలా పల్లెలు/గ్రామాలు అటవీ హక్కుల సమితిలో

భాగం కావు. అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఎఫ్ఆర్ఏ) ఆచరణలోకి తేవడం గిరిజన సంక్షేమశాఖ మంత్రిత్వ బాధ్యత అయితే భూములు అటవీశాఖ అధీనంలో ఉన్నాయి. అటవీశాఖ మౌనం అనగానే ప్రభుత్వం ఒక శాఖకు మరో శాఖకు మధ్య వివాదం సృష్టించడమే. ఈ వివాదానికి నిదర్శనం – 1.6 శాతం సమిష్టి హక్కుల పత్రాలు దేశం మొత్తం మీద ఆదివాసులకు అనుకూలంగా సానుకూలబడ్డాయి. అందులో కూడ కొన్నింటిలో కలపేతర అటవీ ఫలసాయంపై హక్కు చేర్చలేదు. అటవీశాఖ, అటవీ ఫలసాయంపై సమిష్టి హక్కును వదులుకోవడానికి ఇష్టపడుట లేదు. ఈ ఫలసాయం వల్ల సారీగా 50,000 కోట్ల లాభసాటి వ్యాపారం అటవీశాఖ చేస్తోందని ప్రణాళిక సంఘ నివేదికలో తేలింది. ఆ శాఖ రాబడి సగంపైగా దీని నుండే వస్తోంది. కలపేతర అటవీ ఫలసాయంతో కలపలో కన్నా ఎక్కువ రాబడి వస్తోంది. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ కలపేతర అటవీ ఫలసాయం ద్వార 82 కోట్ల సంపాదిస్తుంటే కలప ద్వార 43 కోట్లు సంపాదిస్తుంది. అయితే కలపేతర అటవీ ఫలసాయం ఆదివాసులకు కూడ అతి ముఖ్యమైన రాబడి వరకు దీనికి అవకాశం నిరాకరించడం వారి స్వాలంబనకు పెద్ద అవరోధము భారతదేశంలో రాష్ట్రాలు కలపేతర అటవీ ఫలసాయంపై కార్పోరేషన్లు ద్వారా సహకార సంఘాల ద్వారా వ్యాపారం చేస్తుంటే "అటవీ హక్కుల సమితి" చట్టం "ఫీసా" చట్టం ఈ వ్యాపారం చట్ట విరుద్ధమని దృవీకరించాయి. ఇక వ్యక్తిగత హక్కుదారు పత్రాలు అన్ని రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌తో సహా ఇప్పటికీ ఇచ్చిన పట్టాలలో ధరఖాస్తుదారుడు తన ధరఖాస్తులో తను హక్కుగా అడిగిన భూమికి వారికి మంజూరు చేసినది. పోలిస్తే చాలా తక్కువ చాలా రాష్ట్రాలలో గనులకు, ఆనకట్టులకు, సేద్యాని కని నిర్ధేశించుకున్న అటవీ ప్రాంతాలలో భూములకు పట్టాలు అనుమతించలేదు. ఆంధ్రప్రదేశ్‌లో 10,168 హక్కుదారుల పేర్లు ఆ ప్రాంతంలోని లబ్ధిదారుల జాబితాలో నుంచి తొలగించబడినాయి. వీరు హక్కుగా అడిగిన ప్రాంతమంతా మైనింగ్ కోసం లీజుకు ఇవ్వదల్చుకున్న ప్రాంతం సమిష్టి హక్కుదారుల పట్టా లేక సమిష్టి హక్కులుగా ఆంధ్రప్రదేశ్ ఇచ్చినట్లుగా కనిపించినను అధిక శాతం నిజానికి అవి ఉమ్మడి అటవీ హక్కుల ప్రమసభ నుంచి వనసంరక్షణ సమితులకు అధికారం బదిలీ చేయబడినది.

ఆంధ్రప్రదేశ్ తూర్పు కనుమలలో కాఫీ ఏకపంట సాగు బాక్సైట్ గనులు – దాని నేపధ్యం

చట్టాలు, రాజ్యాంగపరమైన ప్రతిపాదనలు చిత్తశుద్ధితో అమలు చేస్తే ఆదివాసుల జీవితాలు ఎంతో పురోభివృద్ధి చెంది ఉండేవి. సామాజిక సూచికలైనవిద్య, ఆరోగ్యం, రోడ్డు, రవాణాసౌకర్యం లాంటి అవస్థాపక అనుబంధాలతో సహా మెరుగు పరిచే ప్రయత్నంలో వారి జీవన విధానం, సహజ వనరులపై ఆధారం అనేది దృష్టిలో పెట్టుకుని వారి ఆర్థిక పురోభివృద్ధికి, వారి రాబడి, జీవనోపాయులు పెరుగుదలకు ప్రణాళికలు ఏర్పాటు చేయడం లనేది అతి ముఖ్యమైన విషయం ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ ప్రాంతాలలో ఈ ప్రాంతపు ఆదివాసుల పురోభివృద్ధికై చాలా సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలు ప్రారంభిబడ్డాయి. వారి రాబడిపెంపొందించడానికి, ఆ ప్రాంత అభివృద్ధి కని ప్రభుత్వం బాగా వ్యాప్తి చేస్తున్న రెండు ప్రణాళికలు – కాఫీ ఏక పంటసాగు మరియు ఖనిజములకై గనుల త్రవ్వకం అయితే ఈ రెండు కార్యక్రమాల వలన అక్కడి ఆదివాసులపై పర్యావరణపై దీర్ఘకాల పర్యావరణాలు ఉన్నాయి.



విశాఖపట్నం జిల్లాలో ఒక కాఫీతోట

A coffee plantation in Ananthagiri, Visakhapatnam district

## ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుకనుమల్లో కాఫీ ఏకపంట సాగు

బ్రాడీ అనే బ్రిటిష్ జాతీయుడు 1898లో కాఫీని ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా ప్రవేశపెట్టాడు. తూర్పుగోదావరిజిల్లా పాములేరు లోయలోని స్థానికులకు అరబికారకం కాఫీవిత్తనాలను సరఫరా చేశారు. కానీ ఫలితాలు ఆశాజనకంగా లేవు. అదే సమయంలో కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో చేపట్టిన కాఫీసాగు మంచి ఫలితాలనిచ్చింది. గిరిజనప్రాంతాల్లో 1920లలో కాఫీ తోటల సాగు ప్రవేశపెట్టబడింది. జమీందార్లు/రెవిన్యూ అధికారులు, పురోగమి గిరిజన రైతులు దీన్ని చేపట్టారు. ఇది క్రమంగా విశాఖజిల్లా అనంతగిరి, మినిములూరు, చింతపల్లి ప్రాంతాలకు విస్తరించింది. ఈ కార్యక్రమంలో కాఫీబోర్డు భాగస్వామ్యం 1950ల చివరిలో మొదలైంది. కాఫీపంటసాగు చేసే గిరిజనరైతులకు, ఇతర సంస్థలకు సాంకేతికసలహాలు ఇవ్వడానికి కాఫీబోర్డు 1971లో పాడేరులో విస్తరణ కార్యాలయాలను ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోనే కాక ఒరిస్సాలో కూడా వ్యాపారేతర కాఫీ సాగు ప్రాంతాల అవసరాలను తీర్చడానికి ఆర్‌వినగర్(చింతపల్లి మండలం)లో 1976లో ఒక ప్రాంతీయ కాఫీ పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మొదటగా కాఫీ మొక్కల్ని అటవీశాఖ శాస్త్రీయ పద్ధతుల్లో పెంచి, తరువాత తోటలను విస్తారంగా సాగుచేసే ప్రయత్నాలు కాఫీబోర్డు సహకారంతో 1960ల్లో ప్రారంభమయ్యాయి. ఆదివాసీలను పోడువ్యవసాయం నుంచి మళ్ళించి వారికి ఆదాయంతో కూడిన ఉపాధిని కల్పించే లక్ష్యంలో అటవీశాఖ కాఫీతోటలసాగును చేపట్టింది. పోడువ్యవసాయం కోసం ఆదివాసులు అప్పటికే చెట్లను కొట్టి చదును చేసిన భూముల్నే కొత్త కాఫీతోటల పెంపకానికి ఎంపికచేయడం ద్వారా పోడుసాగు కొత్త ప్రాంతాలకు విస్తరించకుండా నివారించే వ్యూహాన్ని అటవీశాఖ అనుసరించింది. అంతేగాక కాఫీతోటల పెంపకం వల్ల అటవీప్రాంతాల ఆక్రమణల నివారణ, భూమికోత నిరోధం, తేమ పరిరక్షణ, గణనీయంగా ఆదాయం పెంపు వంటి ప్రయోజనాలు ఉంటాయి. 1975 జూన్ 16న ఆంధ్రప్రదేశ్ అటవీఅభివృద్ధి సంస్(ఏపిఎఫ్‌డిసి)ను ఏర్పాటు చేసిన తరువాత 1296 హెక్టార్లలో (3,202.485 ఎకరాలు) అటవీశాఖ పెంచుతున్న కాఫీతోటలను 1978లో ఏపిఎఫ్‌డిసికి అప్పగించారు. దేశంలోని సంప్రదాయేతర ప్రాంతాల్లో కూడా కలిపి ఆంధ్రప్రదేశ్‌లో ఏపిఎఫ్‌డిసి అతి పెద్ద కాఫీతోటల సాగుదారు. రాష్ట్రంలో మొత్తం 40వేల హెక్టార్లు (98,842.152 ఎకరాల)లో కాఫీపంట సాగవుతుండగా ఇందులో 4,010.18 హెక్టార్లు (9,909.37 ఎకరాలు) ఏపిఎఫ్‌డిసి అధీనంలోనేఉన్నాయి.

జనాభాలో గిరిజనులు 50 కంటే ఎక్కువ ఉండే ప్రాంతాల్లో పరిపాలనావ్యవహారాలు చూసే ఐటిడిఎలు 1985లో గిరిజనరైతుల ఆధ్వర్యంలో కాఫీతోటల పెంపకాన్ని ప్రవేశపెట్టాయి. ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన ప్రాంతాల్లో కాఫీ అభివృద్ధి బాధ్యతను ఈనాడు ఇవే నిర్వహిస్తున్నాయి. 1999–2000నాటికి 15,900 హెక్టార్లలో (39,289.755 ఎకరాలు) కాఫీపంట సాగవుతుంది. 23,500 మంది గిరిజనులు ఈ కాఫీతోటల పెంపకంలో నిమగ్నమై ఉన్నారు. 2008నాటికి కాఫీ పంట విస్తీర్ణం 33,342.454 హెక్టార్లకు (82,391 ఎకరాలు), 2009–10 నాటికి 42,700 హెక్టార్లకు (105,513.997 ఎకరాలు)కు చేరి గిరిజన కాఫీ రైతుల సంఖ్య 78వేలకు పెరిగింది. ఐటిడిఎతోపాటు రాష్ట్రప్రభుత్వ గిరిజనసంక్షేమశాఖ పరిధిలో పనిచేసే రిజిస్టరైన సంస్థ ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు తెగల సహకార ఆర్థిక సంస్థ(ట్రైకోర్), కాఫీబోర్డు, కేంద్రప్రభుత్వ నాంది ఫౌండేషన్ అనే ప్రభుత్వేతర సంస్థ (ఎన్జీవో), కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందిన జాతీయ షెడ్యూల్డు తెగల ఆర్థికాభివృద్ధి సంస్థ (ఎన్ఎస్‌టిఎఫ్‌డిసి)లు ఈ కాఫీసాగులో భాగస్వాములుగా ఉన్నాయి. కాఫీతోటల పెంపకానికి అందించే ఆర్థికరాయితీలు సహాయం ఈ విధంగా ఉంటాయి -- 50 శాతాన్ని లబ్దిదారు శ్రమరూపంలో అందిస్తాడు. 25 శాతం కేంద్రం ఇస్తుంది. 8.33 శాతం రాష్ట్రప్రభుత్వం ఇస్తుంది. 16.67 శాతం ఎన్ఎస్‌టిఎఫ్‌డిసి ఇస్తుంది. సాగును అమలు చేసే సమన్వయసంస్థగా ఐటిడిఎ రైతుల్ని, భూముల్ని గుర్తిస్తుంది. కాఫీమొక్కలు, నీడ చెట్ల పెంపకానికి ట్రైకోర్‌తో కలిసి సహాయం అందిస్తుంది. శాస్త్రీయ పద్ధతిలో కాఫీపంటను సాగుచేయడం, పంటను ప్రాసెసింగ్ చేయడంలో రైతులకు, క్షేత్రస్థాయి అధికారులకు కాఫీబోర్డు సాంకేతిక సహాయం అందజేస్తుంది. 2009–10 నుంచి ఏడేళ్ళ కాలంలో పాడేరులో 42,087.306 హెక్టార్ల (104,000 ఎకరాలు)లో కాఫీతోటల పెంపకాన్ని చేపట్టే ఒక ప్రాజెక్టుకు 2008 డిసెంబర్‌లో ఒక జిఒ ద్వారా ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది (పట్టిక 4: సంవత్సరం వారీగా తోటల పెపకం) ఈ పథకంతో పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు కూడా కాఫీ సాగులో భాగస్వాములయ్యాయి.



మొక్కలు, ఉపాధిని కల్పించే ఒక ప్రభుత్వ కాఫీ నర్సరీ

మహాత్మాగాంధి గ్రామీణ ఉపాధి హామీ చట్టం, 2005 (ఎంఎన్ఆర్ఇజిఎ) క్రింద కాఫీసాగును ఈ శాఖలు చేపట్టాయి. ఎన్ఆర్ఇజిఎ క్రింద అందించే ఆర్థిక సహాయం క్రింద కాఫీబోర్డు నీడ చెట్లు, కాఫీ, మిరియం మొక్కలు, మిరయం నీడపంటగా కాఫీతోట పెంపకం, నిర్వహణ చేపడుతుంది. ఇందుకు ఎకరానికి అయ్యే ఖర్చులో రు 6000ను కాఫీబోర్డు, రు 15,257 ఎన్ఆర్ఇజిఎ భరిస్తాయి. ఈ ఏర్పాటులో భాగంగా కాఫీబోర్డు ఐటిడిఎకు నిధులు విడుదల చేయడంతోపాటు నీడచెట్ల పెంపకానికి వసతులు కల్పించడం, గ్రామసంఘాల ద్వారా కాఫీగింజను మార్కెటింగ్ చేయించడం, అవసరమైన సమాచారం, సలహాలు ఇవ్వడం చేయాలి. తనవంతుగా ఐటిడిఎ పాడేరు పరిపాలనాత్మకసహకారం అందిస్తుంది. అందులో భాగంగా రైతుల సామర్థ్యం పెంచడం, బేబిపల్పర్ల సేకరణ, సరఫరా, కాఫీబోర్డు నుంచి అదనపు నిధులు సంపాదించి గింజలు ఎండబెట్టే ప్రదేశాలు, ట్రేల నిర్మాణం మిదలైన పనులు నిర్వహిస్తుంది. లబ్ధిదారులైన రైతుల్ని గుర్తించడం, తగిన భూవసతిని కల్పించడం, కాఫీనీడముక్కల నర్సరీలను ఏర్పాటు చేయడం, కాఫీమొక్కలు నాలడంలో రైతులకు సహాయపడటం, రైతులందరికీ అధీనధ్రువపత్రాల (కాఫీ పొసెషన్ సర్టిఫికెట్లు) జారీచేయడం వంటి బాధ్యతల్ని ఐటిడిఎ కొనసాగిస్తుంది. ట్రకోర్ గింజల నిల్వకు గిడ్డంగుల నిర్మాణానికి నిధులు విడుల చేయడంతోపాటు కాఫీ ఉత్పత్తిదారుల సొసైటీలను ఏర్పాటు చేసి, పటిష్టం చేసి వాటి రిజిస్టర్ చేసే బాధ్యత నిర్వర్తిస్తుంది. మొత్తం ప్రాజెక్టు వ్యయం రు 349 కోట్లు కాగా ఇందులో రు 62 కోట్లు కాఫీబోర్డు, రు 287 కోట్లు పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధశాఖలు భరిస్తాయి. ఎంపిక చేసిన లబ్ధిదారులకు

**పట్టిక 4 : సంత్సరాలవారీగా తోటల పెంపకం**

(ఎకరాలలో)

| సంవత్సరం | నీడతోటలు | కాఫీతోటలు |
|---|---|---|
| 2009–10 | 20,000 | 12,000 |
| 2010–11 | 20,000 | 12,000 |
| 2011–12 | 20,000 | 20,000 |
| 2012–13 | 20,000 | 20,000 |
| 2013–14 | 10,000 | 20,000 |
| 2014–15 | 10,000 | 10,000 |
| 2015–16 | 0 | 10,000 |
| మొత్తం | 100,000 | 104,000 |

Source: GoAP. 2009, NREGS-AP(Accessed December 2010)

చేతిపల్పర్లను కొనుగోలు చేయడానికి, సిమెంట్ డ్రయింగ్ గుంటల నిర్మాణానికి సబ్సిడీతో కూడిన ఆర్థిక సాయం అందించే ప్రతిపాదన కూడా ఉంది.

ఎపిఎఫ్‌డిసి ఉత్పత్తి చేసిన కాఫీకి నెస్లె ఇండియా లిమిటెడ్, హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ (ఇప్పుడు యూనిలివర్) వంటి ముఖ్యమైన కంపెనీలతోపాటు కర్నాటక, తమిళనాడుల్లోని ఎగుమతిదారుల నుంచి మంచి ఆదరణ లభించింది. గిరిజన ప్రాంతాల్లో పండిన కాఫీపంటకు డిమాండు పెరగడంతో ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం కొత్త ప్రయత్నాలు ప్రారంభించింది.

గిరిజనుల సుస్థిర జీవనోపాధికిగాను సేంద్రీయ పద్ధతుల్లో కాఫీసాగును ప్రోత్సహించే లక్ష్యంతో కాఫీబోర్డు, ఐటిడిఎ, నాందీఫౌండేషన్ అనే ఎన్జీవో సంయుక్తంగా అరకు ఆర్గానిక్ (సేంద్రీయ) కాఫీబోర్డు, ఐటిడిఎ కలిసి సాంకేతిక సహాయం అందించడం, లబ్ధిదారులను, సేంద్రీయ కాఫీసాగుకు అనువైన ప్రదేశాలు గుర్తించడం, పల్పర్లు, కాఫీగింజలు ఆరబెట్టే సదుపాయాలను కల్పించడం చేశాయి. నాంది ఫౌండేషన్ మార్కెటింగ్ సదుపాయాలను కల్పించడం, వ్యాపారపరమైన లాంఛనాలు, సేంద్రీయ ఉత్పత్తిగా ధ్రువీకరించే సర్టిఫికెట్లు సాధించే బాధ్యతను నిర్వహించింది. దీంతోపాటు జంతువుల నుంచి పంటను కాపాడుకునేందుకు రాళ్ళతో కంచెల నిర్మాణం, నీడనిచ్చే అంతరపంటల ఎంపిక, సేంద్రీయ ఎరువులు, సహజకీటకనాశినుల తయారీ, ప్రకృతిసిద్ధంగా పురుగులు, తెగుళ్ళ నివారణకు సాలెపురుగులను ఉపయోగించుకోవడంలో నాంది రైతులకు సహాయపడింది. సేంద్రియ ఉత్పత్తులకు సర్టిఫికెట్లు ఇచ్చే నెదర్లాండ్స్‌కు చెందిన కంట్రోల్ యూనియన్ (గతంలో దీన్ని ఎస్‌కెఎఎల్‌గా వ్యవహరించేవారు) ఇక్కడికి రప్పించి ఇక్కడ పండే కాఫీ నూటికి నూరుపాళ్ళు స్వచ్ఛమైన సేంద్రియ పంట అని సర్టిఫికెట్ సాధించింది. అలాగే 'న్యాయమైన వ్యాపారం' (ఫెయిర్‌ట్రేడ్) సిర్టఫికెట్ కూడా పొందింది. ఈ కాఫీపంట మరో విశిష్ట వ్యాపారలక్షణం ఏమిటంటే ఇది పర్యావరణ సమతూకాన్ని పునరుద్ధరిస్తూ మరోవైపు నగదు రూపేణా ఆదాయాన్తిన గణనీయంగా పెంచడం ద్వారా గిరిజన ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతుంది.

**2004** ఫిబ్రవరిలో 'అరకు' బ్రాండు కాఫీని అధికారికంగా ప్రారంభించారు. అప్పటికే కాఫీబోర్డు ఈ బ్రాండు అంతర్జాతీయంగా ఆదరణ పొందేలా కాఫీబోర్డు ప్రచారం చేపట్టింది. **2007** డిసెంబర్ **21**న 'అరకు ఎమరాల్డ్' అనే ట్రేడ్‌మార్క్ బ్రాండ్‌ను కేంద్ర వాణిజ్యశాఖ సహాయమంత్రి లాంఛనంగా ప్రారంభించారు.

సేంద్రియ ఫెయిర్‌ట్రేడ్ (న్యాయమైన వ్యాపారం) ముద్ర ఉండటంతో అరకు బ్రాండ్ కాఫీకి విస్తృతమైన మార్కెటింగ్ అవకాశాలు లభించాయి. ఈనాడు అది నార్వే, ఫ్రాన్స్, అమెరికాలోని కొనుగోలుదార్లకు ఎగుమతి అవుతోంది. కాఫీ నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు నియంత్రిత పరిస్థితుల్లో కాఫీ గింజలను కడిగి, పిండి చేసి ఆరబెట్టే ప్రక్రియ కోసం ఒక కేంద్రీకృత కాఫీ ప్రాసెసింగ్ యూనిట్‌ను విశాఖపట్నం జిల్లా అరకులోని తురాయిగూడ గ్రామంలో **2007** డిసెంబర్ **21**న ప్రారంభించారు.

రైతులు సంఘటితమై తమ ఉత్పత్తికి మెరుగైన ధరను డిమాండు చేయగలిగేందుకు నాందిఫౌండేషన్ సేంద్రియ కాఫీ రైతుల చేత ఒక ప్రత్యేక సహకార సంఘం/ఫెడరేషన్‌ను, చిన్న, సన్నకారు గిరిజన రైతుల పరస్పర సహాయ సమకార సంఘాన్ని ఏర్పాటు చేయించింది. ఈరోజున సొసైటీలో **3,235.485** హెక్టార్లు (**8000** ఎకరాలు)లో కాఫీ పండించే **8**వేల మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. కాఫీ ధరల్లో హెచ్చు తగ్గులు వచ్చినా రైతులు స్థిరమైన ఆదాయాన్ని పొందడానికి వీలుగా నాంది ఫౌండేషన్ రైతులను కాఫీబోర్డు ధరల స్థిరీకరణ పథకంలో చేర్పించింది. గిరిజనులు పండించే కాఫీపంటల్లో అంతర్జాతీయ ఫెయిర్‌ట్రేడ్ ధ్రువీకరణలు కలిగిన బ్రాండు అరకు ఎమరాల్డ్ ఒక్కటే. దీనికి 'ఫ్లేవర్ ఆఫ్ ఇండియా – ఫైన్ కప్ అవార్డు' ఒకటి కంటే ఎక్కువ సార్లు లభించింది. అంతర్జాతీయ కాఫీ సంస్థ ఈ అవార్డు ఇస్తుంది. ఇక్కడ సాగుచేసిన కాఫీకి భౌగోళిక విశిష్టత (జిఐ) హోదా సాధించే విషయమై ప్రభుత్వం కూడా ఆసక్తి ప్రదర్శిస్తోంది.

ఈ ప్రాంతంలో వార్షిక ఉత్పత్తి **5**వేల టన్నులని అంచనా. ఇది దేశం మొత్తంలో ఉత్పత్తయ్యే కాఫీపంటలో **15** శాతం. ఎకరానికి ప్రస్తుత దిగుబడి **300** కిలోలు కాగా దీన్ని వెయ్యి కిలోల వరకు పెంచవచ్చు. ఎపిఎఫ్‌డిసితోటల్లో దిగుబడి హెక్టారుకు **300** కిలోలు కాగా కొందరు ప్రైవేటు రైతుల తోటల్లో దిగుబడి చాలా తక్కువగా **140** కిలోల స్థాయిలో ఉంది. ఉత్పత్తిని హెక్టారుకు **600** కిలోల నుంచి **800** కిలోల వరకు పెంచేందుకు ఎపిఎఫ్‌డిసి 'కావేరి' అనే అధికోత్పత్తి వంగడాలను సాగు చేసే కార్యక్రమాన్ని ఎపిఎఫ్‌డిసి చేపట్టింది. ఇప్పుడు మళ్ళీ 'కావేరి' వంగడాలను దశలవారీగా తొలగించి ఏపుగా పెరిగే అంబికా వంగడాన్ని ఎఫ్‌డిసి ప్రవేశపెడుతోంది. రైతులు కొత్త వంగడాన్ని సాగు చేయడానికి ఆర్థిక సహాయం

అందిస్తోంది. ఇప్పటివరకు సాగు చేస్తున్న వంగడాల్లో ఎస్ **795**, ఎస్ **1934**, ఎస్ 4(అగారో), ఎస్ 4(టప్లై కేల), ఎస్ **5**, ఎస్ **6**, పోటి వంగడం శాన్‌రామోన్‌లు ఉన్నాయి. ఇక్కడ ఉత్పత్తయ్యే మొత్తం **5** వేల టన్నుల కాఫీలో దాదాపు **1000** కిలోలలు సేంద్రియ కాఫీ. నాంది ఫౌండేషన్ దాదాపు **400** టన్నుల కాఫీని యూరపియన్ దేశాలకు ఎగుమతి చేస్తోంది. అయితే దిగుబడిని (ఎకరానికి **3000** కిలోల నుంచి వెయ్యి కిలోలకు), కాఫీసాగులో ఉన్న ప్రాంతాన్ని పెంచడానికి విస్తృత అవకాశాలున్నాయి. కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ ఆధ్వర్యంలో పనిచేసే స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ అయిన భారత కాఫీబోర్డు **1995** వరకు పూల్ (నియంత్రిత) మార్కెటింగ్ వ్యవస్థను కలిగి ఉండేది. ఎపిఎఫ్‌డిసి పండించిన కాఫీ పంటనంతా అమ్మకం కోసం కాఫీబోర్డుకు అప్పగించేవారు. సరళీకరణ కారణంగా ఈ పరిస్థితి ఏర్పడి కాఫీవ్యాపారం పూర్తిగా ప్రైవేటు నియంత్రణలోని కార్యక్రమంగా మారిపోయింది. ఎపిఎఫ్‌డిసి మొదటిసారిగా తాను ఉత్పత్తి చేసిన కాఫీని విజయవాడలో నేరుగా విక్రయించింది. సగటున కిలోకి రు **40** ధర లభించింది. ఇది కాఫీబోర్డు అప్పట్లో చెల్లించే ధరకు దాదాపు **100** శాతం ఎక్కువ. ప్రస్తుతం ఎపిఎఫ్‌డిసి జనవరి నుంచి మే/జూన్ వరకు ప్రతి నెల విజయవాడ, బెంగుళూరుల్లో వేలం ద్వారా అమ్ముతున్నది. ఎపిఎఫ్‌డిసి ఇప్పుడు కనీసం అంతర్జాతీయ మార్కెట్ ధరలతో సమానమైన ధరలకు అంగీకరిస్తున్నది. మరోవైపు పలువురు గిరిజన రైతులు తమ కాఫీని స్థానిక సంతల్లో వ్యాపారులకు చాలా తక్కువ రేట్లకు అమ్ముతూ దళారుల దోపిడీకి గురవుతున్నారు. అయితే సేంద్రియ రైతుల సహకార సంఘం సభ్యులు మాత్రం సహకార సంఘం ద్వారానే అమ్ముతూ అధిక ధరను డిమాండు చేయగలుగుతున్నారు. ఇటీవల (అక్టోబర్ **2010**) గిరిజన సహకార సంఘం(జిసిసి) కూడా ఆదివాసీలను కాఫీసాగుకు ప్రోత్సహించడం ద్వారా తాను కూడా కాఫీ సేకరణ రంగంలో ప్రవేశించాలను కుంటున్నట్లు వెల్లడించింది. ఆదివాసుల కాఫీసాగు కోసం రు **25** కోట్లు పెట్టుబడి పెట్టాల్సిందిగా కాఫీబోర్డును కోరింది. కాఫీ వ్యాపారంలో ప్రయోగాత్మకంగా చేపట్టే ప్రాజెక్టులో భాగంగా జిసిసి కాఫీ గింజల రోస్టింగ్, గ్రైండింగ్‌కు, ఆరబెట్టడానికి వివిధ గ్రామాల్లో ప్రాసెసింగ్ యూనిట్లను, బేబి పల్పర్లను జిసిసి ఏర్పాటు చేయాలనుకుంటున్నది.

**1999-2000**లో గిరిజన ప్రాంతాల్లో కాఫీసాగును ప్రవేశపెట్టినప్పటి నుంచి కాఫీసాగు ద్వారా లభించిన ఆదాయాలను విభిన్న వర్గాలు వివిధ అంచనాలను రూపొందించాయి. **1999-2000**లో హెక్టారుకు రు **15,000** -రు **18,000** మధ్య ఉంటుందని అంచనా. కాఫీ ద్వారా వార్షిక సగటు ఆదాయం ఎకరానికి రు **8000** నుంచి **10,000** వరకు ఉంటుందని ఒక ప్రభుత్వ ఉత్తర్వు (**2008** డిసెంబర్ **27**) పేర్కొంది. మరో ప్రభుత్వ ప్రకటన ప్రకారం **2009-10**లో ఆదాయం హెక్టారుకు రు **30,000** నుంచి రు **36,000** ఉంది (ఎకరానికి రు **12000** నుంచి రు **15,000**) అందుతబాటులో ఉన్న మౌలిక సదుపాయాలతో **3,465** సిమెంటు డ్రయింగ్ యార్డులు, **2,165** బేబిపల్పర్లు, **29** గిడ్డంగులు ఉన్నాయి.

కాఫీసాగును ప్రోత్సహించడానికి ప్రధాన కారణాల్లో ఒకటి కూలీ ద్వారా ఉపాధి కల్పన. తొలి సంవత్సరాల్లో ఈ ప్రాంతంలోని గిరిజనులు, శ్రీలంక నుంచి వచ్చిన వారు కాఫీతోటల్లో కూలీలుగా పనిచేసే వాళ్ళు. కోతకాలంలో కూలీల అవసరం ఎక్కువ గనుక మైదాన ప్రాంతాల నుంచి కూడా కూలీల్ని తీసుకువచ్చేవారు. ప్రస్తుతం ఎపిఎఫ్‌డిసి కాఫీతోటల్లో ఆరు లక్షల పనిదినాలు ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన ప్రాంతాల్లో కల్పించబడుతున్నాయి. వేతనాలు కూడా మెరుగయ్యాయి. **1984-87** మధ్య ఈ ప్రాంతంలో వేతనాలు పెంచమంటూ కూలీలు ఆందోళలకు,సమ్మెలకు దిగారు. అప్పట్లో రోజుకు మనిషికి రు **14** చెల్లించేవారు. అది క్రమేణా పెరిగి ఆడవారికి మగవారికి కూడా రోజుకు రు **50**కి చేరింది. ఏడాది పొడవునా దాదాపు **3,000** కుటుంబాలకు కాఫీతోటల్లో పనిదొరికి ఒక్కొక్క కుటుంబం కనీసం నెలకు రు **3,000** సంపాదిస్తుందని ఎపిఎఫ్‌డిసి పేర్కొంటున్నది. **750** మంది కార్మికుల కుటుంబాలకు శాశ్వత గృహవసతి, ఉచిత వైద్యం, విద్యుత్తు, వారి పిల్లలకు ఉచిత రవాణా సౌకర్యం కూడా కల్పించబడ్డాయి. కాఫీసాగు చేసే గిరిజన రైతులు కూడా రోజుకు రు **50** కూలి చెల్లించి కూలీలలను ఉపయోగించుకుంటారు. ట్రైకోర్‌తో సమన్వయంతో ఐటిడిఎ ఇటీవల పాడేరులో కాఫీ ప్రాజెక్టును ఎన్ఆర్ఇజిఎలో చేర్చింది.

ఎపిఎఫ్‌డిసి తోటల్లో **1970**లలో మిరియం పంటను అంతరపంటగా వేసేవారు. ప్రధానంగా కొత్తందన్, కరిముందు మిరియపు వంగడాలు సాగుచేసేవాళ్ళు. ఇప్పుడు పన్నియూర్-**1**, పూర్ణిమ, శ్రీకర, శుభాకర, పంచమి, పన్నియూర్ వంటి అనేక అధికదిగుబడినిచ్చే మిరియపు వంగడాలు వాడుకలో ఉన్నాయి. కాఫీ తోటల్లో నీడచెట్లపైకి మిరియపు తీగల్ని

పాకిస్తారు. ఎపిఎఫ్‌డిసి వారి కాఫీతోటల్లో నాలుగు లక్షలకు పైగా మిరియపు తీగలున్నాయి. వీటిపై ఆదాయం కాఫీతోటల ఆదాయానికి తోడవుతోంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ఆదివాసీల కాఫీతోటలు, కాఫీబోర్డు పరిశోధన, ప్రదర్శన క్షేత్రాల్లో కూడా ఏటా మిరియపు పంట సాగవుతుంది. మామిడి, పనస, వక్క, కాయగూరల పంటల్ని కూడా కాఫీతోటల్లో అంతరపంటలుగా సాగుచేస్తున్నారు. ఒక ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం (2008 డిసెంబర్ 27వ తేది జిఒ) ప్రకారం ఒక ఎకరా మిరియం పంటపై రు 20,000-రు 30000 ఆదాయం వస్తుంది. ప్రభుత్వము మరో ప్రకటన (2010 ఆగస్టు 5) ప్రకారం ఎకరా నేలలో మిరియం, సబ్సిడీ పంటల వల్ల సమకూరే ఆదాయం రు 2,5000 నుంచి రు 10,000 వరకు ఉంటుంది.

## బాక్సైట్ నిల్వలు, ఆంధ్రప్రదేశ్ తూర్పుకనుమల్లో మైనింగ్

కొన్ని భౌగోళిక రూపాంతర స్థితుల వల్ల దేశంలోని ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలలోని తూర్పు తీరంలో ఉన్న తూర్పుతీర బాక్సైట్ నిక్షేపాలకు ఒక ప్రత్యేక ప్రతిపత్తి ఉంది. విశాఖపట్నం జిల్లా అనంతగిరి మండలంలో గాలికొండ వద్ద 1970లలో స్ఫటికాకారపు జిబిసైట్‌ను గుర్తించడంతో ఈ ఖనిజవనరులు బయటపడ్డాయి. దేశంలో బాక్సైట్ నిక్షేపాల అంచనాలు ఈ ఆవిష్కారంతో గణనీయంగా పెరిగాయి. 17° 47ః - 19° 45ః ఉత్తర అక్షాంశం, 81° 50ః - 83° 30ః తూర్పు రేఖాంశాల మధ్య 400 కిలోమీటర్ల పొడవు, 30 కిలోమీటర్ల వెడల్పు ఉన్న భూభాగంలో ఈ నిక్షేపాలు కనుగొన్నారు.

వాతావరణ పరిస్థితుల క్రియాప్రతిక్రియల వల్ల బాక్సైట్ ఏర్పడుతుంది. ఇక్కడి బాక్సైట్ నేల, వాతావరణ పరిస్థితులు విశిష్ట ప్రక్రియల ఫలితంగా ఏర్పడినది. సిద్ధాంతం ప్రకారం సరిపడా సమయం, అనువైన శీతోష్ణ పరిస్థితులు ఉంటే ఏ రకమైన మౌలిక శిల నుంచి అయినా బాక్సైట్ తయారు కావచ్చు. తూర్పుకనుమల విషయానికొస్తే ఇక్కడి బాక్సైట్ నిక్షేపాలు ఖాండలైట్ లేదా చార్నాకైట్ శిలలపై వృద్ధి చెంది ఉండవచ్చు. తూర్పుతీర బాక్సైట్ నిక్షేపాలు సమతల శిఖరాల కొండల మీద కనిపిస్తాయి. ఇవి రెండు స్థాయిల్లో గుర్తించబడ్డాయి. ఒకటి వెయ్యిమీటర్ల ఎత్తైన కొండల మీద. ఇక్కడ అల్యూమినియం సమృద్ధిగా ఉంటుంది. రెండు 300 మీటర్లు - 500 మీటర్లు ఎత్తైన కొండల మీద బాక్సైట్ నిక్షేపాలు చాలా వరకు సరళమైన లేదా తక్కువ వాలు ఉండే పీఠభూముల్లో తయారవుతాయి. సాధారణంగా కొండలు, గుట్టల్లో ఖాండలైట్ శిల ఉంటుంది. కిందివాలుల్లో, కొండల మధ్య ఉండే లోయల్లో చార్నాకైట్ శిల ఉంటుంది. వాలు ప్రాంతాల్లో దట్టంగా చెట్లు ఉంటాయి. కానీ బాక్సైట్ నిక్షేపాల పొర ఉన్న కొండలపై పిచ్చి మొక్కలు, చెట్లు ఉండవు. బాక్సైట్ నిక్షేపాల్లో సాధారణంగా సిలికా, టిటానియా ఖనిజాలు తక్కువగా ఇనుము ఎక్కువగా ఉంటుంది. అల్యూమినా ధాతువు 42 శాతం నుంచి 56 శాతం వరకు ఉంటుంది. ఒరిస్సాలో కొన్ని కొండ శిఖరాలు చాల విస్తారం కలిగి ఉంటాయి. ఇవి 4,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో చెల్లాచెదురుగా విస్తరించి ఉంటాయి.

దక్షిణ ద్వీపకల్పంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 75 కోట్ల టన్నుల బాక్సైట్ నిక్షేపాలు ఉన్నట్లు అంచనా. ఇది భారత్‌లోని మొత్తం బాక్సైట్ నిల్వల్లో 21 శాతం. ఇవి ప్రధానంగా తూర్పుకనుమల్లో ఆంధ్రప్రదేశ్ ఉత్తర కోస్తాలో తూర్పుగోదావరి, విశాఖపట్నం జిల్లాల్లో కేంద్రీకృతమై ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన నిక్షేపాలు అనతగిరి, చింతపల్లి, గురేదు ప్రాంతాల్లో ఉన్నాయి. (పట్టిక 5: ఆంధ్రప్రదేశ్ రంగంలో బాక్సైట్ నిక్షేపాల అన్వేషణ సమాచరం).

ముడి బాక్సైట్‌ను వెలికితీసే ప్రయత్నాలు ఏనాడో 1970లలోనే ప్రారంభమై ఆ ప్రదేశంలోని ఆదివాసీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతూ వచ్చింది. అప్పటి నుంచి గత కొన్ని దశాబ్దాలుగా రాష్ట్రప్రభుత్వం, పలు ప్రైవేటు కంపెనీలు బాక్సైట్ మైనింగ్‌ను ప్రారంభించడానికి రకరకాలుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి. బాక్సైట్ మైనింగ్ వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, అభివృద్ధి జరుగుతుందని స్థానికులకు నచ్చచెప్పాలని ప్రయత్నిస్తున్నారు. అయితే స్థానికులు మాత్రం తమ వ్యవసాయానికి, సహజవనరులకు మైనింగ్ వల్ల కలిగే ముప్పు గురించే ఎక్కువగా భయపడుతున్నారు. వారి రాజీలేని ఆందోళన, ప్రతిఘటన కారణంగా మైనింగ్ ప్రణాళికలు ముందుకు సాగడంలేదు. స్థానిక ప్రజల్లో పాతతరంవాళ్ళు, ముఖ్యంగా ఎన్జీవోలు ఒరిస్సా దమన్‌జోడి నాల్కో బాక్సైట్ మైనింగ్ ప్రాంతానికి నిర్వహించిన పరిశీలనా యాత్రల్లో పాల్గొని వచ్చినవాళ్ళు, బాక్సైట్ మైనింగ్ వల్ల స్థానికులకు నష్టమే తప్ప లాభం లేదన్న గట్టి నిర్ధారణకు వచ్చేశారు. జిల్లా అధికారులు కూడా మైనింగ్ ప్రాజెక్టు ప్రయోజనాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో 2005 ఆగస్టులో బీస్‌పుర గ్రామానికి చెందిన 46 మంది ఆదివాసీలను దమన్‌జోడికి తీసుకువెళ్ళింది. అయితే ఆదివాసీలు ఆశ్రమల్లో పడకుండా నిరక్షరాస్యులైన గిరిజనులకు ఇచ్చిన ఉద్యోగాలను, అక్కడ నీటివనరుల పరిస్థితిని, కుటుంబానికి ఒకే ఉద్యోగం అన్న నిబంధనలు, బుల్లి బుల్లి ఇళ్ళతో సహా పునరావాస ప్యాకేజిలోని లోపాలను గురించి అధికారుల్ని

నిలదీశారు.

**పట్టిక 5 : ఆంధ్రప్రదేశ్ రంగంలో బాక్సైట్ నిల్వల అన్వేషణ సమాచారం**

| నిక్షేపం | | | విస్తీర్ణం (చ.కి.లలో) | సముద్రమట్టానికంటే బాక్సైట్‌పొర ఎత్తు (మీటర్లు) | అంచనా నిల్వలు (మిలియన్ టన్నులు) |
|---|---|---|---|---|---|
| అనంతగిరి బృందం | | | | | |
| 1 | గాలికొండ | ఎ | 0.46 | 1,170-1,404 | 12.4 |
| | | బి | 0.14 | 1,380-1,446 | 2.1 |
| 2 | రక్తకొండ | | 0.42 | 1,230-1,326 | 8.57 |
| 3 | కటుకి | ఎ | 0.043 | 1,208-1,276 | 0.86 |
| | | బి | 0.091 | 1,236-1.296 | 2.04 |
| 4 | చిట్టంగొంది | | 1.52 | 1,090-1,420 | 28.5 |
| చింతపల్లి బృందం | | | | | |
| సప్పర్ల ఉపబృందం | | | | | |
| 5 | బ్లాక్-1 | | 1.22 | 988-1,288 | 0.85 |
| 6 | బ్లాక్-2 | | 1.57 | 920-1,130 | 34.3 |
| 7 | బ్లాక్-3 | | 1.55 | 990-1,242 | 38.3 |
| 8 | బ్లాక్-4 | | 0.917 | 980-1,182 | 8.4 |
| 9 | బ్లాక్-5 | | 1.45 | 974-1,200 | 10.4 |
| 10 | బ్లాక్-6 | | 0.585 | 980-1,088 | 5 |
| 11 | బ్లాక్-8 | | 2.58 | 398-1,262 | 26.5 |
| 12 | బ్లాక్-7 | | 1.41 | 1,024-1,125 | 8.5 |
| 13 | బ్లాక్-12 | | 3.85 | 1,002-1,272 | 45 |
| గూడెం ఉపబృందం | | | | | |
| 14 | బ్లాక్-1 | | 1.25 | 1,034-1,130 | 12.21 |
| 15 | బ్లాక్-4 | | 0.88 | 1,026-1,232 | 23.2 |
| 16 | బ్లాక్-5 | | 0.5 | ---------- | 3 |
| జెరళ్ళ ఉపబృందం | | | | | |
| 17 | బ్లాక్-2 | | 4.9 | 916-1,270 | 93.84 |
| 18 | బ్లాక్-3 | | 4.4 | 980-1,266 | 69.52 |
| 19 | బ్లాక్-8 | | 3.5 | 950-1,172 | 75.88 |
| 20 | బ్లాక్-1 | | 0.85 | 1,002-1,093 | 6.8 |
| గుర్రెడు బృందం | | | | | |
| కాలంరాజకొండ ఉపబృందం | | | | | |
| 21 | బ్లాక్-1 | | 1.0 | 939-1,286 | 29.83 |
| 22. | బ్లాక్-2 | | 0.8 | 1,016-1,174 | 12.8 |

*Investigated by Mineral Exploration Corporation Limited

Source: Rao, MG. and PK. Raman. 1979. The east coast bauxite deposits of India. Bulletins of the Geological Survey of India, Series A-Economic Geology, No. 46.

2005 జూలై1న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిందాల్ గ్రూపునకు చెందిన జిందాల్ సౌత్‌వెస్ట్ హోల్డింగ్ లిమిటెడ్ 2007, ఫిబ్రవరి 14న రస్‌అల్‌ఖైమా (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని ఏడవ ఎమిరేట్) ప్రభుత్వంతోను బాక్సైట్ మైనింగ్‌కు ఒప్పందాలు కుదుర్చుకున్న తరువాత ఈ నిరసనలు ముమ్మరం అయ్యాయి. ఈ ఒప్పందాల అమలుకు రస్‌అల్‌ఖైమా అన్‌రాక్ అల్యూమినియం లిమిటెడ్ (ఎఎఎల్) అనే భారతీయ కంపెనీని, జిందాల్ గ్రూపు జిందాల్ సౌత్‌వెస్ట్ అల్యూమినియం లిమిటెడ్ అనే ప్రత్యేక కంపెనీని ఏర్పాటు చేశాయి. విజయనగరం జిల్లా శృంగవరపుకోట(ఎస్.కోట)లో 14 లక్షల టన్నుల అల్యూమినియం రిఫైనరీ, దానికి అవసరమైన విద్యుత్తు తయారీకి 90 మెగావాట్ల విద్యుత్కేంద్రాన్ని నెలకొల్పడానికి జిందాల్ కంపెనీకి, 15 లక్షల టన్నుల అల్యూమినియం రిఫైనరీ, 25 లక్షల టన్నుల సామర్థ్యం కలిగిన అల్యూమినియం స్మెల్టర్, 90 మెగావాట్ల గ్యాస్ ఆధార విద్యుత్ కేంద్రాలతో కూడిన ఒక సమగ్ర అల్యూమినియం సముదాయాన్ని విశాఖపట్నం జిల్లా మకవారిపాలెంలో నిర్మించుకోడానికి అన్‌రాక్‌కు రాష్ట్రప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ రెండు ప్రదేశాలూ ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలు. వ్యవసాయమే జీవనోపాధిగా కల చిన్న, సన్నకారు రైతులే ఇక్కడ ఎక్కువ.

బాక్సైట్ మైనింగ్‌ను రాష్ట్రప్రభుత్వ సంస్థ అయిన ఎపిఎండిసి నిర్వహించి ముడిధాతువును పై రెండు కంపెనీలకు సరఫరా చేస్తుంది. జిందాల్ కంపెనీకి రక్తకొండ, గాలికొండ, చిత్తంగొండి(అనంతగిరి బృందం, అనంతగిరి మండలం), సప్పర్ల ఉపబృందం (చింతపల్లి బృందం, చింతపల్లి మండలం)లోని బాక్సైట్ నిక్షేపాలను వాడటానికి అనుమతి ఇచ్చారు. దాదాపు 2,446 హెక్టార్ల (6,404 ఎకరాలు)లోని ఈ గనుల్లో 24 కోట్ల బాక్సైట్ ఖనిజం ఉన్నట్లు అంచనా. అలాగే అన్‌రాక్ అజెరెళ్ళ ఉపబృందం (చింతపల్లి బృందం, చింతపల్లి మండలం)లోని బాక్సైట్ నిక్షేపాలు ధారాదత్తం చేశారు. 1649 హెక్టార్ల (4,074 ఎకరాల) విస్తీర్ణంలో 22.46 కోట్ల టన్నుల బాక్సైట్ లభిస్తుందని అంచనా. స్థానిక ప్రజలకు ఉద్యోగాలు కల్పించడంతోపాటు మైనింగ్ ద్వారా వచ్చే ఆదాయంలో అరశాతాన్ని గిరిజనుల ఆరోగ్యం, శిక్షణ, సామాజిక మౌలిక వసతులు, సంక్షేమానికి ఎపిఎండిసి ఖర్చు చేస్తుంది. అరకు, అనంతగిరి మండలాల్లోని 200 మంది గిరిజన యువకులకు మైనింగ్, దాని అనుబంధ కార్యకలాపాల్లో శిక్షణ ఇచ్చినట్లు, వారికి ఆహారం, వాషింగ్ అలవెన్సుతోపాటు నెలకు రు 4,000 ఉపకారవ వేతనం(స్టైపండ్)



Galikonda: One of the sites for bauxite mining

ఇస్తున్నట్లు కూడా ఎపిఎండిసి చెబుతోంది.

గూడెం కొత్త(జికె) వీధి (పొరుగుబమండలం), చింతపల్లి మండలంలో ప్రజల నిరసనల మధ్య 2008 అక్టోబర్3న ఒక ప్రజాభిప్రాయ సేకరణ జరిగినా అనంతగిరిలో మాత్రం ఇంకా జరగలేదు. స్థానిక ప్రజల నిసననను ఖాతరు చేయకుండా కేంద్ర పర్యావరణ, అడవుల మంత్రిత్వశాఖ 2008 డిసెంబర్ 12న జెరెర్ల ఉపబృందంతో నాలుగు బ్లాకుల్లో బాక్సైట్ తవ్వకానికి పర్యావరణపరమైన అనుమతి మంజూరు చేసింది. 2009 మార్చి 20న బ్లాకుల్లో ఒకదానిలో (మూడవది) బాక్సైట్ వెలికితీతను విస్తరించడానికి అనుమతి ఇచ్చింది. దాదాపు పదేళ్ళ జాప్యం తరువాత కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు ప్రాబల్యం గల ప్రాంతాలుగా పరిగణించబడే విశాఖపట్నం జిల్లాలోను, తూర్పుగోదావరి జిల్లా కాటంరాజు కొండ ప్రాంతంలోను ఉన్న గూడెంగ్రూపులో బాక్సైట్ వెలికితీతకు ప్రభుత్వరంగసంస్థ అయిన నాల్కోకు 2009 మార్చి 20న అనుమతిచ్చింది. అటవీభూమి మళ్లింపునకు కూడా *కేంద్రపర్యావరణ, అడవులశాఖ 2008 ఆగస్టు 12 సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది.* ఈ అనుమతిలో ఇంత జాప్యం జరగడానికి కారణం నాల్కో మైనింగ్ కార్యకలాపాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరభ్యంతర పత్రం జారీచేయడానికి నిరాకరించడం, ఎపిఎండిసికే మైనింగ్‌లో హక్కులు కావాలని పట్టుబట్టడం.

బాక్సైట్ మైనింగ్ ఆయా ప్రాంతాల పర్యావరణానికి, ఆదివాసి ప్రజల జీవనాన్ని తీవ్రంగా దెబ్బ తీస్తుంది. బాక్సైట్ తవ్వకానికి 27 కొండల్ని గుర్తించారు. దీనివల్ల దాదాపు 270 గ్రామాలు, వాటిలో నివసించే ఆదివాసులు నష్టపోతారు. వివిధ పంటలు పండే వేలాది ఎకరాల భూమి నాశనమై స్థానిక ప్రజలకు ఆహారభద్రత లేకుండా పోతుంది. ఆదివాసులకు ప్రధాన


చింతపల్లిలో జరిగిన బహిరంగ విచారణలో బాక్సైట్ మైనింగ్‌పై నిరసన తెలియజేస్తున్న ఆదివాసి మహిళలు

ఆర్థికవనరైన కలపేతర అటవీఉత్పత్తుల సేకరణకు మూలమైన అడవులు నిర్మూలనమైపోతాయి.

బాక్సైట్ తవ్వకాలు మొదలైతే మైనింగ్ చేపట్టే ప్రాంతాలకు కొద్దిగా దిగువన, వాటి చుట్టుపక్కల దాదాపు 2,025 హెక్టార్లలో (5,003 ఎకరాలు)ని కాఫీ ప్లాంటేషన్లు అంతర్ధానమైపోయి చాలామంది ఉపాధి కోల్పోతారు. దీనికి తోడు గిరిజనులు తమకు అవసరమైన పంటలు పండించే సాగుభూములు కూడా దెబ్బతినిపోతాయి.

ఈ ప్రాంతానికి నీటినందించే నదులు, వాగుల అరగాణి (క్యాచ్‌మెంట్) ప్రాంతం దెబ్బతినిపోతుంది. భూగర్భజలాలు దారుణంగా పడిపోతాయి. పర్యావరణం, ప్రజల మనుగడకు కీలకమైన ఈ అంశాలపైనే బాక్సైట్ మైనింగ్ వ్యతిరేక నిబంధనలు కేంద్రీకృతమయ్యాయి. గిరిజన ప్రజల హక్కులకు కూడా భంగం కలుగుతోంది. బాక్సైట్ మైనింగ్‌లో గతంలో ఏ అనుభవమూ లేని ఎపిఎండిసిని ఉపయోగించడం ఒకనాటకమని, ప్రైవేటు కంపెనీలకు కారుచౌకగా ముడిఖనిజాన్ని సరఫరా చేసే బినామి ప్రయత్నమని, సమతాతీర్పును, పంచాయతీల (షెడ్యూలు ప్రాంతాలకు విస్తరణ) చట్టం, 1996ను దెబ్బతీసే కుయుక్తి అని గిరిజనులు భావిస్తున్నారు.

కొండల్లోని బాక్సైట్ గనుల వద్ద. మైదాన ప్రాంతంలోని స్మెల్టర్‌ప్లాంట్, రిఫైనరీ స్థలాల వద్ద స్థానిక ప్రజల నిరసనలు ఉధృతమైన నేపథ్యంలో బాక్సైట్ మైనింగ్ ప్రభావాలపై అధ్యయనానికి కేంద్ర పర్యావరణ అడవులశాఖ 2010 ఆగస్టులో నియమించిన ఒక నిపుణుల కమిటీ మైనింగ్ ప్రాజెక్టును పున:పరిశీలించాలని సూచించింది. ఈ కమిటీ తన నివేదికలో మైదానప్రాంత ప్రజల నుంచి స్మెల్టర్, రిఫైనరీలకు ఎదురవుతున్న తీవ్రవ్యతిరేకత, కాలుష్యం, ఈ ప్రాంతంలో వ్యవసాయానికి జరిగే నష్టం గురించి ప్రధానంగా ప్రస్తావిస్తూ ప్రాజెక్టుపై పునరాలోచన అవసరమని అభిప్రాయపడింది. అనంతరం అదే నెల (ఆగస్టు) చివరిలో గనులశాఖ ఒక ప్రకటన చేస్తూ ప్రాజెక్టుకు ఇచ్చిన అటవీ, పర్యావరణ అనుమతులను మరింత లోతుగా మదింపు చేసే వరకు, ప్రస్తుతం ముసాయిదా రూపంలో ఉన్న గనులు, ఖనిజాల (అభివృద్ధి, నియంత్రణ) చట్టం(ఎంఎండిఆర్) ఆమోదం పొందేవరకు బాక్సైట్ మైనింగ్‌ను అనుమతించేది లేదని తెలియజేసింది. గనులశాఖ సెప్టెంబర్ 2010లో బాక్సైట్ మైనింగ్ సంబంధించిన మరో ప్రతిపాదనలను తిరస్కరించి 12 ప్రతిపాదనలను వాయిదా వేసింది. తిరస్కరణకు గురైన 13 ప్రతిపాదనలు సప్పర్లలో 1876 హెక్టార్లలో మైనింగ్‌కు ఎపిఎండిసి చేసినవి. పెండింగ్‌లో పెట్టిన వాటిలో ఏడు **ఉపి**ఎండిసివి కాగా ఐదు నాల్కోవి. ఎపిఎడిసి ప్రతిపాదనలు గాలికొండ, రక్తకొండ, చిత్తంగొంది, జెరెళ్ళలో 2,680 హెక్టార్లలో గనుల తవ్వకానికి సంబంధించినవి కాగా నాల్కో ప్రతిపాదనలు చింతపల్లి మండలంలోను, తూర్పుగోదావరి జిల్లాలో రెండు బ్లాకుల్లోను మైనింగ్‌కు సంబంధించినవి.

## సెక్షన్ 2 : ఉదాహరణాత్మక అధ్యయనాలు

ఈ సెక్షన్ రెండు భాగాలుగా ఉంటుంది. మొదటి భాగంలో ఆంధ్రప్రదేశ్‌లోనరి విశాఖపట్నం జిల్లాలో గల రెండు గ్రామాల్లో నిర్వహించిన సర్వే ఫలితాలు ఉంటాయి. సంప్రదాయ వ్యవసాయం కల్పించే ఆహారభద్రత, కాఫీ నుంచి నగదు ఆదాయం, ఆదాయం, ఆహారం, మందులు, వంటచెరకు, కలప, కలపేతర అటవీఉత్పత్తుల రూపేణా అడవులు, నేలమీదచెట్టు గిరిజనులకు కల్పించే ప్రయోజనాలు, అదనపు ఆదాయవనరుగా కోళ్ళు, పశువుల పెంపకం ప్రాధాన్యం, ప్రభుత్వ పథకాల అందుబాటు, రోజుకూలీ, వలసలను మొదలైన అంశాలను ఈ అధ్యయనం పరిశీలిస్తుంది. విభిన్న ఆదాయ మార్గాలను, ఖర్చుల వివరాలు, మొత్తంగా వారి ప్రస్తుత జీవనవిధానం వారికి కల్పించే స్వావలంబనను అవగాహన చేసుకోవడం ఈ అధ్యయనపు ప్రధాన ఉద్దేశం.

రెండోభాగంలో ఒరిస్సాలోని కోరాపుట్ జిల్లాలోని మైనింగ్ ప్రభావిత గ్రామాల్లోను, నిర్వాసితుల శిబిరాల్లోను జరిపిన అధ్యయనం వివరాలు ఉంటాయి.

గతంలో తమ జీవనోపాధి కోసం అడవుల మీద

బాక్స్ 2: ఆంధ్రప్రదేశ్ గనులు, ఖనిజాల విధానంలో ముఖ్యాంశాలు

- జిల్లా స్థాయి అధికారులు, భాగస్వామ్య వర్గాలతో సమన్వయంతో రాష్ట్రం ఖనిజాల నిర్వహణను మెరుగుపరచింది.
- అదనపు ప్రాంతాలను మైనింగ్, వనరుల సమీకరణ పరిధిలోకి తీసుకువచ్చేందుకు, మైనింగ్ రాయితీ దరఖాస్తును నిర్ణీత గడువులో పరిష్కరించడానికి ప్రాధాన్యం.
- ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన, కొత్త విధానం, విలువ చేర్పు కలిగిన ఖనిజ ప్రాజెక్టులకు సింగిల్‌విండో అనుమతి.
- పర్యావరణ అనుకూల, సుస్థిర మైనింగ్ ద్వారా ఖనిజవనరులను సద్వినియోగం చేసుకోవడం ప్రధాన లక్ష్యం.
- ఎంపిఎండిసి ద్వారా ఇతర రాష్ట్రాల్లో చమురు సహజ వాయువుల అన్వేషణా రంగంలోని ప్రభుత్వం ప్రవేశించాలనుకుంటోందని, గ్రానైట్‌పై బరువు ఆధారిత సీనరేజీఫీజు, సిమెంటు కంపెనీలు వినియోగించే సున్నపురాయిపై ధర ఆధారపు రాయల్టీ వసూలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

వ్యవసాయం మీద ఆధారపడిన ప్రజలపై మైనింగ్ చూపే ప్రభావాలను మంచి చెడు రెండూ – అర్థం చేసుకునే ప్రయత్నం ఇది. ప్రాజెక్టు ప్రారంభించిన పాతికేళ్ళ తరువాత నిరాశ్రయులు, పరిహారం, పునరావాసం పరిస్థితి ఎలా ఉందో కూడా పరిశీలించడం జరిగింది. ఆ విధంగా అధ్యయనం లేని ఈ రెండు భాగాల్లో ఒకటి మైనింగ్‌కు ముందు ఆదివాసుల జీవితాన్ని చిత్రీకరిస్తే రెండోది మైనింగ్ అనంతరపు పరిస్థితిని వివరిస్తుంది. అవసరమైన చోటల్లా ప్రాథమిక సమాచారంతోపాటు పరోక్షవర్గాల ద్వారా పొందిన సమాచారాన్ని కూడా ఉటంకించడం జరిగింది.



గోస్తనినది, దాని పచ్చటితీరం

**భాగం 1: విశాఖపట్నం జిల్లా బీస్‌పురం నిమ్మలపాడు గ్రామాలలో ఆదివాసీ జీవనోపాధులు, ఆహారభద్రతపై అధ్యయనం.**

**జిల్లా నేపథ్యం :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉత్తర ప్రాంతంలో భారతదేశ తూర్పుతీరంలో 17 డిగ్రీల 15' – 18 డిగ్రీల 32' ఉత్తర అక్షాంశం, 18° 54॰ – 83° 36॰ తూర్పు రేఖాంశాల మధ్య విశాఖపట్న జిల్లా ఉంది. దీని ఉత్తర సరిహద్దున ఒరిస్సా రాష్ట్రం, విజయనగరం జిల్లాలు. దక్షిణ హద్దున తూర్పుగోదావరిజిల్లా, పశ్చిమాన ఒరిస్సా, తూర్పున బంగాళాఖాతంలు ఉన్నాయి. భౌగోళికంగా విశాఖపట్నం జిల్లాను, రెండు భాగాలుగా విభజించవచ్చు. మైదాన ప్రాంతంగా పిలిచే సన్నటి తీరభూమి, లోతట్టు భూమి – ఒక భాగం కాగా ఉత్తర, పశ్చిమ ప్రాంతంలోని తూర్పుకనుమల్లోని కొండప్రాంతాలు మరోభాగం. దీన్ని ఏజెన్సీ ప్రాంతంగా వ్యవహరిస్తారు. తీరరేఖలో మధ్యమధ్య సన్నటి శిఖరాలు గల పర్వతాలు ఉంటాయి. మైదాన ప్రాంతంలో ఎత్తు 75 మీటర్ల వరకు ఉంటే కొండ ప్రాంతాల్లో సగటు ఎత్తు 900 మీటర్లు, అత్యధిక ఎత్తు 1చ615 మీటర్లు ఉంది. శీతోష్ణపరిస్థితుల విషయానికొస్తే తీరప్రాంతాల్లో వేడిగా

ఉండి కొండప్రాంతాలవైపు వెళ్ళిన కొద్దీ ఎత్తు పెరగడం, అడవులు దట్టంగా ఉండటం వల్ల ఉష్ణోగ్రతలు తగ్గుతూ ఉంటాయి. జిల్లాలో సగటు వర్షపాతం 1202 మిల్లీమీటర్లు. ప్రధానంగా ఇది నైరుతిరుతుపవనాల ఫలితంగానే పడుతుంది. జిల్లా మొత్తం వర్షపాతంలో ఇది 70 శాతం. మిగిలిన వర్షపాతం ఈశాన్యరుతుపవనాలు, వేసవి, శీతాకాలపు జల్లుల వల్ల సమకూరుతుంది. ఏజెన్సీ, లోతట్టు ప్రాంతాల్లో వానలు ప్రధానంగా నైరుతిరుతుపవనాలు ప్రభావంతో పడిగే తీరప్రాంతాల్లో వానలు ఈశాన్యరుతుపవనాల ప్రభావంతో కురుస్తాయి. జిల్లా తాండవ, వరాహ, శారద, గోస్థని నదుల పరివాహక ప్రాంతంలో ఉంది. జిల్లా మీదుగా ప్రవహించే పెద్దవాగుల్లో మేఘాద్రిగెడ్డ, గంభీరగెడ్డ ఉన్నాయి.

జిల్లా భౌగోళిక విస్తీర్ణం 11,161 చదరపు కిలోమీటర్లు. రాష్ట్రం మొత్తం విస్తీర్ణంలో ఇది 4.1 శాతం. ఈ విస్తీర్ణంలో 36.45 శాతమే సాగుకు అనువైన భూమి. ఇందులో వాస్తవంగా సాగయ్యేవి 27.2 శాతం. 9.2 శాతం భూమి బంజరుగా(ఇప్పుడు, గతంలోను) ఉండిపోయింది. (2006-07లో). జిల్లా భూభాగంలో మూడోవంతుకుపైగా అంటే 39.53, అడవులే. మిగిలిన భూమిలో కొంత భాగం - 11.7 శాతం - “బంజరు, సాగుకు మోగ్యంకాని” నేలకాగా, 9 శాతం “వ్యవసాయేతర అవసరాలకు” ఉపయోగంలో ఉంది. పరిపాలనాపరంగా జిల్లా మూడు రెవిన్యూ డివిజన్లుగా, 43 మండలాలుగా విభజించబడి ఉంది.

2001 జనాభా లెక్కల ప్రకారం జిల్లా జనాభా 38.32 లక్షలు. రాష్ట్ర జనాభాలో ఇది 5 శాతం. జిల్లాలో సగటున చదరపు కిలోమీటరుకు 343 మంది (జనసాంద్రత)నివసిస్తున్నారు. అయితే ఏజెన్సీ ప్రాంతంలో జనసాంద్రత మైదాన ప్రాంతాల కంటే తక్కువ. విశాఖపట్నం జిల్లాలోని ఐదవ షెడ్యూలు ప్రాంతంలో బగలిత, గదబ, గౌడు, కమ్మర, కొండదొర, ఖోందు నొటయా, కులియా/ములాయి, మాలి, మన్నెదొర, ముఖదార, పోర్జ, రెడ్డిదొర/నూకదొర/ముఖదొర, రోన/రేన/రాన, వాల్మికితో సహా 15 ఆదివాసి తెగలు నివసిస్తున్నాయి.

ఈ ఉదాహరణాత్మక అధ్యయనంలో భాగంగా విశాఖపట్నం జిల్లా అనంతగిరి మండలంలోని బీస్‌పురం, నిమ్మల్‌పాడు గ్రామాల్లోని నూకదొర, కొండదొర అనే ఆదివాసి తెగల జీవితాలను పరిశీలించడం జరిగింది. నూకదొర తెగ జనాభా 29,680కాగా కొండదొరల జనాభా 179,334 (1991 జనాభా లెక్కల ప్రకారం). ఈ అధ్యయనం ఈ గిరిజన ప్రజల జీవనోపాధులు, ఆహారభద్రత, ఆదాయం, వ్యయాలను పరిశీలిస్తుంది. ఒక ప్రశ్నావళి ఆధారంగా బీస్‌పురంలో 20 మంది, నిమ్మల్‌పాడులో 19 మంది - మొత్త 39 మందిని వ్యక్తిగతంగా ప్రశ్నించి సమాచార సేకరణ చేశాం. నిమ్మల్‌పాడు గ్రామంలో చిన్న చిన్న గూడేలు ఉన్నాయి. కరకవలస, రాళ్ళవలస అనే ఈ గూడేలలో ఈ ఇంటర్వ్యూలు చేశాం.

**గ్రామం, కుటుంబాల సమాచారం**

బీస్‌పురం గ్రామంలో 45 కుటుంబాలు ఉన్నాయి. జనాభా 197 (పురుషులు 74, మహిళలు 72, పిల్లలు 51). ఇక ఆదివాసులు నూకదొర తెగకు చెందినవారు. గ్రామంలో 10 పక్కా ఇళ్ళు, 35 కచ్చా ఇళ్ళు ఉన్నాయి. పక్కా ఇళ్ళు సిమెంటు గోడలు కప్పుతో నిర్మితమై ఉండగా కచ్చా ఇళ్ళు మట్టిగోడలు, పెంకుపై కప్పులు లేదా తాటాకు కప్పులతో ఉన్నాయి. గ్రామం రోడ్డు పక్కనే ఉంది. ఈ సిమెంటు రోడ్డు అన్ని కాలాల్లోనూ ఉపయోగపడుతుంది. ఒక వాగు, ఒక చిన్న సరస్సు ఈ గ్రామానికి ప్రధాన నీటి వనరులు. గ్రామానికి విద్యుత్ సదుపాయం ఉంది. ఒక అంగన్‌వాడి కేంద్రం, ఒక ప్రాథమిక పాఠశాల ఉన్నాయి. గ్రామస్తులు ప్రధానంగా ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు మలేరియా, కామెర్లు, అతిసార వ్యాధులు. గ్రామానికి దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం(పిహెచ్‌సి)

**బాక్సు 3: విశాపట్నం జిల్లాలో ఎస్‌టి జనాభా వివరాలు**

ఎస్‌టి జనాభా మొత్తం : 5,57,972

ఎస్‌టి జనాభా పురుషుల : 2,78,399

ఎస్‌టి జనాభా స్త్రీలు : 2,79,173

జిల్లా జనాభాలో ఎస్‌టిల శాతం : 14,,5

రాష్ట్రంలోని మొత్తం ఎస్‌టిలలో శాతం : 11.1

జిల్లా మొత్తం జనాభాలో వీరి శాతం 14.55. (పట్టిక 3: విశాఖపట్నం జిల్లాలో ఎస్‌టి జనాభా వివరాలు). ఈ గిరిజన జనాభా కొండమీది గ్రామాలు లేదా గూడేల్లో నివసిస్తారు. వీటిలో చాలా భాగం మారుమూల దుర్గమ ప్రాంతాల్లో ఉంటాయి.

10 కిలోమీటర్ల దూరంలోని అనంతగిరిలోని పిహెచ్‌సియే. మండల కేంద్రమైన అనంతగిరిలో ఒక పశువుల ఆస్పత్రి, అటవీశాఖ, వ్యవసాయశాఖల కార్యాలయాలు ఉన్నాయి. ఆహారధాన్యాలు, కలపేతర అటవీఉత్పత్తులు, కూరగాయలు దొరికే సంతకూడా అనంతగిరిలోనే ఉంది. దగ్గరి రిజర్వ్ అడవ అనంతగిరి దగ్గర ఉండగా గ్రామస్తులు వినియోగించుకునే సామాజిక అడవి గ్రామానికి దగ్గరలోనే ఉంది. బాక్సైట్ తవ్వకాన్ని ప్రతిపాదించిన ప్రదేశాల్లో ఒకటైన గాలికొండ కింద ఈ గ్రామం ఉంది.

కరకవలస, రాళ్ళవలస గూడేలు నిమ్మలపాడులో భాగం. కరకవలస మొత్తం జనాభా 117 (పురుషులు 53, మహిళలు 50, పిల్లలు 14). ఇక్కడి ఆదివాసీలు కొండదొర తెగవారు. గ్రామంలో 20 కుటుంబాలు ఉన్నాయి. పక్కా ఇళ్ళు 17, కచ్చా ఇళ్ళు మూడు. మట్టి, పెంకులు లేదా గడ్డిలో కచ్చా ఇళ్ళు నిర్మించారు. గ్రామానికి వెళ్ళే రోడ్డు కొంత భాగం పక్కా రోడ్డు, కొంత కచ్చా రోడ్డు. గ్రామం దగ్గరికి వెళ్ళే సరికి కచ్చాగా మారుతుంది. అయితే భారీవర్షాలప్పుడు కూడా ఈ రోడ్డు ఉపయోగపడుతుంది. ఒక వాగు ఈ గ్రామానికి ప్రధాన నీటివనరు. స్థానిక ఎన్జీవో సమత కృషి మూలంగా 2007లో గ్రామానికి పంపుల ద్వారా నీటి వసతి కలిగింది. గ్రామానికి విద్యుత్ సౌకర్యం, ఒక అంగన్‌వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల ఉన్నాయి. గ్రామస్తులు ప్రధానంగా ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు మలేరియా, అతిసారం. దగ్గరి మండల కేంద్రమైన అనంతగిరి వీరికి 25 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ గ్రామానికి దగ్గర అటవీశాఖ కార్యాలయం 21 కిలోమీటర్ల దూరంలోని దముకులో ఉంది. ధాన్యాలు, కూరగాయలు, అటవీఉత్పత్తుల అమ్మకానికి దగ్గరి సంత కూడా దముకులోనే ఉంది. కలప అమ్మడానికి మాత్రం 30 కిలోమీటర్ల దూరంలోని పట్వకంబ సంతకు వెళ్ళాలి. దగ్గరి రిజర్వు అడవి వలసి (12 కి.మీ). దగ్గరి పిహెచ్‌సి లుంగపర్తి(10కిలోమీలు)లోను, పశు వైద్యశాల, వ్యవసాయశాఖ కార్యాలయం అనంతగిరిలో ఉన్నాయి.

రాళ్ళవలస గ్రామ జనాభా 103(పురుషులు 50, స్త్రీలు 80, పిల్లలు 5). వీరు కొండదొరలు. గ్రామంలో 26 కుటుంబాలు ఉన్నాయి. గ్రామానికి వెళ్ళే ఎర్రమట్టిరోడ్డు వర్షాకాలంలో ఉపయోగపడదు. ఒక చిన్నవాగు, ఒక ఊటగుంట ఈ గ్రామానికి ప్రధాన నీటివనరులు. ఈ గ్రామానికి మండల కేంద్రం 30 కిలోమీటర్ల దూరంలోని అనంతగిరి. అటవీశాఖకార్యాలయం దముకు (21 కి.మీ.)లోను, వ్యవసాయశాఖ కార్యాలయం అనంతగిరిలోను ఉన్నాయి. దగ్గరి సామాజిక అడవి రాళ్ళవలసలోనే ఉండగా, రిజర్వు అడవి వలసి (2కిమీ)లో ఉంది. కలన సంత పట్వకంబ(30కి.మీ)లోను, కలపేతర అటవీఉత్పత్తులు,



Nimmalpadu village

ధాన్యాలు, కూరగాయల సంత దముకులోను ఉన్నాయి. రాళ్ళవలసకు విద్యుత్తుగాని, ఏ రకమైన ప్రభుత్వ పాఠశాలగాని లేదు. గ్రామస్తులు ఎదుర్కొనే ప్రధాన ఆరోగ్య సమస్యలు అతిసార, టైఫాయిడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 10 కిమీ దూరంలోని లుంగతుర్తిలో ఉంది.

బీస్‌పురంలో ఇంటర్వ్యూ చేసిన 20 కుటుంబాలు తరతరాలుగా అక్కడ నివసిస్తున్నాయి. వారిలో కొందరు 1930లనుంచి అక్కడనివసిస్తుండగా కొందరు ఇటీవలే, అంటే 10, 20 ఏళ్ళ క్రిందట ఇక్కడికి వచ్చారు. కరకవలసలో 8 కుటుంబాలను, రాళ్ళవలసలో 11 కుటంబాలను ఇంటర్వ్యూ చేశాం. అనేక తరాలుగా ఈ కుటుంబాలు అక్కడే ఉంటున్నాయి. కుటుంబంలో సభ్యుల సంఖ్య సగటున 4 నుంచి ఐదు కాగా కొన్ని పెద్ద కుటుంబాలలో 7 నుంచి 10 మంది సభ్యులు ఉన్నారు.

మూడు గ్రామాల్లోనూ పాతతరం వారిలో అక్షరాస్యత స్థాయి చాలా తక్కువగా ఉండగా చిన్నపిల్లలు మాత్రం ఇప్పుడు చాలావరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. బీస్పురంలో ఒకే ఒకరు డిగ్రీ చదవగా, ఒకరు ఐటిఐ కోర్సు చదివారు. మూడో వ్యక్తి ఇంటర్మీడియట్ మధ్యలోనే ఆపేశాడు. కరకవలస గ్రామంలో ఇటంర్మీడియట్‌కు మించి చదివినవాళ్ళు లేరు. రాళ్ళవలసలో ఇంటర్వ్యూలో పాల్గొన్న వారిలో ఒకరు బిఎస్‌సి(మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ) చేశారు. తల్లిదండ్రుల్లో చదువు ప్రాముఖ్యంగురించి అవగాహన లేకపోవడం, వారి చిన్నతనంలో విద్యాసౌకర్యాలు లేకపోవడం పాతతరం వారిలో చదువుల స్థాయి చాలా తక్కువగా ఉండటానికి ప్రధాన కారణాలు. ఇప్పుడు పిల్లలు మధ్యలోనే చదువు మానేయడానికి కారణం ఇంటిపనుల్లో, పొలం పనుల్లో సాయం చేయాల్సి రావడం. ఆరోగ్యసమస్యలు కూడా కొన్ని సందర్భాల్లో పిల్లలు చదువు మానేయడానికి కారణమవుతున్నాయి. ఒక సంఘటనలో అనారోగ్యానికి గురై బడి మానేసిన పిల్లవాడిని ఉపాధ్యాయుడు

**పట్టిక 6: బీస్‌పురం, కరకవలస, రాళ్ళవలసలలో అధ్యయనంలో పాల్గొన్నవారి వయసు, కుటుంబ పరిమాణం**

| గ్రామం | కుటుంబాల సంఖ్య | వయస్సు సం.లు | కుటుంబం పరిణామం | గ్రామం | కుటుంబాల సంఖ్య | వయస్సు సం..లు | కుటుంబ పరిణామం |
|---|---|---|---|---|---|---|---|
| బీస్‌పురం | 1 | 3-43 | 6 | కరకవలస | 1 | 20-55 | 4 |
| బీస్‌పురం | 2 | 12-35 | 5 | కరకవలస | 2 | 9-48 | 5 |
| బీస్‌పురం | 3 | 13-50 | 5 | కరకవలస | 3 | 38-45 | 2 |
| బీస్‌పురం | 4 | 3-35 | 4 | రాళ్ళవలస | 4 | 5-45 | 5 |
| బీస్‌పురం | 5 | 3-68 | 8 | కరకవలస | 5 | 5-45 | 4 |
| బీస్‌పురం | 6 | 7-50 | 5 | కరకవలస | 6 | 6-36 | 5 |
| బీస్‌పురం | 7 | 23-27 | 2 | కరకవలస | 7 | 20-56 | 5 |
| బీస్‌పురం | 8 | 6నెలలు-62 | 7 | కరకవలస | 8 | 20-48 | 4 |
| బీస్‌పురం | 9 | 6-48 | 7 | రాళ్ళవలస | 9 | 10-60 | 5 |
| బీస్‌పురం | 10 | 1నెల-65 | 6 | రాళ్ళవలస | 10 | 16-45 | 4 |
| బీస్‌పురం | 11 | 19-45 | 3 | రాళ్ళవలస | 11 | 8-45 | 4 |
| బీస్‌పురం | 12 | 12-35 | 5 | రాళ్ళవలస | 12 | 10-40 | 6 |
| బీస్‌పురం | 13 | 8నెలలు-45 | 8 | రాళ్ళవలస | 13 | 10-60 | 3 |
| బీస్‌పురం | 14 | 20-48 | 3 | రాళ్ళవలస | 14 | 9-48 | 5 |
| బీస్‌పురం | 15 | 7-40 | 7 | రాళ్ళవలస | 15 | 1-35 | 5 |
| బీస్‌పురం | 16 | 6-45 | 5 | కరకవలస | 16 | 5-55 | 10 |
| బీస్‌పురం | 17 | 18-70 | 6 | రాళ్ళవలస | 17 | 2-54 | 8 |
| బీస్‌పురం | 18 | 1-37 | 7 | రాళ్ళవలస | 18 | 13-35 | 4 |
| బీస్‌పురం | 19 | 23-70 | 5 | రాళ్ళవలస | 19 | 45-50 | 2 |
| బీస్‌పురం | 20 | 43-55 | 4 | | | | |

తిరిగి బడికి రానివ్వలేదు.

## భూమి వివరాలు

బీస్‌పురంలో మెట్ట, మాగాణి, పోడు కాఫీసాగు జరుగుతోంది. బీస్‌పురంలో సాగుమోగ్యమైన మొత్తం భూమి 130 ఎకరాలు కాగా ఇందులో 120 ఎకరాలు సాగవుతోంది. ముఖ్యంగా పోడుభూమిలో కోత వల్ల భూసారం తగ్గిపోవడం, చాలీచాలని వర్షపాతం, వ్యవసాయపనులకు అవసరమైన మనుషులు కుటుంబాల్లో లేకపోవడం మొదలైన కారణాల వల్ల గ్రామంలోని మొత్తం భూమి సాగుకావడం లేదు. పైగా గ్రామస్తుల్లో చాలామంది సాగువల్ల నష్టాలెక్కువని భయపడి కాఫీతోటల్లో కూలిపనులు చేసుకోడానికే మొగ్గు చూపారు. ఇక్కడి నేలలు ప్రధానంగా ఎర్ర, నల్లమట్టి నేలలు. పోడుభూముల విషయానికొస్తే క్లెయిములు దాఖలు చేసినా ఇంతవరకు ఎవరికీ పట్టాలు రాలేదు. కాఫీ కింద సాగులో ఉన్న భూమికి వివిధ సంవత్సరాలలో (1987, 1988, 1992, 1993, 1998, 2004) పట్టాలిచ్చారు. మేము మాట్లాడిన వారిలో ఇద్దరు తాము 5, 8 ఎకరాలకు దరఖాస్తులు చేసే నాలుగేసి ఎకరాలకే పట్టాలిచ్చారని చెప్పారు. ఇద్దరికి మాత్రమే దరఖాస్తులు సమర్పించినా ఇంకా పట్టాలు రాలేదు. మెట్ట, మాగాణి భూములకి కూడా చాలామందికి పట్టాలు వచ్చాయి. కొంతమందికి ఎప్పుడో 1972లోనే రాగా మరికొందరికి 1982,1983, 1988, 1992, 1995లో, ఇంకొందరికి 2004, 2009లో వచ్చాయి. కొందరికి దరఖాస్తులు చేసినా ఇంకా పట్టాలు రాలేదు.

కరకవలసలో భూమలు ఎర్రమట్టి, ఇసుకనేలలు కాగా రాళ్ళవలసలో నేలలలు ఎర్రమట్టి, ఇసుక, నల్లమట్టి నేలలు.

**పట్టిక 7 : ఇంటర్వ్యూలో పాల్గొన్న వారి భూమి వివరాలు**

| గ్రామం | కుటుంబాల సంఖ్య | మాగాణి | మెట్ట | పోడు | మొత్తం | గ్రామం | కుటుంబాల సంఖ్య | మాగాణి | మెట్ట | పోడు | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| బీస్‌పురం | 1 | 3.7 | 0 | 2 | 5.7 | కరకవలస | 1 | 6 | 3 | 3 | 12 |
| బీస్‌పురం | 2 | 0 | 1 | 1 | 2 | కరకవలస | 2 | 1 | 2 | 3 | 6 |
| బీస్‌పురం | 3 | 0 | 3.5 | 2 | 5.5 | కరకవలస | 3 | 0 | 1 | 2 | 3 |
| బీస్‌పురం | 4 | 0 | 0 | 1 | 1 | రాళ్ళవలస | 4 | 2 | 2 | 2 | 6 |
| బీస్‌పురం | 5 | 0 | 2 | 1 | 3 | కరకవలస | 5 | 1 | 1 | 2 | 4 |
| బీస్‌పురం | 6 | 0 | 0 | 1 | 1 | కరకవలస | 6 | 0 | 1 | 3 | 4 |
| బీస్‌పురం | 7 | 11.7 | 0 | 4 | 15.7 | కరకవలస | 7 | 4 | 3 | 3 | 10 |
| బీస్‌పురం | 8 | 0 | 0 | 0 | 0 | కరకవలస | 8 | 1 | 1 | 2 | 4 |
| బీస్‌పురం | 9 | 0 | 0 | 2 | 2 | రాళ్ళవలస | 9 | 2 | 1 | 1 | 4 |
| బీస్‌పురం | 10 | 0 | 0 | 0 | 0 | రాళ్ళవలస | 10 | 3 | 2 | 2 | 7 |
| బీస్‌పురం | 11 | 0 | 0 | 1 | 1 | రాళ్ళవలస | 11 | 0 | 2 | 2 | 4 |
| బీస్‌పురం | 12 | 0 | 0 | 3 | 3 | రాళ్ళవలస | 12 | 2 | 0 | 2 | 4 |
| బీస్‌పురం | 13 | 0 | 2 | 2 | 4 | రాళ్ళవలస | 13 | 0 | 0 | 2 | 2 |
| బీస్‌పురం | 14 | 0.3 | 16 | 1 | 17.3 | రాళ్ళవలస | 14 | 1 | 2 | 3 | 6 |
| బీస్‌పురం | 15 | 0 | 2 | 0 | 2 | రాళ్ళవలస | 15 | 0 | 1 | 1 | 2 |
| బీస్‌పురం | 16 | 0 | 0 | 1 | 1 | కరకవలస | 16 | 4 | 2 | 2 | 8 |
| బీస్‌పురం | 17 | 4 | 4 | 1 | 9 | రాళ్ళవలస | 17 | 0 | 1 | 1 | 2 |
| బీస్‌పురం | 18 | 1 | 0 | 2 | 3 | రాళ్ళవలస | 18 | 3 | 2 | 2 | 7 |
| బీస్‌పురం | 19 | 1.4 | 6.5 | 0 | 7.9 | రాళ్ళవలస | 19 | 0 | 0 | 2 | 2 |
| బీస్‌పురం | 20 | 0.3 | 1.5 | 2 | 3.8 | | | | | | |

ఈ గ్రామంలో మెట్ట, మాగాణి భూములకు ఎప్పుడో 1976లోనే పట్టాలు వచ్చాయి. పోడుభూముల విషయానికొస్తే మేము మాట్లాడిన గ్రామస్తుల్లో ఆరుగురికి 1976, 2005. 2008లలో పట్టాలు రాగా మిగిలినవారు క్లెయిములు సమర్పించినా ఇంకా పట్టాలు రాలేదు.

బీస్‌పురం, నిమ్మల్‌పాడు గ్రామాలు రెండిట్లో అధిక శాతం రైతులు ఒకటి నుంచి రెండెకరాల మెట్ట మాగాణి, పోడు భూముల్ని కలిగి ఉన్నారు.

అలాగే ఎక్కువ శాతం రైతులు పోడు భూముల్లోనే సాగు నిర్వహిస్తున్నారు.

ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటవీ నిర్వహణ కార్యక్రమంలో బీస్‌పురం, నిమ్మల్‌పాడు గ్రామస్తులు పాల్గొనలేదు. ఈ గ్రామాల్లో అవి అమలు కాకపోవడమే ఇందుకు ముఖ్యకారణం. కరకవలస, రాళ్ళవలస గ్రామస్తులు అటవీహక్కుల చట్టం క్రింద వ్యక్తిగతంగా, సమష్టిగా కూడా క్లెయిములు దాఖలు చేయగా ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయి. బీస్‌పురంలో దాదాపు 40 క్లెయిములు దాఖలు కాగా 2009లో సర్వే జరిగింది. అయితే క్లెయిములు ఇంకా పరిష్కారం కాలేదు.

## వ్యవసాయ, ఆహారభద్రత

ఇక్కడ గిరిజనుల ప్రధాన కార్యకలాపం వ్యవసాయం. అనేక రకాల వరి, సజ్జలు, తృణధాన్యాలు, పప్పులు, చమురుగింజలు, కూరగాయలు వంటి భిన్నమైన పంటని ఇక్కడి ప్రజలు సాగుచేస్తారు. (పట్టిక 8: బీస్‌పురం, కరకవలస, రాళ్ళవలసలలో సాగుచేసే పంటల వైవిధ్యం).

ప్రధానంగా మునపటి సంవత్సరం పంట నుంచి తగిన వరి సీజన్ పంటకు విత్తనాలు తయారు చేసుకుంటారు. కొన్ని సందర్భాల్లో వ్యవసాయశాఖ కార్యాలయం నుంచి, ఐటిడిఎ నుంచి, అటవీశాఖ నుంచి కొనుగోలు చేయడమో, ఇతర గ్రామస్తుల నుంచి అప్పుగా తీసుకోవడమో చేస్తారు. అయితే ఇది చాలా అరుదు. వివిధరకాల విత్తనాలను భద్రపరచడానికి విభిన్నమైన పద్ధతుల్ని అనుసరిస్తారు. వరి ఫింగర్‌మిల్లెట్‌లను ఎండబెట్టి మట్టికుండల్లో లేదా అడ్డాకులతో తయారుచేసిన బుట్టల్లో దాస్తారు. ఈ బుట్టలపై ఎండుగడ్డి, ఉండుపేడ, మట్టిపొరలుగా పేరుస్తారు. ఫాక్స్‌టెయిల్ మిల్లెట్, పెర్ల్‌మిల్లెట్, లిటిల్‌మిల్లెట్, మొక్కజొన్న, పప్పు విత్తనాలను పొడి ప్రదేశాల్లో – ఉదా: పొయ్యిల దగ్గర – వేలాడదీస్తారు.

ఈ విత్తనాలను బూడిద కలిపి కుండల్లో, సొరకాయబుర్రల్లో కూడా నిల్వ చేస్తారు. పప్పు విత్తనాలకు బూడిద కలిపి అడ్డాకులు కప్పి మూతగట్టిగా బిగించి ఎలుకల నుంచి రక్షణ కోసం పొయ్యి దగ్గర వేలాడదీస్తారు. వెదురు బొంగులో కూడా వీటిని నిల్వచేస్తారు. పండిన గుమ్మడికాయల్ని కోసి, కొన్నిరోజులపాటు ఎండబెట్టి తాడుతో ఇంట్లోను, చుట్టుపక్కల వేలాడదీస్తారు. విత్తనాల్ని ఆరపెట్టి సొరకాయబుర్రలో ఉంచి భవిష్యత్తులో నాటడానికి భద్రపరుస్తారు. చిక్కుడు గింజల్ని చిక్కుడు కాయల్లోనే లేదా తీసి సొరకాయబుర్రల్లో ఉంచుతారు. దుపంలు, పసుపు. అల్లంలను మూడు పద్ధతుల్లో భద్రపరుస్తారు. ఇళ్ళ దగ్గరే పొడి నేలను తవ్వి ఎండుగడ్డి, మట్టి పేర్చి దుంపలు ఉంచి ఆ గొయ్యిపై రాళ్ళు పేరుస్తారు. ఇంటిలోనే పొడిగా ఉండే చోట దుంపలను గుట్టగా పోసి దానిపై గడ్డి, మట్టిపేడల మిశ్రమం పోస్తారు. ఈ రెండు పద్ధతులతోపాటు వెదురుబుట్టల్లో పెట్టి ఎండుగడ్డి కప్పి ఎండు ఆవుపేడ, మట్టి చల్లుతారు.

పంటలను ఒకదాని తరువాత ఒకటిగా సీజన్‌నను బట్టి అంతరపంటలుగా వేస్తారు. ముఖ్యంగా ఈ పంటసాగు గ్రామస్తులు జరుపుకొనే పంటలతో ముడిపడి ఉంటాయి. ముఖ్యంగా మే – డిసెంబర్ మధ్యలో ఎక్కువ పంటలు సాగవుతాయి. పోడు, మెట్ట, మాగాణి నేలలో పంటలు పండిస్తారు. చోళ్ళు, రాగులు, గంటెలు, సామలు, కొర్రలు, జొన్నలు, రాజ్మా, బొబ్బర్లు, కంది, చిక్కుళ్ళు, అల్లం, పసుపు, మిర్చి, పెండలం, ఉలవలు, మినుములు, పెసలు, సొర, బీర ఇవన్నీ పోడు భూముల్లో సాగుచేస్తారు. భూసారాన్ని పెంచడానికి వివిధ పంటలను మిశ్రమ పంటలుగా సాగు చేస్తారను. చోళ్ళు, రాగులు, సామలు, జొన్న, కందులను కలిపి ఒక మిశ్రమంగా



వ్యవసాయ పరికరాలు.

[4] The common/trade name, botanical name and local name are provided in Annexure 1. In the text wherever known the trade or common name has been used.

| పట్టిక 8: బీస్‌పురం, కరకవలస, రాళ్ళవలసల్లో సాగుచేసే పంటల వైవిధ్యం | | | |
|---|---|---|---|
| పంట | బీస్‌పురం | కరకవలస | రాళ్ళవలస |
| గోధుమ | ■ | ■ | ■ |
| గంటెలు | ■ | ■ | ■ |
| కొర్రలు | ■ | ■ | ■ |
| జొన్నలు | ■ | ■ | ■ |
| చోళ్ళు/రాగులు | ■ | ■ | ■ |
| సామలు | ■ | ■ | ■ |
| రాజ్మా/కొంటిమల్ల | ■ | ■ | ■ |
| కందులు | ■ | ■ | ■ |
| మినప | ■ | ■ | ■ |
| అలసందెలు | ■ | ■ | ■ |
| మిరప | ■ | ■ | |
| పెసలు | | ■ | ■ |
| బొబ్బర్లు | | ■ | ■ |
| పెద్దచిక్కుడుకాయ | ■ | | |
| ఉలవ | ■ | | |
| అలుసులు | ■ | | |
| అల్లం | ■ | | |
| టమాటా | ■ | | |
| చిక్కుళ్ళు | | ■ | |
| పొగాకు | | ■ | |
| మొక్కజొన్న | | | ■ |

పండిస్తారు. కొర్ర గంటెలు, గుమ్మడి, మొక్కజొన్నలను కలిపి సాగుచేస్తారు. అలాగే చిక్కుళ్ళు, రాజ్మాలు మరో మిశ్రమంగా సాగవుతాయి. పోడు సాగుకు ఎంపిక చేసుకున్న ప్రదేశం దట్టంగా చెట్లు, పొదలు, అక్కడక్కడ రాళ్ళూ-రప్పలతో ఉంటుంది. చెట్టులు, పొదల్ని నరికి ఎండనిచ్చి నిప్పు పెడతారు. మే నెలలో పోడు భూమిని సిద్ధం చేస్తారు. తరువాత నేలని దున్ని విత్తనాలు నాటుతారు. చేత్తో దూరంగా విసురుతూ నాట్లు వేస్తారు. కలుపుతీత నిరంతరం సాగుతుంది. పోడుభూముల్లో వేసే పంటలు మూడు నాలుగు నెలల్లో కోతకొస్తాయి. వానాకాలంలో భూసారం కొట్టుకుపోకుండా పోడుభూమి దిగువున రాళ్ళతో కట్టలు కడతారు. దీంతోపాటు పొదలను కూడా నాటతారు.

వరి కోసం పొలాన్ని అనేకసార్లు దున్నుతారు. మొక్కలు కొంత ఎదిగిన తరతువాత వాటిని నీరు బాగా ఉన్న మరో పొలంలో వరుసలుగా నాట్లు వేస్తారు. మెట్ట, మాగాణి నేలలను కూడా చదును చేసి, దాన్ని గడ్డిధాన్యాలు పప్పులు, కూరగాయలు వివిధ కాలాల్లో సాగు చేస్తారు. గుమ్మడి, రకరకాల చిక్కుళ్ళు, పసుపు, అల్లం, చిలగడదుంప, బంగాళాదుంప, కంద, పెండలం, చేమ వంటి వివిధ రకాల దుంపలను వ్యవసాయ భూముల్లోను, ఇంటి పెరళ్ళలోనూ సాగు చేస్తారు. గతంలో కుటుంబమంతా పొలం పనులకు వెళ్ళేది. కాని ఇప్పుడు కొందరు బయటి



**పట్టిక 9 : కొన్ని ప్రధాన పంటల కాలపట్టిక**

| పంట | సీజన్, వివరాలు |
|---|---|
| వరి | జూన్/జూలైలో నాటి నవంబర్/డిసెంబర్‌లో కోస్తారు. నీరు ఉంటే రెండో పంట జనవరి నుంచి ఏప్రిల్/మే వరకు సాగవుతుంది. |
| చోళ్ళు/రాగులు | ఆగస్టులో నాటి అక్టోబర్‌లో కోస్తారు. నీటివసతి ఉంటే రెండో పంట అక్టోబర్‌లో వేసి డిసెంబర్/జనవరిలో కోస్తారు. |
| సామలు | నాట్లు జూన్/జూలై, కోతలు సెప్టెబర్/అక్టోబర్ నీరు ఉంటే రెండో పంట అక్టోబర్ నుంచి డిసెంబర్/జనవరి. |
| కొర్రలు | నాట్లు జూన్/జూలై, కోతలు సెప్టెంబర్/అక్టోబర్ రెండో పంట అక్టోబర్‌లో నాట్లు, డిసెంబర్/జనవరిలో |
| జొన్న | నాట్లు జూన్/జూలై, కోతలు సెప్టెంబర్/అక్టోబర్ రెండో పంట అక్టోబర్ – డిసెంబర్/జనవరి |
| గంటెలు | జూన్‌లో నాట్లు, ఆగస్టులో కోతలు. |
| మొక్కజొన్న | జూన్‌లో నాట్లు, ఆగస్టు/సెప్టెంబర్‌లో కోతలు. |
| చిక్కుళ్ళు | ఏడాదిలో మూడుపంటలు – జూన్, ఆగస్టు, డిసెంబర్/జనవరి |
| అలుసులు | ఆగస్టులో విత్తి డిసెంబర్/జనవరిలో కోతలు |
| పెద్దచిక్కుళ్ళు | నవంబర్ – ఫిబ్రవరి. |
| బొబ్బర్లు | జూలై/ఆగస్టులో నాట్లు, నవంబర్/డిసెంబర్‌లో కోతలు |
| రాజ్‌మా/కొంటిమల్ల | సెప్టెంబర్/అక్టోబర్‌లో విత్తి నవంబర్/డిసెంబర్‌లో కోస్తారు. |
| ఉలవలు | జూన్/జూలైలో నాట్లు, నవంబర్/డిసెంబర్‌లో కోతలు మళ్ళీ ఆగస్టు/సెప్టెంబర్‌లో నాట్లు, డిసెంబర్/జనవరిలోకోతలు |
| కందులు | జూన్/జూలైలో నాట్లు డిసెంబర్/జనవరలో కోతలు. |
| మినుములు | ఆగస్టు – డిసెంబర్ |
| బఠాణీ | అక్టోబర్ నుంచి జనవరి వరకు |
| చిలగడదుంప | నవంబర్/డిసెంబర్‌లో వేసి మార్చిలో తవ్వుతారు. |
| కంద | నవంబర్/డిసెంబర్‌లో వేసి మార్చిలో తవ్వుతారు. |
| మిర్చి | జూలైలో పంట వేసి డిసెంబర్‌లో కోస్తారు. |
| అల్లం | జూలైలో నాటి నవంబర్/డిసెంబర్‌లో తవ్వుతారు. |

పనులకు, కొందరు చదువులకు వెళుతున్నారు. నేలదున్నడం కూడా ఇంతకుముందు ఎద్దులతో చేసేవారు కాగా ఇప్పుడు




ట్రాక్టర్లు వాడుతున్నారు.

ఏడాదిలో ఎన్ని పంటలు పండించాలనేది ప్రధానంగా నీటి లభ్యతపై ఆధారపడి ఉంటుంది. బీస్‌పురంతో పోలిస్తే కరకవలస, రాళ్ళవలస గ్రామాలలో సమృద్ధిగా నీటివసతి ఉన్న సారవంతమైన లోయలో ఉన్నాయి. అందుకే ఇక్కడ ఏడాది పొడవునా పంటలు పండిస్తే బీస్‌పురంలో మాత్రం వానాకాలంలోనే పండిస్తారు. చెక్‌డ్యామ్‌ల ద్వారా వాననీటిని ఒడిసిపట్టి కాల్వల ద్వారా పొలాలలకు మళ్ళిస్తారు. వాగుల నుంచి కూడా నీటిని తీసుకుంటారు. వానాకాలంలో పొలాల్లో నిలిచిపోయే అదనపు నీటిని ప్రత్యేకంగా తవ్విన కాల్వల ద్వారా వాగుల్లోకి మళ్ళిస్తారు. (పటిట&ం 9 : కొన్ని ప్రధాన పంటల కాలపట్టిక).

వరి కోతకు 9–10 మంది కావాలి. కొడవలలో వరిమొక్కలు కోసం కలట్టలు కట్టి పొలంలోనే ఆరబెడతారు.

గడ్డిధాన్యాల విషయానికొస్తే కంకులు కోసి కుప్పగా వేసి ఆరనిస్తారు. పప్పు పంటలకు మొత్తం మొక్కను పీకి ఎండనిస్తారు. ఇలా ఎండబెట్టే ప్రాంతాన్ని చదును చేసి ఆవుపేడతో అలుకుతారు. వరికట్టల్ని ఎద్దులతో తొక్కిస్తే మొక్క నుంచి గింజలు వేరవుతాయి. దీన్ని తూర్పారబట్టి చెత్తా చెదారం తొలగించి గింజల్ని సంచుల్లో నింపుతారు. ఎండుగడ్డిని పశువుల మేతగా, ఊకను కోళ్ళు పశువుల మేతగా వాడతారు. చోళ్ళు, రాగుల కంకుల్ని ఆరబెట్టిన చోట (కళ్ళం) పశువులతో తొక్కించి, కర్రలతో కొట్టి గింజలను వేరు చేస్తారు. కొర్రలు, గంటెలు, జొన్నలకైతే కంకుల్ని చాపలపై పరిచి ఒట్టి కాళ్ళతో తొక్కుతారు. తరువాత ధాన్యాన్ని ఎండబెట్టి నిల్వచేసుకుంటారు. పప్పుల్ని కర్రలతో దంచి మొక్కనుంచి గింజని వేరు చేస్తారు.











పంటలకు కోతులు, ఎలుగులు, ఎలుకలు, ఉడతలు, అడవిపందులు, కుందేళ్ళ వంటి అడవిజంతువులు నుంచి, కీటకాల నుంచి నెమళ్ళు, మైనాలు, పిచ్చుకల వంటి పక్షుల నుంచి ముప్పు ఎదురవుతుంది. ఇళ్ళల్లో పెంచే పాడిపశువులు, మేకలు కూడా పొలాల్లో ప్రవేశించి పాడు చేస్తుంటాయి.

పంటల్ని కాపాడుకోవడానికే గ్రామస్తులు చాలావరకు సమయాన్ని వెచ్చిస్తారు. జంతువుల్ని, పక్షుల్ని బెదరగొట్టడానికి కంచెలు, దిష్టిబొమ్మలు, డప్పులు కొట్టడం వంటి చర్యలు తీసుకుంటారు. 10 నుంచి 30 శాతం పంట నష్టసాధారణం.

పండించిన పంటల్లో అధిక భాగాన్ని సొంత ఉపయోగానికి, తదుపరి పంటకు విత్తనంగా ఉంచుకుంటారు. ముఖ్యంగా వరి, చోళ్ళు, రాగులు, సామలు, కొర్రలను పెద్ద మొత్తలో ఆహారావసరాలకు దాచుకుంటారు. ఆదివాసీల ఆహారంలో ఇవి ముఖ్యమైన భాగం. మొక్కజొన్న, పెసలు, కందులు, ఉలవలు, మినుములు, రాజ్‌మాలు కూడా వారి రోజువారీ ఆహారవసరాలను తీరుస్తాయి. మొత్తం పంటలో కొంత శాతాన్ని పొలం, కుటుంబసభ్యుల సంఖ్యను బట్టి వచ్చే సీజనుకు విత్తనం కోసం పక్కన పెడతారు.

కందులు, అలసందలు, పెద్దచిక్కుళ్ళు, మినుములు, పెసలు, అల్లం, మిర్చి, టమాట, అలసులు, బొబ్బర్ల పంటల్లో కొంత భాగాన్ని ఆదాయం కోసం సంతలో (చాలావరకు సుంకరమెట్ట, దముకు సంతల్లో) వ్యాపారులకు అమ్ముతారు. బాగా అమ్మే పంట కందులు. అప్పుడప్పుడు సామలు, రాజ్మా, చిక్కుళ్ళు, జొన్నలను కూడా స్థానిక సంస్థల్లో వ్యాపారులకు అమ్ముతారు. వరిని మాత్రం ఒక్క నిమ్మల్‌పాడు గ్రామస్తులే అమ్ముతున్నారు. కందులు, రాజ్‌మాలను కిలో రు 40కి, అల్లం,



అమ్మకం కోసం వ్యవసాయోత్పత్తులను సంతకు తరలించడం

టమాటాలను కిలో రు 12క, అలుసులను రు 20కి, పెసలు, మినుములు కిలో రు 15కి, వరి ధాన్యంకి రు 20-రు 30కి అమ్ముతున్నారు.[5] (ఇంటర్వ్యూలో పాల్గొన్నవారు సుమారుగా చెప్పిన ధరలు ఇవి).

ఇలా అమ్మనది, విత్తనాకలు దాచిందిపోను మిగిలిన పంట ఈ కుటుంబాలకు ఒక రకమైన ఆహారభద్రత కల్పిస్తుంది. అదేలేకపోతే వీళ్ళు బహిరంగ మార్కెట్‌లో ఈ ఉత్పత్తులను కొనాల్సి వస్తుంది. ఈ ఆహారభద్రత కారణంగానే గతం వారితో పోలిస్తే బియ్యం, తృణధాన్యాలు, పప్పులు, కూరగాయల వంటి నిత్యావసర వస్తువుల కోసం ఈ గ్రామాలవారు ప్రజాపంపిణీవ్యవస్థ(పిడిఎస్)పై, ఆధారపడటం తక్కువ. చోళ్ళు, రాగులు,సామలు, కొర్రలు, గంటెలు వంటి గడ్డి ధాన్యాలు కుటుంబసభ్యుల సంఖ్యను బట్టి కుటుంబ ఆహార అవసరాలను 4 నుంచి 12 నెలలపాటు తీరుస్తున్నాయి. వివిధ రకాల పప్పులు - పెసలు, ఉలవలు, కందులు, మినుములు - 3 -5 నెలలపాటు కుంటుంబాల అవసరాలు తీరుస్తాయి. సమ్మల్‌పాడు గ్రామంలో పండే వరి 7 - 12 నెలల పాటు కుటుంబాలకు సరిపోతుంది. బీస్‌పురంలో 4 - 8 నెలలపాటు కుటుంబాలు తాము పండించిన వరితోనే సరిపెట్టుకుంటారు. ఏవిధంగా చూసినా వివిధ రకాల గడ్డిధాన్యాలు, పప్పులు, వరి, కూరగాయలు ఏడాదిలో చాలా నెలలు కుటుంబాల ఆహార అవసరాలను తీరుస్తాయి. ఆదివాసీలు సాధారణంగా రెండుసార్లు భోజనం చేస్తారు. రాగి అంబలి వారి ఆహారంలో ప్రధాన భాగం.

వ్యవసాయంలో దున్నడానికి, కలుపు, కోతలు, పచ్చిరొట్ట, ఎరువులు, పురుగుమందులు, దున్నే పశువులకు అద్దె, కొన్నిసార్లు విత్తనాల కొనుగోలుకు డబ్బు ఖర్చు పెడతారు. చాలావరకు పొలం పనులు కుటుంబ సభ్యులే చేసుకుంటారు. కూలికి ఎవరినైనా తెస్తే రోజుకు రు 50 చెల్లించాలి. అంతకుముందు ఏడాది రు 30 ఉన్న కూలి ధరలు పెరగడం వల్ల, కాఫీతోటల్లో కూలిరేట్లు పెంచడం వల్ల రు 50కి పెరిగింది. ఇరుగుపొరుగు గ్రామాల వాళ్ళే కూలికి వస్తారు. విత్తనాలను వ్యవవసాయశాఖ నుంచో, అటవిశాఖ లేదా ఐటిడిఏ నుంచో లేక ఇతర గ్రామాల వారి నుంచో కొంటారు. ఎరువులను వ్యవసాయశాఖ కార్యాలయం నుంచి లేదా దముకు, అనంతగిరిలోని సుంకర్‌మెట్టలోని వ్యాపారుల నుంచి కొంటారు. ఇవి డిఏపి(డై అమోనియం ఫాస్పేట్) లేదా యూరియా అయి ఉంటాయి. మలేరియా నివారణ మందుల్లాగే పురుగు మందుల్ని కూడా స్థానిక సంతల్లో వ్యాపారుల నుంచి, ఒకోసారి ఎస్.కోటలో కొంటారు. అయితే పురుగుమందుల వాడకం చాలా పరిమితం. వ్యవసాయం ఖర్చు సాధారణంగా రు 1,000 - రు 5,000 వరకు ఉంటుంది. (ఒక రైతు మాత్రం కూలీలకు, పశువుల పేడ, పచ్చిరొట్ట కు రు 11,250 ఖర్చు చేశాడు). నిమ్మల్‌పాడులో కూడా ఖర్చులు దాదాపు ఇంతే (ఒక సంఘటనలో ప్రధానంగా పశువుల పేడ కోసం రు 20, 820 ఖర్చు పెట్టారు). పశువులు లేనివాళ్ళు పశువుల పేడను కొనాల్సి వస్తుంది. కానీ మొత్తం మీద వ్యవసాయం ఖర్చులు తక్కువే.



బీన్‌పురంలో కాఫీతోట

[5] These are approximate estimates as provided by the interviewees.

## కాఫీ సాగు

ఇంటర్వ్యూలో పాల్గొన్న వాళ్ళ కథనం ప్రకారం కాఫీబోర్డు, ఐటిడిఏలు బీస్‌పురంలో కాఫీసాగును ప్రవేశపెట్టాయి. వారు తాము కాఫీని 1982 నుంచి సాగు చేస్తున్నట్లు చెప్పగా మిగతావాళ్ళు తాము 1980ల నుంచీ, 1990ల నుంచి, ఇటీవలే 2008 నుంచి రకరకాలుగా చెప్పారు. మేము మాట్లాడిన వాళ్ళంతా ఆదాయాన్ని పెంచుకోవడం కోసమే కాఫీసాగును చేపట్టినట్టు చెప్పారు. మొదట్లో ఐటిడిఏ, కాఫీబోర్డులు కాఫీమొక్కల్ని సరఫరా చేసేవి. వీరిలో కొందరు తదుపరి సీజన్‌లో తామే కొనుగోలు చేసుకోగా మిగిలిన వాళ్ళు కాఫీబోర్డు, ఐటిడిఏ, నాంది ఫౌండేషన్ల నర్సరీల నుంచి మొక్కల్ని సంపాదించారు. ఇంటర్వ్యూలో పాల్గొన్నవారికి సంబంధించి కాఫీ సాగయ్యే భూమి 3 - 5 ఎకరాలు ఉంటుంది. (పట్టిక 10 : బీస్‌పురంలో కాఫీసాగు క్రింద ఉన్న భూమి).

కాఫీ తోటలకు చీడపీడలు, అడవిజంతువుల, పక్షుల నుంచి రక్షణ అవసరం. బీస్‌పురంలో కాఫీతోటలు ఆకుముడత తెగులుకు గురయ్యాయి. నెమళ్ళు, అడవికోతులు కాఫీపళ్ళను తినేశాయి. అడవిపందులు కాఫీపంటలను ధ్వంసం చేశాయి. ఈ అడవి జంతువులు, పక్షుల నుంచి పంటను కాపాడుకోవడానికి గ్రామస్తులు చాలా సమయం వెచ్చిస్తున్నారు. తెగులుకు గురై ఎండిపోయిన మొక్కల్ని వెంటనే పీకేసి కొత్త మొక్కలు నాటుతారు. తెగుళ్ళ నివారణకు బిఒడి501 అనే కీటకనాశనిని వాడినట్లు ఒక గ్రామస్తుడు చెప్పాడు. పంట నష్టం 10 నుంచి 40 శాతం వరకు ఉంటుంది.

సాధారణంగా కాఫీతోటల్లో కుటుంబసభ్యులంతా పని చేస్తారు. కలుపుతీత, సెంటరింగ్, కాఫీపొదల్ని కత్తిరించడం, ఎండిపోయిన కొమ్మల్ని తుంచేయడం, కాఫీగింజల్ని కోసి ఆరబెట్టడం కాఫీ సాగులో ముఖ్యమైన పనులు. కుటుంబసభ్యులతోపాటు బయటి కూలీల్ని కూడా తీసుకుంటారు. తమలో తాము మాట్లాడుకుని గ్రామస్తులు రోజు కూలిని రు 50గా నిర్ణయించారు.

తెగుళ్ళ నివారణకు బిఒడి 501 అనే పురుగుమందును వాడుతున్నారు. దీన్ని వివిధ మార్గాలనుంచి సేకరిస్తున్నట్లు రైతులు చెప్పారు. కొందరు ఐటిడిఏ పాడేరు నుంచి, మరి కొందరు నాంది ఫౌండేషన్ నుంచి కొంటున్నారు. కొందరకి ఐటిడిఏ, నాందిలు ఈ పురుగుమందును ఉచితంగా సరఫరా చేస్తున్నాయి. యూరియాను పదికిలోలు రు 2000 పెట్టి (కిలో రు 200) కొంటున్నారు. ఐటిడిఏ ఏడాదికి ఒకసారి 50

**పట్టిక 10 : బీస్‌పురంలో కాఫీసాగు క్రింద ఉన్న భూమి**

| కుటుంబాల సంఖ్య | వీస్తీర్ణం ఎకరాలలో |
|---|---|
| 1 | 5 |
| 2 | 4 |
| 3 | 5 |
| 4 | 6 |
| 5 | 4 |
| 6 | 5 |
| 7 | 4 |
| 8 | 6 |
| 9 | 5 |
| 10 | 5 |
| 11 | 4 |
| 12 | 3 |
| 13 | 6 |
| 14 | 5 |
| 15 | 4 |
| 16 | 4 |
| 17 | 4 |
| 18 | 4 |
| 19 | 5 |
| 20 | 5 |


ఎండబెట్టిన కాఫీ గింజలు

కిలోల పశువుల పేడను సరఫరా చేస్తున్నట్లు ఒక రైతు చెప్పాడు. ఇతర గ్రామస్తుల నుంచి పశువుల పేడను రైతులు కొంటారు. కాఫీసాగులో ప్రధానమైనవి కూలి ఖర్చులే. పంటను అమ్మడానికి కూడా స్వల్పంగా ఖర్చవుతుంది. రవాణాకు కొంత ఖర్చు చేయాల్సి ఉంటుందని కొందరు రైతులు చెప్పారు.

నవంబర్/డిసెంబర్‌లో కాఫీపంట చేతికొస్తుంది. ఎన్జీవో నాంది ఆధ్వర్యంలోని సహకారసంఘంలో సభ్యులైన రైతులైతే ఎన్జీవోకు, లేకపోతే బయట రైతులు తమ పంటను అమ్ముతారు. (పట్టిక 11: బీస్‌పురంలో కాఫీ దిగుబడి, అమ్మకం).

గ్రామానికి ఐటిడిఎ ఒక పెద్ద పల్పర్ యంత్రాన్ని అందజేసింది. గ్రామస్తులు దీన్నే వాడేవాళ్ళు. అయితే ఇటీవల సంవత్సరాల్లో కుటుంబాలు సొంతంగా రు 600 ధర ఉండే చిన్న పల్పర్లను ఐటిడిఎ నుంచి కొనుగోలు చేశాయి. కాఫీ గింజలు ఆరబెట్టుకునే ప్రదేశాన్ని కూడా ఐటిడిఎ సమకూర్చింది. పండించిన కాఫీల్లో చాలా భాగాన్ని అమ్మేసినా కొద్ది మొత్తాన్ని సొంత వినియోగానికై దాచుకున్నట్లు ఇంటర్వ్యూలో పాల్గొన్నవాళ్ళ చెప్పారు. ఇంటర్వ్యూలో ఎవరూ చెప్పకపోయినా కొందరు ఆడవాళ్ళు ప్యాకెట్లలో కాఫీని రోడ్ల పక్కన టూరిస్టులకు అమ్మడం కనిపిస్తుంది.

కాఫీతోటల్లో పెంచే నీడ చెట్లలో నార మామిడి, ఉసిరి, అగిసు, ఏగిశ, పనస, సీతాఫలం, టేకు, కుంకుమ, దిరిసినాము, ఫరాన, నేరేడు, మామిడి, గన్నేరు చెట్లు ఉంటాయి. మిరియం మొక్కల్ని కూడా అంతర పంటలుగా సాగు చేసి అదనపు ఆదాయం పొందుతారు. మిరియాన్ని కిలో రు 160 చొప్పున (ఒక కిలో నుంచి 30 కిలోల వరకు) అమ్ముతారు.

**పట్టిక 11 : బీస్‌పురంలో కాఫీ దిగుబడి, అమ్మకం**

| కుటుంబాల సంఖ్య | అమ్మిన మొత్తం (కిలోలు) | ఆదాయం (రూలలో) | ఖర్చు (రూలలో) |
|---|---|---|---|
| 1 | 350 | 42,000 | 15,000 |
| 2 | 240 | 28,000 | 8,500 |
| 3 | 225 | 27,000 | 12,000 |
| 4 | 450 | 54,000 | 14,000 |
| 5 | 200 | 24,000 | 8,000 |
| 6 | 275 | 33,000 | 13,000 |
| 7 | 300 | 36,000 | 10,000 |
| 8 | 348 | 41,760 | 9,500 |
| 9 | 320 | 38,400 | 12,000 |
| 10 | 330 | 39,600 | 10,500 |
| 11 | 280 | 33,600 | 12,500 |
| 12 | 165 | 19,800 | 5,500 |
| 13 | 450 | 54,000 | 16,000 |
| 14 | 210 | 25,200 | 8,000 |
| 15 | 252 | 30,240 | 9,400 |
| 16 | 315 | 37,800 | 12,300 |
| 17 | 140 | 16,800 | 4,500 |
| 18 | 208 | 24,960 | 7,500 |

## అడవి ఆధారం

ఆహారం, వంటచెరకు, కలప, కలపేతర అటవీ ఉత్పత్తులకు ఆదివాసులు అడవి మీదే ఆధారపడతారు. ఆడవాళ్ళ, మగవాళ్ళు సేకరించి వంటచెరకును ఇంటి అవసరాలకే వాడతారు తప్ప అమ్మరు. ఒక్కో చెట్టు కలపను ఒక్కో అవసరానికి వాడతారు. ఇంటి నిర్మాణానికి (గుమ్మం, నిట్టాడి గుంజలు), పశువుల పాకలకు, ఆనగళ్ళకు, బల్లలు, మంచాలవంటి ఇంటి సామాన్లకు, కంచె నిర్మాణం, పారలు, గొడ్డళ్ళు, కత్తులు, బల్లేలకు పిడులు, కర్రలకు, వంటచెరకు వేర్వేరు చెట్ల కలప వాడతారు. (పట్టిక 12 : కలపగా చెట్లు). ఇళ్ళకప్పులకు తాటిఆకు, దబ్బగడ్డి, పాలగడ్డి, కోపెరిగడ్డి, బొంతగడ్డి లాంటి వాటిని వాడతారు. అడ్డాకు తీగలను తాళ్ళు పేనడానికి, ఇళ్ళ నిర్మాణ సమయంలో కొలతలకు వాడతారు.

అడవి ప్రధాన ఆహారవనరు కూడా ముఖ్యంగా పనుల్లేని నెలల్లో, ప్రధానంగా ఆడవాళ్ళు, మగవాళ్ళు ఆహారాన్ని సేకరిస్తారు. కొన్నిసార్లు పిల్లలు కూడా పాల్గొంటారు. అనేకరకాల దుంపలు, గుమ్మడిపండు, ఆకులు, పూలు, ఇతరకాయలు, ఆకుకూరలు, పళ్ళు, పప్పులను అడవి నుంచి సేకరించి ఆహారంగా ఉపయోగిస్తామని మేము మాట్లాడిన వాళ్ళ చెప్పారు. తేనెను కూడా అడవి నుంచి సేకరించి వినియోగిస్తారు. వారు పేర్కొన్న దుంపల్లో చిలగడదుంప, ఈతదుంప, బంగాళదుంప, కంద, పెండలం, నాగడిదుంప, అడ్డెంగిదుంప, పిండిదుంప, కొండదుంప, తెగడుదుంప, బత్రిదుంప, తియ్యనరిదుంప, చేదుదుంప,

తరగాయి(వైముదుదుపం), నిల్లుదుపంలు, మోదుగదుంప, వాదేరుదుంప, కుమ్మలు, ఐదురుదుంప, కొలకాసియాలు ఉన్నాయి. అలాగు ఆకుకూరల్లో బవీనియా మొక్క, చామకూర, దూదికూర, కొంకొడికూర, బోదంతుకూర, సారుకూర, మండికూర, బొమ్మతెంటెం కూర, ముల్లుకూర, గడ్డసారికూర, తాగలు ఉన్నాయి. అడవి పుట్టకొక్కులు, మొదురు చిగుళ్ళు కూడా వారి ఆహారంలో భాగమే. అడ్డగింజలు, నల్లజీడి, కరక్కాయలు ఈ గిరిజనులు బాగా వాడే గింజలు. అడ్డగింజలను బలమిచ్చేవిగా భావించి అనేక వంటకల్లో ఉపయోగిస్తారు. మామిడి, బొప్పాయి, సీతాఫలం, పనస, ఉసిరికాయల్ని విడిగా తినడంతోపాటు కూరల్లో కూడా వాడతారు. అనేకరకాలైన మొక్కలు, బెరడు, గింజ, ఆకు, పండు, విత్తనం వంటి వాటి భాగాలు ఔషధగుణాలు కలవిగా భావించి జబ్బులు, గాయాలు తగ్గడానికి, ఆహారంగానూ వాడతారు.

పక్షుల వలలు, ఉచ్చులు, ఈటెల వంటి సాధనాలలో పక్షుల్ని, జంతువుల్ని ప్రధానంగా ఇటుకల పండగ సమయంలో వేటాడతారు. ఈ పండగ సమయంలో వేటాడే జంతువుల్లో అడవిపంది, కుందేలు, అడవిగొర్రె, జింక మొదలైనవి ఉంటాయి. ఏడాదిపొడవునా వివిధ పక్షుల్ని మాంసం కోసం వేటాడతారు. వాగుల్లో దొరికే పీతలు, చేపలు, ఈత చెట్టు ముప్వల్లో దొరికే ఈతపురుగులు ఆదివాసిల ఆహారంలో ముఖ్యభాగమే కాక వారికి మాంసకృత్తులు అందించే ప్రధానవనరు.

సంప్రదాయ మూలికావైద్యులు ఔషధమొక్కల్ని సేకరించి అనేక వ్యాధులకు, దెబ్బలకు, చివరికి విరిగిన ఎముకులకు కూడా ఉపయోగిస్తారు. ఔషధగుణాలున్నట్లు భావించే మొక్కలు, ఆకుల్ని ఆహారంలో భాగంగాను, చిట్కా వైద్యాల్లోను వాడతారు. ఇటువంటి మొక్కలు చాలా వున్నాయి. ఇవన్నీ ఏదో ఒక రూపంలో వారి ఆహారంలో భాగంగా ఉంటాయి.


అడవుల్లో వంటచెరకు సేకరణ


కాఫీతోటల్లో అంతరపంటగా మిరియం

## కలపేతర ఉత్పత్తులు ఒక ముఖ్యమైన ఆదాయవనరు

గతంలో కుటుంబాలకు చెట్లపై సంప్రదాయక హక్కులు ఉన్నవి. కలపేతర అటవీఉత్పత్తుల(ఎన్‌టిఎఫ్‌పి) సేకరణకు కుటుంబాలకు కుటుంబాలే వలస పోయాయి. ఈనాడు అడవులలో వారు ప్రవేశించడంపై ఆంక్షలు ఉన్నాయి. అటవీశాఖ దయాదాక్షిణ్యాల మీద వారు ఆధారపడాలి. అయితే ఇక్కడ కలపేతర అటవీఉత్పత్తులు వారి ఆదాయమార్గాల్లో ఒకటిగా ఇప్పటికే కొనసాగుతోంది. వివిధ సీజన్లలో ప్రధానంగా కుటుంబంలోని పెద్దవాళ్ళు వివిధ రకాల అటవీ ఉత్పత్తులను సేకరిస్తారు (పట్టిక 13: కలపేతర అటవీఉత్పత్తుల సేకరణ కాలపట్టిక). కొన్ని ఉత్పత్తులను ఇంట్లో వాడుకుని/అమ్మకానికి సేకరిస్తారు, మిగతావాటిని పూర్తిగా ఆదాయం కోసమే సేకరిస్తారు. బాగా విస్తృతంగా వీరు సేకరించే ఉత్పత్తుల్లో అడ్డాకులు, కొండ చీపురుగడ్డి, ఉసిరి

పట్టిక 12 : కలపగా చెట్ల వినియోగం

| చెట్లు/వినియోగం | ఇంటినిర్మాణం | | | | నాగలి | బల్ల | కంచె | మంచాలు | వేటబల్లేలు | పశువుల పాకలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | గుంజలు | వాకిలి | దర్వాజాలు | నిట్టాడి | | | | | | |
| కరక్కాయ | ■ | | | | ■ | | | | | |
| నేరేడు | ■ | | | ■ | ■ | | | | | |
| కరకుచెట్టు | | | | ■ | | | | | | |
| టేకు | | | | | ■ | ■ | | ■ | | |
| మామిడి | ■ | | | | | | | | | |
| పరాణ | ■ | | | | | | | | | ■ |
| ఏగిశ | | | ■ | | ■ | | ■ | ■ | | |
| అవిసె | ■ | | | | ■ | | | | ■ | |
| గన్నేరు | ■ | | | | ■ | ■ | | | ■ | |
| తంగేడు | | | | ■ | ■ | ■ | | | ■ | |
| పనస | | | | ■ | ■ | ■ | | | ■ | |
| గండ్ర | | ■ | | | | | | | | |
| తుంచిక తీగ | | | | | ■ | | | | | |
| బిళ్ళకర్ర | | | | | ■ | ■ | | | | |
| అర్జున | ■ | | ■ | | | ■ | | | | |
| ఎరుగుడు | ■ | | | | | | | ■ | | |
| దిరిసినమా | | | | | | | | | ■ | |
| కానుగ | | | | | ■ | ■ | | | | |
| కంజెల | | | | | | ■ | | | | |
| గాజార | ■ | | | | | | | | | |
| గాలిచెట్టు | | | | | | ■ | | | | |
| కుచేలచెట్టు | | | | | | | | | ■ | |
| వెదురు | | | | ■ | ■ | ■ | | | | |
| సంపంగ | ■ | | | | | | | | | |
| నల్లమద్ద | | | ■ | | | | | | | |
| పెద్దబుసిచెట్టు | | | ■ | | | | | | | |
| నగర | | | | ■ | ■ | ■ | | | | |

ముఖ్యమైనవి.

ఈ ఉత్పత్తుల్ని విడిగా వ్యాపారులకు లేదా జిసిసికి అమ్ముతారు. దళారీలు, చిల్లర వ్యాపారుల దోపిడీనుంచి ఆదివాసుల్ని కాపాడేందుకు జిసిసి 1956లో ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు ప్రాంతాలు చిన్నతరహా అటవీఉత్పత్తుల(వ్యాపార నియంత్రణ) నిబంధన, 1979 క్రింద ప్రభుత్వం తరఫున ఆదివాసుల నుంచి కలపేతర అటవీఉత్పత్తుల సేకరణకు జిసిసి నియమితమైంది.

జిసిసి అటవీశాఖ నుంచి భూమిని కౌలుకు తీసుకుని కలపేతర అటవీఉత్పత్తులు సేకరించుకునే హక్కుల కోసం కొంత మొత్తం చెల్లిస్తుంది. గిరిజనులే ప్రధాన సేకరణదారులుగా ఉంటారు. సేకరించే వస్తువును బట్టి జిసిసి ప్రాంతీయ డివిజనల్ మేనేజర్ లేదా మేనేజింగ్ డైరెక్టర్ ప్రతి ఉత్పత్తి సేకరణ ధరను నిర్ణయిస్తారు. జీతాలు, సిబ్బంది ఖర్చులు, ఇతరత్రా నిర్వహణ ఖర్చుల్ని రాష్ట్రప్రభుత్వం భరిస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని ఆదివాసిల నుంచి నిర్దేశించిన జాబితాలోని కలపేతర అటవీఉత్పత్తుల సేకరణ, మార్కెటింగ్‌పై ఈనాడు జిసిసిదే గుత్తాధిపత్యం. రాష్ట్రంలో 32వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నివసించే దాదాపు 40లక్షల మంది గిరిజనులకు జిసిసి సేవలనందిస్తోంది. జిసిసి గిరిజనుల నుంచి

అటవీఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులను సేకరించడంతోపాటు నిత్యావసరాల డిపోలు అనే చౌకధరల దుకాణాల ద్వారా వారికి అవసరమైన నిత్యావసర వస్తువులను సరఫరా చేస్తోంది. ఆదివాసుల నుంచి జిసిసి సేకరించే కలపేతర అటవీఉత్పత్తులలో ఔషధమొక్కలు, అడ్డాకు, తేనే, నూనెగింజలు(ఆముదం, అలుసు, నువ్వులు, కానుగ), ఉసిరి(పచ్చివి, ఎండువి) జిగురు (కారయజిగురు, సాలబంక, కొండగోగుబంక), కొడ చీపురుగడ్డి, కరక్కాయ, గింజలు (చిల్లగింజ, అడ్డగింజ, నల్లజీడి, కుంకుడు), చింతపండు, శీకాయ, తేనెమైనం, నర్రమామిడి బెరడు, తంగేడు బెండు వంటి వివిధ రకాలు ఉంటాయి. దాదాపు 300 సంతల్లోని కేంద్రాల్లో జిసిసి వీటిని సేకరిస్తుంది. వేర్వేరు చోట్ల వారంలోని వేర్వేరు రోజుల్లో సంతలు జరుగుతాయి. ఉదాహరణకు సుంకరమెట్ట సంత ఆదివారాల్లో, దముకు సంత బుధవారాల్లో జరుగుతుంది. మేము మాట్లాడిన గ్రామస్తులు తమ వస్తువుల్ని ఇక్కడే అమ్ముతారు.

ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆదివాసులు అడ్డాకులు, కొండచీపురుగడ్డి, నర్రమామిడి బెరడు, ఉసిరి, కరక్కాయ, నల్లజీడి, అడ్డగింజలు, తేనెను జిసిసికి, గ్రామాలకు వచ్చే లేదా సంతలో ఉండే వ్యాపారులకు విక్రయిస్తున్నారు. శీకాయ,



కలపేతర అటవీఉత్పత్తుల్లో అడ్డాకులు ఒకటి

అడ్డనారను కూడా వీరు సేకరిస్తారు గాని సొంత వినియోగానికే ఉంచుకుంటారు. ఇవిగాక ఒక గ్రామస్తుడు పంపన్నచెక్కను, మరొకరు పాతాళగరిడి వేరును, అతుకను, మరొకరు కస్తూరి, వసకొమ్ములను సేకరిస్తున్నారు. వీరంతా బీస్‌పురం గ్రామస్తులే. మేము సేకరించిన వివరాలను బట్టి చూస్తే బీస్‌పురంలో మా ఇంటర్వ్యూలో పాల్గొన్నవారు తమ వస్తువులను జిసిసికి అమ్ముతుండగా నిమ్మల్‌పాడులోని వారు తమ సరుకుల్లో చాలా భాగాన్ని వ్యాపారులకే అమ్ముతున్నారు. దీనికి ప్రధానకారణం ఏమిటంటే రోడ్డు పక్కన మంచి రహదారి సౌకర్యం ఉన్న

**పట్టిక 13 : కలపేతర అటవీ ఉత్పత్తుల సేకరణ కాలపట్టిక**

| ఉత్పత్తి | జనవరి | ఫిబ్రవరి | మార్చి | ఏప్రిల్ | మే | జూన్ | జూలై | ఆగస్టు | సెప్టెంబరు | అక్టోబరు | నవంబరు | డిసెంబరు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అడ్డాకులు | | | ■ | ■ | ■ | ■ | ■ | | | | | |
| కొండచీపురుగడ్డి | ■ | ■ | ■ | ■ | ■ | ■ | | | | | | ■ |
| నారమామిడిచెట్టు | ■ | ■ | | | | | | | | | | ■ |
| బెరడు | ■ | ■ | ■ | ■ | | | | | | ■ | ■ | ■ |
| కరక్కాయ | ■ | ■ | ■ | ■ | | | | | | | ■ | ■ |
| నల్లజీడి | ■ | ■ | ■ | ■ | | | | | | | | |
| అడ్డగింజలు | ■ | ■ | ■ | ■ | | | | | | | | |
| తేనె | ■ | ■ | | | | | | | | ■ | ■ | ■ |
| కుంకుళ్ళు | ■ | ■ | ■ | | | | | | | | | ■ |
| పంపన్నచెక్క | ■ | | | | | | | | | | | |
| అతుక | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ |
| పాతాళగరిడి | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ |
| అడ్డనార | | | | | ■ | | | | | | | |
| కస్తూరి | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ |
| వసకొమ్ము | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ | ■ |

ఏమిటంటే రోడ్డు పక్కన మంచి రహదారి సౌకర్యం ఉన్న బీస్‌పురంతో పోలిస్తే నిమ్మల్‌పాడు లోతట్టున ఉండటం వల్ల అక్కడ జిసిసి సేకరణ కేంద్రం లేకపోవడం.

జిసిసి, వ్యాపారులు చెల్లించే ధరలు దాదాపు సమానంగానే ఉంటాయి. అడ్డాకులకు కిలో రు 5 నుంచి 7


సంతల్లో గడ్డిచీపుళ్ళ అమ్మకం

Picture courtesy P. Sekhsaria

వరకు, ఒక కట్ట కొండ చీపురుగడ్డికి రు 20 నుంచి రు 60, నన్నామిడి బెరడుకు కిలోకు రు 10-30, ఉసిరికి రు 2 నుంచి 5, కరక్కాయకు రు 2 నుంచి 10 కొన్ని సందర్భాలలో రు 15 నుంచి 40 (ఇవన్నీ వ్యాపారులు ఇచ్చే ధరలు), నల్లజీడికి కిలోకు రు 3 నుంచి 5, కొన్ని సార్లు రు 20-35( జిసిసి,వ్యాపారులు కూడా), అడ్డగింజలకు కిలోకు రు 15, తేనెకు లీటర్‌కు రు 100 నుంచి 4000 ధరలు లభిస్తాయి. మేము మాట్లాడిన వారిలో 100 కిలోల అతుక, 5 కిలోల పాతాళగరిడి వేరుని సేకరించిన గ్రామస్తుడు ఏడాదిలో అత్యధిక మొత్తం రు 15,000 ఆదాయం సంపాదించాడు. కస్తూరి, వసకొమ్ము సేకరించిన గ్రామస్తుడు ఏడాదిలో 3,500 సంపాదించాడు. ఔషధమొక్కల లభ్యత చాలా తక్కువగా ఉండటం, వాటికోసం అడవిలో చాలా దూరం వెళ్ళాల్సిరావడం వల్ల వాటిని ముఖ్యమైన ఆదాయవనరుగా వీరు పరిగణించడంలేదు. ఒక్కో కుటుంబం సేకరించే ఉత్పత్తుల పరిమాణం ఏడాదిలో అడ్డాకులైతే 200 నుంచి 500 కిలోలు, కొండచీపురుగడ్డి అయితే 5 నుంచి 15 కట్టలు, నన్నామిడిబెండు 20-60 కిలోలు, ఉసిరి 200-600 కిలోలు, కరక్కాయ 50-400 కిలోలు, నల్లజిడి 10-50 కిలోలు, అడ్డగింజలు 5-20 కిలోలు, తేనె 2 నుంచి 5 లీటర్ల వరకు ఉంటుంది. ఇంటర్వ్యూలో పాల్గొన్నవారిలో అత్యధికులు కలపేతర అటవీఉత్పత్తుల ద్వారా ఏడాదికి రు 5 వేల నుంచి రు 10 వేల వరకు ఆదాయం సంపాదించారు. నిమ్మల్‌పాడు గ్రామస్తులు తాము సేకరించిన చింతపండు, ఇతర ముఖ్యమైన అటవీఉత్పత్తులను వ్యాపారులకు ఇచ్చి బదులుగా బెల్లం తీసుకున్నారు. వీటి అమ్మకానికి ప్రయాణంచే లగేజి ఖర్చులు మాత్రమే అవుతాయి.

సేకరించిన అటవీ ఉత్పత్తుల్లో కొంత మొత్తాన్ని సొంత వినియోగానికి ఉంచుకుంటారు. అడ్డాకులను విస్తళ్ళు, మూతలు, టోపీలుగా, గొడుగులు తయారీకి వాడతారు. అడ్డనారను తాళ్ళు తయారీకి, కొలతలకు, కొండ చీపురుగడ్డిని, ఇళ్ళల్లో వాడే చీపుళ్ళ తయారీకి, ఉసిరిని పచ్చళ్ళు, ఇతర వంటలకు, అడ్డగింజల్ని ఆహారంలో ముఖ్యమైన పోషకాహారంగాను వాడతారు. తేనెను కూడా ఇళ్ళలో వాడకానికి దాచుకుంటారు.

## భూముల్లో పెంచే చెట్లు

ఆదివాసీలు తమ భూముల్లో రకరకాల చెట్లు పెంచి వాటి ఉత్పత్తులను (పళ్ళు, గింజలు, గింజల నుంచి తీసిన నూనె) కొంత సొంత వినియోగానికి ఉంచుకుని మిగతా వాటిని అమ్మి అదనపు ఆదాయం పొందుతారు. కొన్ని చెట్లను కలపకు, వంటచెరకుగాను వాడతారు. భూముల్లో పెంచే చెట్లలో పనస, నారింజ, జామ, మామిడి, ఉసిరి, నేరేడు, నన్నామిడి, చింత, కరక్కాయ, నల్లజీడి ముఖ్యమైనవి. ఇవిగాక పరాన, సీతాఫలం, కానుగ, తాటి, నిమ్మ, జామాయిల్, టేకు, దానిమ్మ, అరటిచెట్లు కూడా పెంచుతారు (పట్టిక 14: భూముల్లో పెంచే చెట్లు, వాటి ఉపయోగాలు). మామిడి, నేరేడు వంటి చెట్లు నేలలో తేమను పరిరక్షించడానికి కూడా ఉపయోగపడతాయి. వీటిని పెరళ్ళలో, నీటివనరుల దగ్గర పెంచుతారు.

ఈ చెట్ల ఉత్పత్తులను దముకు, సంకర్‌మెట్ట సంతల్లో వ్యక్తులకు లేదా వ్యాపారులకు అమ్ముతారు. ఇంటర్వ్యూలో పాల్గొన్న అనేకమంది గ్రామస్తులు తమ ఉత్పత్తులను గ్రామాలకు వచ్చిన వ్యాపారులకు అమ్మినట్టు చెప్పారు. కరక్కాయ, నన్నామిడి



సొంత వినియోగానికి, అమ్మకానికి సేకరించే కుంకుడు



జిసిసికి, సంతలోనూ అమ్మే కరక్కాయ

బెరడును, అప్పుడప్పుడు నల్లజీడి, ఉసిరిని జిసిసికే అమ్ముతారు. భూముల్లో పెంచే ఈ చెట్ల ద్వారి గిరిజనులకు ఆదాయం లభిస్తోంది. అత్యధికులు ఏడాదికి రు 2,000 నుంచి రు 12,000 వరకు సంపాదిస్తూండగా కొందరైతే పెద్ద మొత్తంలో రు 25,000 నుంచి 30,000 వరకు సంపాదిస్తున్నారు. వీరు పెట్టే ఖర్చుల్లో కూలీలు, పురుగు మందులు,మార్కెట్‌కు రవాణా ఉంటున్నాయి. అయితే ఇవి నామమాత్రమే.

## కోళ్ళు, పశువులు

ఆవులు, ఎద్దులు, మేకలతోపాటు ఆదివాసి కుటుంబాలు కోళ్ళను కూడా పెంచుతాయి. ఆవుల్ని, ఎద్దుల్ని పొలం దున్నడానికి ఉపయోగిస్తారు. వాటి పేడను ఎరువుగా వాడతారు. ఇంటర్వ్యూలో పాల్గొన్నవారిలో 21 మందికి (బీస్‌పురంలో 10 మంది, నిమ్మల్‌పాడులో 11 మంది) ఒకటి నుంచి 5 వరకు ఆవులు ఉన్నాయి. వీటిని ప్రధానంగా దముకులోని స్థానిక సంస్థలోను, కొందరు కాశీపట్నం, జగదాలు, మేడిపర్తి(బీస్‌పురానికి 30 కిలోమీటర్లు, నిమ్మల్‌పాడుకు 50 కిలోమీటర్లు) సంతల్లోను కొన్నారు. ఇటీవల కాలంలో ఒక ఆవును రు 5,000 నుంచి రు 9,000 వరకు చెల్లించారు. తాను 2007లో రు 11 వేలు పెట్టి ఆవును కొన్నట్లు నిమ్మల్‌పాడుకు చెందిన వ్యక్తి ఒకరు చెప్పారు. మేము అధ్యయనం చేస్తున్న సమయంలో అందులో (ఇంటర్వ్యూలో) పాల్గొన్నవారిలో ఇద్దరే ఆవుల్ని కొన్నారు. వారిలో బీస్‌పురానికి చెందిన వ్యక్తి రు 20 వేలు పెట్టి రెండు ఆవుల్ని కొనగా, రాళ్ళవలస గ్రామస్తుడు ఒకరు రు 22,000 పెట్టి రెండు ఆవులు కొన్నారు. గ్రామస్తుల్లో కొందరు ఆవుల్ని అమ్మనట్లు ఒక గ్రామస్తుడు చెప్పారు. ఆవుల్ని పాకలోనే కట్టేసి మేపడం లేదా సగటున 7-8 గంటలపాటు ఆరుబయట పచ్చికబయళ్ళలో మేపుతారు. పశువుల మేత తాము ఎదుర్కొంటున్న సమస్యల్లో ఒకటని ఇంటర్వ్యూలో పాల్గొన్నవాళ్ళు చెప్పారు.

మేము ఇంటర్వ్యూ చేసిన కుటుంబాల్లో ఏడింటికి ఎద్దులు ఉన్నాయి. వీటిని పొలం దున్నడానికి వాడతారు. వీటిని కూడా పాకల్లో మేపడం, 7-8 గంటపాటు ఆరుబయట బయళ్ళలో వదిలిపెడతారు. ఎద్దుల్ని దబ్బగుంట, గుజారిబాట, కాశీపట్నంలలో ఒకో ఎద్దుకు రు 11,000 నుంచి రు 17,000 పెట్టి కొన్నట్లు ఇంటర్వ్యూలో పాల్గొన్నవారు చెప్పారు. అధ్యయనం జరుగుతున్నప్పుడు 2008లో ఎవరూ ఎడ్లని కొనలేదు. అయతే 2009లో చాలా ఎడ్లని కొన్నారు. ఎడ్లని అద్దెకిచ్చి అధ్యయన కాలంలో రు 7,500 ఆదాయం సంపాదించినట్లు ఇంటర్వ్యూలో పాల్గొన్నవారు ఒకరు తెలిపారు.



ఇళ్ళ వద్ద నారింజ చెట్లు

**పట్టిక 14 : భూముల్లో పెంచే చెట్లు వాటి ఉపయోగాలు**

| చెట్టు | ఇంటి ఉపయోగం | ఆదాయమార్గం |
|---|---|---|
| పనసపండు | పండు తింటారు, చెట్టు కలప వాడతారు. | పళ్ళను అమ్ముతారు. |
| నారింజ | పళ్ళు తింటారు. | అమ్ముతారు. |
| జామ | పళ్ళు తింటారు | అమ్ముతారు |
| కరక్కాయ | కలపను వాడతారు | గింజను అమ్ముతారు |
| మామిడి | పళ్ళుతింటారు, చెట్టుకర్రనువ ఆడతారు | పళ్ళను అమ్ముతారు. |
| ఉసిరి | కాయల్ని తింటారు. | కాయల్ని అమ్ముతారు |
| నల్లజీడి | ----- | గింజల్ని అమ్ముతారు. |
| నేరేడు | పండు తింటారు, చెట్టు కర్రను వాడతారు. | పళ్ళు అమ్ముతారు. |
| నర్రమామిడి | కాఫీతోటల్లోని బెరడు ఔషధంగా | బెరడును అమ్ముతారు(ఔషధంగా పనికొస్తుంది) |
| చింతపండు | చింతపండు వంటలకు వాడతారు | అమ్ముతారు. |
| పరానచెట్టు | కలపగా వాగతారు | |
| సీతాఫలం | పండు తింటారు, ఈ కర్రను కలపగా వాడతారు | పండును అమ్ముతారు. |
| కానుగ | వంటచెరకు | |
| తాటిచెట్టు | కల్లు తాగుతారు | అమ్ముతారు |
| నిమ్మ | కాయలు తింటారు | అమ్ముతారు |
| టేకు | కలప వాడుకుంటారు | |
| దానిమ్మ | పళ్ళు తింటారు | అమ్ముతారు |
| అరటి | పళ్ళు తింటారు | అమ్ముతారు. |

సొంత వినియోగానికి, అదనపు ఆదాయం కోసం అమ్ముకోడానికి, ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందుల సమయంలో అమ్మడానికి మేకల్ని పెంచుతారు. వీటినీ ఇళ్ళలోనే ఉంచి మేపడం, రోజుకు 7 -8 గంటలు బయట మేయడానికి వదిలిపెట్టడం చేస్తారు. అధ్యయనం జరుగుతున్న సమయంలో ఇంటర్వ్యూలో పాల్గొన్న వారిలో ఒకరు కాశీపట్నం సంతలో రు 10,000 పెట్టి ఒక మేకను కొంటే మరొకరు కేవలం రు 4,000కే కొన్నారు.

ఒకరు ఇల్లు కట్టుకోడానికి ఒకరు, మరొకరు చదువుల ఖర్చుకి, మరొకరు ఇంటిఖర్చులకు మేకల్ని అమ్మారు. ఇంటర్వ్యూలో పాల్గొన్న వారిలో ఒకరు రు 4,000కు, మరొకరు రెండు మేకల్ని రు 5,3000కి అధ్యయన సమయంలో అమ్మారు. వారిలో ఒకరు 2008లో మేకను చాలా తక్కువగా రు 1,5000కు అమ్మారు.

కోళ్ళను ఇళ్ళలో గుడ్లు, మాంసం వినియోగం కోసం, అదనపు ఆదాయంగా అమ్ముకోడానికి పెంచుతారు. కోళ్ళను గ్రామంలో గాని, సంతల్లో కానీ కొంటారు. బయట వదిలిపెట్టడం, ఇంట్లోనే 6-8 గంటలు మేపడం మామూలు. ఇంటర్వ్యూలో పాల్గొన్న వారిలో ఒక్క అధ్యయన సమయంలో రు 180కి ఐదుకోళ్ళు కొనగా మరొకరు రు 200కు ఆరు కోళ్ళ కొన్నారు. అధ్యయన కాలంలో ఒక గ్రామస్తుడు ఇంటిఖర్చుల కోసం నాలుగు కోళ్లను మాంసం కోసం రు 600కు అమ్మగా మరొకరు రెండింటిని రు 500కు అమ్మారు. మరొకరు రెండు కోళ్ళను రు 3000కు అమ్మారు.

న్నాయి. అదనపు ఆదాయం కోసం ఒక పందిని రు 2,500కు, మరోదాన్ని రు. 2000కు అమ్మాడు.



కోళ్ళను మాంసం కోసం, ఆదాయానికై అమ్మడానికి పెంచుతారు.

## ప్రభుత్వ పథకాల ఉపయోగం

గ్రామస్తులు వివిధ ప్రభుత్వ పథకాలను వినియోగించుకుంటున్నారు. ఇందిరమ్మ కార్యక్రమం (గ్రామీణ ప్రాంతాలు, ఆదర్శపట్టణ ప్రాంతాల్లో సమగ్ర నూతన అభివృద్ధి) ఇందిరాక్రాంతి పథం క్రింద స్వయంసహాయక సంఘాల్లో సభ్యత్వం, మహాత్మాగాంధి జాతీయ గ్రామణ ఉపాధి పథకం(ఎన్ఆర్ఇజిఎ) క్రింద ఉపాధి, నిత్యావసర వస్తువులను డిఆర్ (నిత్యావసర సరుకుల) డిపోల నుంచి పొందడం వీటిలో ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2006 ఏప్రిల్ 1న ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కార్యక్రమం ప్రధాన లక్ష్యం పక్కా ఇళ్ళు, పెన్షన్లు, తాగునీరు, రోడ్లు, ప్రాథమిక పాఠశాల, విద్యుత్తు, సమీకృత శిశు అభివృద్ధి పథకం (ఐసిడిఎస్), ఆరోగ్యం, పారిశుధ్యంతో సహా తొమ్మిది సౌకర్యాలు, సేవలను గుర్తించిన గ్రామాలకు కల్పించడం. పెన్షన్ విషయంలో రాష్ట్రప్రభుత్వం మొదట జాతీయ వృద్ధాప్య పించను పథకం క్రింద పెన్షన్‌ను అందిస్తోంది. ఇంతకు ముందు నెలకు రు 100గా ఉన్న పెన్షన్లను ప్రభుత్వం రు 200కు పెంచి ఇందిరమ్మ కార్యక్రమం క్రింద వృద్ధాప్య పెన్షన్ల సంఖ్యను పెంచాలని కూడా నిర్ణయించింది.

65 ఏళ్ళు నిండి, చూసేవాళ్ళు ఎవరూ లేక, ఏ పెన్షను సదుపాయం పొందని వాళ్ళు ఈ వృద్ధాప్యపు పెన్షన్‌కు అర్హులు. వితంతువులకు వయసు నిబంధన లేదు. ఇందిరమ్మ కార్యక్రమంలో అతి ముఖ్యమైనది గృహనిర్మాణం. దీని క్రింద దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న కుటుంబాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండింటిలోనూ కచ్చా ఇళ్ళను పక్కా లేదా పాక్షికంగా పక్కా ఇళ్ళుగా మార్చుకోవచ్చు. దుర్గమమైన మారుమూల ప్రాంతాలు, ఐటిడిఎ ప్రాంతాల్లోని ఆదివాసులు మట్టిగోడలు, పెంకుకప్పుతో కూడిన పాక్షిక పక్కా ఇళ్ళు నిర్మించుకోవడానికి ఆదివాసీలకు గ్రామీణ గృహనిర్మాణ పథకాల క్రింద సహాయం లభిస్తుంది. వారి వార్షిక ఆదాయం రు 20,000 లోపు ఉండి, ఇల్లు కట్టే స్థలంపై వారికి పట్టా ఉండాలి. ప్రతి ఇంటి నిర్మాణానికి రు 26,000(దీన్ని తరువాత రు 50,000కు పెంచారు) ఖర్చవుతుందని అంచనా. దశలవారీగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం క్రింద బీస్‌పురంలో మొదటి దశలో ఆరుగురు లబ్ధి పొందారు. నిమ్మల్‌పాడులో వచ్చే ఏడు ఈ పథకాన్ని ప్రారంభిస్తారని అనుకుంటున్నారు. బీస్‌పురం, నిమ్మల్‌పాడు రెండింటిలో పెన్షన్ పథకాన్ని ఉపయోగించుకుంటూ నెలకు రు 200 పెన్షన్ పొందుతున్నారు.



ఎద్దులతో పొలం దున్నుతారు. వాటి పేడ మంచి సేంద్రియ ఎరువుగా పనికొస్తుంది.

ఈ రెండు గ్రామాల్లో పలువురు మహిళలు ఇందిరాక్రాంతి పథం క్రింద స్వయం సహాయక బృందాల్లో (ఎస్‌హెచ్‌ఇలు) సభ్యులుగా ఉన్నారు.

ఇందిరాక్రాంతి పథం క్రింద స్వయం సహాయక బృందాల్లో (ఎస్‌హెచ్‌ఇలు) సభ్యులుగా ఉన్నారు. ఎస్‌హెచ్‌జిల నుంచి పొందిన రుణాల్ని వాళ్ళు ఇళ్ళ నిర్మాణానికి కూడా ఉపయోగిస్తున్నారు.

అధ్యయనం చేసిన గ్రామాల్లోని కుటుంబాలన్నీ కూడా ఎన్‌ఆర్‌ఇజిఎ క్రింద ఉద్యోగకార్డులు కలిగి ఉన్నాయి. కుటుంబంలోని పెద్దవాళ్ళ పేర్లన్నీ కార్డుల్లో ఉన్నాయి. ఈ పథకం క్రింద ప్రతి కుటుంబానికి ఏడాదిలో గరిష్టంగా **100** రోజుల పని లభిస్తుంది. అధ్యయనం చేసిన గ్రామాల్లో పనిరోజులు, లభించిన వేతనం వేర్వేరుగా ఉన్నాయి. బీస్‌పురంలో ఇంటర్వ్యూలో పాల్గొన్న ఒక వ్యక్తి **100** రోజులు పని చేసినట్లు చెప్పగా మరొకరు **90** రోజులు పనిచేశామన్నారు. మిగిలిన వాళ్ళు ఏడాది మొత్తంలో **7** నుంచి **20** రోజులు పనిచేశారు. కరకవలసలో మేము మాట్లాడిన కుటుంబాల్లో ఒక ఉద్యోగకార్డుదారు **25** రోజులు, మరొకరు **20** రోజులు పనిచేయగామిగిలిన వాళ్ళు **6** నుంచి **18** రోజులే పనిచేశారు. రాళ్ళవలసలో ఇంటర్వ్యూలో పాల్గొన్న కుటుంబాల్లో నలుగురు మాత్రం ఏడాదిలో **30** రోజులు పనిచేశారు. ఇద్దరు **25** రోజులు, ఒకరు **24** రోజులు మిగిలిన వాళ్ళు **6** నుంచి **20** రోజులు పనిచేశారు. బీస్‌పురంలో చెల్లించిన రోజు కూలి రు **80** నుంచి రు **100.** రాళ్ళవలస, కరకవలసలలో ఇది రోజుకూలి రు **100** నుంచి రు **120.** బీస్‌పురంలో కాఫీతోటల్లో పొదలు నరకడం, కలుపుతీయడం, రాళ్ళు కొట్టడం, చెరువుకట్టలు, గుంటతవ్వడం పనులు చేయించగా కరకవలస, రాళ్ళవలసలలో రాళ్ళుకొట్టడం, కట్టలనిర్మాణం వంటి పనులు చేయించారు.

ఐటిడిఎల పరిధిలో ప్రజాపంపిణీ వ్యవస్థ(పిడిఎస్) ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి పర్యవేక్షణలో నడుస్తుంది. చిల్లర, టోకు పంపిణీలను జిసిసి చేపడుతుంది. ఆహారధాన్యలను, నిత్యావసర వస్తువులను (బంగాళదుంప, ఉల్లి, సభ్యులు, దుస్తులు, తలనూనె, సుగంధద్రవ్యాలు, చివరకు సెల్‌ఫోను రిచార్జికార్డులు,



**బీస్‌పురంలో పక్కా ఇళ్ళు**
***Pucca* houses in Beespuram village**

ప్లాస్టిక్ కుర్చీలు వగైరాలను) డిఆర్‌డిపోలుగా పిలిచే 839 చౌకధరల దుకాణాల ద్వారా జిసిసి ఆదివాసులకు సరఫరా చేస్తుంది. కొన్నిచోట్ల జిఆర్‌ఆర్ డిపోల నిర్వహణను ఎస్‌హెచ్‌జి మహిళలకు అప్పగించారు. పూర్తిస్థాయి డిపోలు సాధ్యం కానిచోట జిసిసి పార్ట్‌టైమ్ డిపోలను ఏర్పాటు చేసింది. వీటిని ఆదివాసీలే నడపడమో, వారికి వీలుకానిచోట ఐటిడిఎ పిఒ ఎవరికైనా దాన్ని అప్పగించడమో జరుగుతుంది. గిరిజన ప్రాంతాల్లో వెయ్యిమంది జనాభాకు ఒక రేషన్‌దుకాణం ఉండాలని నిర్ణయించారు. ప్రతి డిఆర్‌డిపో 4–5 గ్రామాలకు ఉపయోగపడుతుంది. జిసిసి ఐటిడిఎ ప్రాంతాల్లో మండల కేంద్రాల్లో 28 స్టాకిస్టులను కూడా నియమించి వస్తువులను అక్కడ నిల్వ చేస్తుంది.

అధ్యయనం జరిపిన మూడు గ్రామాల్లోను ఇంటర్వ్యూలో పాల్గొన్నవారు బియ్యం, నూనె, పంచదార, కందులు, కిరోసిన్ వంటి నిత్యావసరాలను డిఆర్‌డిపోలనుంచే కొంటున్నారు. కొందరు ఉల్లి, టీ, సబ్బులు, ఎండుబఠాణీలను, పప్పుల్ని కూడా ఈ దుకాణాలలోనే కొంటున్నారు. కిరోసిన్‌ను లీటర్‌కు పదిరూపాయల చొప్పున ఒకో కుటుంబం నెలకు 3–5 లీటర్లు కొంటుంది. ప్రతి కుటుంబం నెలకు దాదాపు ఒక కిలో ఉల్లిపాయలు వాడతారు. వీటిని రు 14 నుంచి 20 పెట్టి కొంటారు. ప్రతి కుటుంబం నెలకు దాదాపు 20 కిలోల బియ్యం వాడుతుంది. రు 2 సబ్సిడీ ధరపై బియ్యం వీరికి అందుతాయి. పెద్ద కుటుంబాలకైతే నెలకు 35కిలోలు అవసరమవుతాయి. ఒక్కో కుటుంబం నెలకు 1–2 కిలోల కందిపప్పు వాడుతుంది. రు 70 చొప్పున దీన్ని కొంటారు. ఇంటర్వ్యూలో పాల్గొన్న వారు కొందరు కందిపప్పును కిలో రు 30 నుంచి రు 90 వరకు వెచ్చిం కొన్నట్లు చెప్పారు. కుటుంబానికి నెలకు కిలో పంచదార పడుతుంది. దీన్ని డిరాండిపోలో కిలో రు 15కు ఇస్తారు. వంటనూనె సాధారణంగా నెలకు ఒక కిలో పడుతుంది. దీన్ని రు 50 చొప్పున డిఆర్‌డిపోలో అమ్ముతారు. చాలావరకు పైన చెప్పిన వస్తువులనే డిఆర్‌డిపో నుంచి కొంటారు.

## వలస, రోజుకూలి

బీస్‌పురం నుంచి దాదాపు 20 కుటుంబాలు ఏడాదిలో 15 నుంచి 20 రోజులపాటు లేదా 50 రోజులు దగ్గర్లోనే ఉన్న విశాఖపట్నం లేదా అనకాపల్లి పట్టణాలకుగాని, సుదూరాన ఉన్న తిరుపతికిగాని వలస వెళతాయి. వారు కూలికి యంత్రాలమీదో రోడ్డు/మట్టిపనో, తాపీపనోల లేక ఇటుకలు లోడు చేసే పనులో చేస్తారు. గ్రామంలో పనిలేకపోవడం లేదా రోజుకూలీ మీద పెద్దగా ఆదాయం లేకపోవడం వల్లే వారు వలసపోవడానికి ప్రధాన కారణం. మేము ఇంటర్వ్యూ చేసిన వాళ్ళలో నాలుగు కుటుంబాలలోని వారు వారిలో ఒకరు మహిళ –వలసలకుంటుంబాలలోని వారు – వారిలో ఒకరు మహిళ – వలస వెళ్ళారు. వలసవెళ్ళిన వారికి గిట్టే కూలి రోజుకు రు 100 నుంచి 150 వరకు ఉంటుంది. సంవత్సరంలో వీరు 15 నుంచి 40 రోజులపాటు వలసపోతారు. కరకవలస, రాళ్ళవలస గ్రామస్తులు కూడా విశాఖపట్నం, జామి(విశాఖపట్నానికి దగ్గరలో ఎస్.కోట వద్ద ఉన్న చిన్న పట్టణం)లకు వలసపోతారు. వారు చేసే పనుల్లో సిమెంటు ఇటుకల తయారీ ఒకటి. సాధారణంగా మూడు వారాలపాటు ఈ పనులు చేస్తారు. వలసలకు ముఖ్యకారణం ఆర్థిక ఇబ్బందులు. మేము మాట్లాడిన వారిలో రెండు కుటుంబాలకు చెందిన ఇద్దరు విశాఖపట్నం, జామిలకు వలస వెళ్ళారు. వారి రోజుకూలి రోజుకు రు 55 మాత్రమే ఉంటుంది.

తమ కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా అదనపు ఆదాయం కోసం రోజు కూలికి వెళ్ళారని బీస్‌పురంలో నాలుగు కుటుంబాల వారు చెప్పారు. వీరు తాపీ, ఇతర నిర్మాణపనులు, కాఫీతోటల్లో పని చేస్తారు. సాధారణంగా వ్యవసాయపు పనులు, తమ పొలాల్లో పనులు పూర్తయిన తరువాత వీరు బయటిపనులకు వెళతారు. తాపీపనుల్లో కోజు కూలి రు 70 నుంచి ఒకోసారి ఎక్కువగా రు 150 వరకు ఉంటుంది. పని రోజుల సంఖ్య కుటుంబానికి కుటుంబానికి మారుతుంది. ఏడాదిలో 20 నుంచి 60 రోజుల వరకు ఉంటుంది. కుటుంబంలో ఒకరికంటే ఎక్కువ మంది కూలికి వెళతారు. కరకవలస, నాళ్ళవలసల్లో కూడా గ్రామస్తులు ఆర్థిక సమస్యల దృష్ట్యా నిర్మానం, కలుపుతీత, కోతపనులకు కూలికి వెళతారు. తమ పొలాల్లో సారం తగ్గిపోయినందున బయటి కూలిపనులకు ఎక్కువగా వెళుతున్నామని కరకవలసలో ఇంటర్వ్యూలో పాల్గొన్న ఒక గ్రామస్తుడు చెప్పాడు. చాలా వరకు వ్యవసాయ సీజన్ ముగిసిన తర్వాతే గ్రామస్తులు బయటిపనులకు వెళుతున్నారు. సగలున రోజుకూలి రు 120వరకు, పనిరోజుల సంఖ్య ఏడాదిలో సగటున 20 నుంచి 30 వరకు ఉంటుంది.

## గిరిజన ప్రజల ఆదాయ వ్యయాలు

ఈ అధ్యయనంలో భాగంగా మేము ఇంటర్వ్యూ చేసిన వారు ప్రధానంగా చేసే ఖర్చుల్లో డిఆర్‌డిపోలనుంచి నిత్యావసరాల

కొనుగోలు, వ్యవసాయ ఖర్చులు, పండగలు, పబ్బాలకు వంటి ఇంటి ఖర్చులు, చదువులు, దుస్తులు, ఆభరణాలు, ముఖ్యంగా పెళ్ళిళ్ళ సమయంలో కొనే ఆభరణాలు, ఇంటివస్తువులు, ప్రయాణం, వైద్యఖర్చులు ఉన్నాయి. వీరి ప్రధాన వ్యయాల్లో ఒకటి ఇంటి మరమ్మతుల ఖర్చు. ఇంటర్వ్యూలో పాల్గొన్న వారిలో చాలా మంది ఇంటి మరమ్మతుల కోసం చాలా డబ్బు వెచ్చించినట్టు చెప్పారు.

ఇక ఆదాయం విషయానికొస్తే బీస్‌పురం, కరకవలస, రాళ్ళవలస మూడు గ్రామాల్లో ప్రధాన ఆదాయవనరులు వ్యవసాయం, కాఫీసాగు(బీస్‌పురంలోనే), చెట్లు, భూములు, కోళ్ళ, పశువులు, కలపేతర అటవీఉత్పత్తులు. రోజుకూలీ, వలసలు అదనపు ఆదాయ మార్గాలు. పెన్షన్లు, ఎస్‌హెచ్‌జిల సభ్యత్వం, గ్రామీణ ఉపాధి పథకం క్రిం పనుల వంటి ప్రభుత్వ పథకాలు కూడా వారి జీవనప్రమాణాలను కొంతవరకు మెరుగుపరిచాయి.

గిరిజనకుటుంబాల నగదు ఆదాయం, ఖర్చులను పోల్చి చూస్తే ఆదాయం, నష్టాలు కనిపించవు. ఎందుకంటే వారి అవసరాల్లో చాలా వరకు వారి సొంత వ్యవసాయోత్పత్తి, చెట్లు, నేల, అడవి ద్వారానే – ఆహారం కానివ్వండి, మందులు, పశువుల మేత, వంటచెరకు కానివ్వండి – తీరుతున్నాయి. ఇతర సంప్రదాయ కార్యకలాపాలతోపాటు కూలిపనులు, వలసలు, ఆదాయాన్నిచ్చే ప్రభుత్వ పథకాలు కూడా వారి జీవనోపాధిలో భాగమే.

## పరిశీలనలో తేలని ప్రధాన అంశాలు

ఆదివాసీలకు వ్యవసాయం ఒక జీవనవిధానం. ఇది కుటుంబం మొత్తం పాల్గొనే సంవత్సరం పొడవునా ఉండే కార్యకలాపం. ముఖ్యంగా సాగుకు కావల్సిన నీటివసతి సమృద్ధిగా ఉండే నిమ్మల్‌పాడు వంటి గ్రామాల విషయంలోఇది మరింత నిజం. వీరు ఎన్నో వైవిధ్యం గల ఆహారధాన్యాలు పండిస్తారు. ధాన్యం, గడ్డిధాన్యాలు, తృణధాన్యాలు, పప్పులు, దుంపలు, కూరగాయలు వీరు పండించే ఆహారపంటల్లో ఉన్నాయి. ఆహారంలో వైవిధ్యం పోషకాహారానికి సూచిత, తరతరాలుగా ఆదివాసుల మనుగడకు దోహదం చేసింది. ఏడాదిలో అధిక భాగం వారి ఆహారభద్రత కలిపించిందీ ఈ వైవిధ్యమే. దీనివల్ల వారు నగదు ఆదాయంపై ఎక్కువ ఆధారపడి అధికధరలు, మార్కెట్ హెచ్చుతగ్గుల బారినపడనవసరం కూడా లేదు.

మేము అధ్యయనం చేసిన గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు భూసారం తగ్గుదల, నీరు, సేంద్రియ ఎరువుల కొరత. పోడు వ్యవసాయాన్ని ప్రభుత్వం వ్యతిరేకిస్తుండటం, జనాభా పెరగడం వల్ల పోడు సాగు వలయం తగ్గిపోతున్నది. గతంలో సాగు మూడేళ్ళు సాగేది. ఇప్పుడు కొత్త భూములు చదును చేయకపోవడంలో ఈ సాగు ఆగిపోయింది. పోడుసాగుపై ఆంక్షల వల్ల ఆదివాసులు అదే భూమిని సాగుచేయాల్సి వస్తోంది. ఫలితంగా భూసారం క్షీణించి పోడు భూముల్లో దిగుబడి పడిపోతోంది. ఈ రోజుల్లో ఆదివాసులు చేసే కష్టానికి తగిన ఫలితం కూడా దక్కడం లేదు. భూసార సంరక్షణ పనులు నేల కోతను పెంచి దిగుబడుల్ని పెంచుతాయి. ప్రస్తుతం ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడం లేదు. దాన్ని ఉపయోగించి భూసార పరిరక్షణ చర్యలు తీసుకోడానికి అపారమైన అవశేషాలున్నాయి.

- ఆదివాసీల ఆదాయలను మెరుగుపరిచేందుకు విశాఖపట్నం గిరిజన ప్రాంతాల్లో కాఫీసాగును చేపట్టారు. అయితే ఈ విషయంలో పరిష్కరించాల్సిన సమస్యలు ఎన్నో ఉన్నాయి.కేవలం నగదు ఆదాయం పెరిగినంత మాత్రాన ఆదివాసుల జీవితాలు మెరుగుపడవు. వ్యవసాయభూమిలో ఆదివాసులు విభిన్నరకాల పంటల కూరగాయలు పండిస్తారు. తమ ఆహారం, ఔషధాలు, కలప, వంటచెరకు అవసరాలకు అడవుల మీద ఆధారపడతారు. దీనివల్ల వాళ్ళకి ఆహారభద్రత, కొంతమేరకు పోషకాహారం సమకూరాయి. కాఫీతోటలవల్ల డబ్బు రూపంలో ఆదాయం వస్తుంది. ఈ డబ్బుతో ఆదివాసులు దుకాణాలలో ఆహారం కొనుక్కోవాలి. ద్రవ్యోల్బణం అంతకంతకూ పెరుగుతున్న ఈ రోజుల్లో – ఈ నివేదిక తయారు చేస్తున్న సమయంలో ద్రవ్యోల్బణం 14.4 శాతం ఉంది – కొద్దిపాటి ఆహారానికే ఎక్కువ డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుంది. రోజువారీ ఆహారం అన్నానికే పరిమితమై పప్పులు, తృణధాన్యాల వినియోగం లేక ఆదివాసులకు, ముఖ్యంగా మహిళలకు, పోషకాహారం అందడం లేదు. మిగతా పంటలతో పోలిస్తే కాఫీతోటలపై పెట్టుబడి ఖర్చులు కూడా అధికమే. ద్రవ్యోల్బణం ఇవి పెరిగి ఆదివాసులకు వచ్చే నగదు ఆదాయమూ తగ్గుతుంది. అదే సమయంలో సంప్రదాయక ఆహారపంటల సాగుకు దూరం కావడం వల్ల వాళ్ళు ఇంట్లో కనీస వినియోగ అవసరాలకు కూడా వ్యవసాయం మీద ఆధారపడలేదు. ఆదివాసీల జీవితంలో సంప్రదాయ వ్యవసాయ పద్ధతులకు

గల ప్రాముఖ్యాన్ని గుర్తించి వారి పొలాల్లో ఉత్పాదకతను పెంచడానికి, వారు పండించిన పంటలకు మెరుగైన ధర కల్పించడానికి చర్యలు తీసుకోవడం చాలా అవసరం.

- కాఫీసాగు చాలా వరకు బయటి పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. వీటిలో చాలా భాగం ఆదివాసుల చేతుల్లో లేనివి. కాఫీ ఉత్పత్తి, దేశవిదేశాల్లో దాని అమ్మకం ధరలు భారతదేశంలోని కాఫీసాగు ప్రాంతాల్లోని వాతావరణ పరిస్థితులు, ఎక్కడో దూరాన ఉన్న బ్రెజిల్, వియత్నాం, కంబోడియా వంటి కాఫీ ఎగుమతి చేసే దేశాల్లో పంట పరిస్థితుల వంటి స్థిరపరిస్థతులపై ఆధారపడి ఉంటాయి. వివిధరకాల కీటకాలు, తెగుళ్ళు వాతావరణాన్నిబట్టి కాఫీగింజలు పక్వానికి రావడంపై ప్రభావం చూపిస్తాయి. ఆర్థిక మాంద్యం ప్రభావం కూడా దీనిపై ఉంటుంది. **2009**లో భారతం **1,77,995** టన్నుల కాఫీని ఎగుమతి చేసింది. ఇది అంతకు ముందు ఏడాదికంటే **16** శాతం తక్కువ. ఆర్థికమాంద్యమే దీనికి కారణం. ఈ సమస్యలన్నిటినీ ఆదివాసి రైతు అర్థం చేసుకోవడం కష్టం. సంక్లిష్ట అంతర్జాతీయ పరిణామాలు అతని దైనందిన జీవితంపై చూపే ప్రభావం అతనికి అర్థం కాదు.
- స్థానికంగా కూడా ఇతర రకాల సమస్యలు ఉంటాయి. **2006**లో మావోయిస్టులు ఆర్‌వినగర్‌లోని కాఫీ పరిశోధనా కేంద్రంలోని గిడ్డంగులను, అనేక గిరిజన గూడేల్లోని కాఫీపల్ప్ యూనిట్లను పేల్చేయడం, తగలబెట్టడం చేశారు.
- ప్రభుత్వం ఈ ప్రాంతం అభివృద్ధి కోసం ఇక్కడి ప్రజల మీద బలవంతంగా మద్దతున్న బక్సైట్ మైనింగ్ వల్ల **2000** హెక్టార్లలో కాఫీతోటలు ధ్వంసమవుతాయి. ఇదో విచిత్రమైన పరిస్థితి. ఎందుకంటే కాఫీతోటల్ని కూడా అభివృద్ధి కోసమే ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆదివాసీల పేరిట ప్రవేశపెట్టిన ఒక కార్యక్రమం స్థానంలో ప్రభుత్వం మరో కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం విడ్డూరం.
- కుటుంబాలు సంపాదిచే నగదు ఆదాయం గణనీయంగా ఉన్నట్టు కనిపిస్తుంది. అయితే ఈ ఆదాయాన్ని కల్పించడానికి చేసిన ఏర్పాట్లు విస్తృతం – కాఫీ గింజల పల్పర్లు, ఆరబెట్టేందుకు ఏర్పాటు చేసిన యార్డులు, మొక్కల నర్సరీలు, ధరల్లో హెచ్చుతగ్గు నుంచి రైతులను కాపాడేందుకు స్థిరీకరణనిధి, సాగులో ప్రతి దశలోను కాఫీబోర్డు, ఐటిడిఏ, ఎన్జీవోలే ఇతరుల నుంచి రసాయన, సేంద్రీయ ఎరువులు, పురుగుమందులు, ఇతర ఉపకరణాలు మొదలైనవి. ఇవన్నీ లేకపోతే రైతులు తమ భూముల్లో కాఫీతోటలు సాగుచేయడం కష్టం. అలాగే తమంతట తాముగా పంటను మార్కెట్‌లో గిట్టుబాటు ధరకు అమ్ముకునే శక్తి ఆదివాసి రైతుకు ఉందని భావించలేము. తక్కువ దిగుబడి, తక్కువ ధరలు రైతును అప్పుల ఊబిలోకి నెట్టేవి. ప్రస్తుతం ఈ పరిస్థితుల్ని సొంతంగా ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు ఆదివాసులకు లేవు.
- కాఫీరైతులు ఇప్పుడు పురుగుమందులు, ఎరువులు, పచ్చిరొట్ట ఖర్చుల్ని తామే పెట్టుకుంటున్నారు. వీటిని ఉచితంగానో లేక అతి తక్కువ ధరలకో ఐటిడిఏ లేదా ఎన్‌జీవో సరఫరా చేస్తున్నందున ఈ ఖర్చులు తక్కువగా ఉంటున్నాయి. అయితే ఇటువంటి మద్దతు లేకుండా, హెచ్చుతగ్గులకు గురయ్యే మార్కెట్ ధరల్ని భరించాల్సి వస్తే కాఫీరైతులు బహిరంగ మార్కెట్ ధరలపైఆధారపడాలి. అప్పుడు ఆదివాసి కాఫీరైతులు కూడా ఇతర వాణిజ్య పంటల రైతుల మాదిరిగానే అప్పుల ఊబిలో కూరుకుపోతారు.
- కాఫీతో సహా ఏకపంటసాగు పద్ధతులు జీవవైవిధ్యంపై దీర్ఘకాలిక ప్రభావాలు చూపుతాయి. వాణిజ్యపరంగా అవి లాభదాయకం కావచ్చేమోగాని జీవవైవిధ్యపరంగా అవి నష్టాన్నే కలిగిస్తాయి. అటవీ, వ్యవసాయ వ్యవస్థలు రెండింటి మీదా ఇవి ప్రతికూల ప్రభావం చూపుతాయి. ఒకే పంటసాగును ప్రోత్సహించేటప్పుడు, విస్తరించేటప్పుడు ఆచితూచి వ్యవహరించాలి.
- ఆదివాసుల ఆహార అవసరాలను తీర్చే – ముఖ్యంగా కరవుసీజన్–లో అడవి ఆదివాసుల మనుగడకు అత్యతంత ముఖ్యం. అడవిలో దొరికే దుంపలు, కాయగూరలు, గింజలు, పళ్ళు, అలాగే వేట ద్వారా దొరకే మాంసం వారి పోషకాహార అవసరాలను తీరుస్తుంది. వారి ఇళ్ళకు మరమ్మతులు, సాగు పరికరాలు, ఇంటిలో వస్తువుల తయారీకి అవసరమైన కలప, ఇతర సామగ్రిని చుట్టుపక్కల ఉండే అడవే తీరుస్తుంది. గతంలో ఆదివాసులు వంటచెరకును అమ్మేవాళ్ళు. కానీ ఇప్పుడు కొరత వల్ల సొంత అవసరాలనే ఉపయోగిస్తున్నారు. అందువల్ల అడవుల జీవవైవిధ్యం ఆదివాసీల అవసరాలు తీర్చడానికి కీలకం గనుక దాన్ని పరిరక్షించడం అత్యవసరం. రకరకాల ఒత్తిళ్ల వల్ల

జీవవైవిధ్యం తగ్గిపోవడం వల్ల ఈనాడు ఆదివాసులు అటవీఉత్పత్తుల సేకరణకు ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తోంది. గిరిజన కుటుంబాల ఆదాయం పెంచుకోడానికి ఔషధమొక్కలు మంచి మార్గం. కానీ ఇప్పుడు ఆదివాసులు ఎక్కువ మంది వాటి సేకరణకు మొగ్గు చూపడం లేదు. వాటి లభ్యత తగ్గిపోవడం, వాటి కోసం అడవుల్లో చాలా దూరం నడవవలసి రావడమే దీనికి కారణం. అడవిలో జీవవైవిధ్యాన్ని పరిరక్షిస్తే ఔషధమొక్కల లభ్యత పెరిగి ఆదివాసీల ఆదాయాలు పెరుగుతాయి.

- అడవిలో దొరికే, ఆదివాసులు సేకరించే కలపేతర అటవీఉత్పత్తులకు జీవనోపాధిని గణనీయంగా పెంచేశక్తి ఉంది. మేము ఇంటర్వ్యూ చేసిన గ్రామస్తులు అటవీఉత్పత్తుల ద్వారా తాము అర్జించే మొత్తం ఏడవిలో రు **5,000 – రు 10,000** మధ్య ఉంటుందని చెప్పారు. అయితే దీన్ని మరింత పెంచి అటవీఉత్పత్తుల్ని ఒక ముఖ్యమైన ఆదాయవనరుగా మర్చేందుకు అవకాశం ఉంది. పర్యావరణానికి ఎటువంటి హానీ కలిగించని, ఎవరినీ నిరాశ్రయుల్ని చేయని ప్రత్యామ్నాయ అభివృద్ధి మార్గమైన దీన్ని మరింత ప్రోత్సహించాలి. జిసిసి గిరిజనుల అవసరాలను పూర్తిగా తీర్చలేకపోతున్నదని వారు తాము సేకరించిన ఉత్పత్తుల్ని జిసిసికేకాక బయటి వ్యాపారులకు కూడా అమ్మడాన్ని బట్టి అర్థమవుతుంది. వ్యాపారుల తూకాలు, ధరలపై తమకు నమ్మకం లేదని మేము మాట్లాడిన ఆదివాసులు కూడా చెప్పారు. జిసిసి కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేకపోవడం ఒక పెద్ద లోపం. ఇవి సంతల్లో మాత్రమే ఉంటాయి. మరోమవైపు వ్యాపారులు ఎక్కడపడితే అక్కడ ఉంటారు. వ్యాపారులు సంత మొదట్లోనే నిలబడి ఆదివాసులు లోపల ఉన్న జిసిసి కొనుగోలు కేంద్రం వరకు వెళ్ళకుండా, ధరవరలు ఎలా ఉన్నాయో తెలుసుకునే అవకాశం లేకుండానే వారి దగ్గర నుంచి సరకు కొనేస్తారు. మారుమూల గ్రామాల్లోనయితే జిసిసి సేకరణ కేంద్రాలు లేకపోవడంతో ఆదివాసులు తమ గ్రామాలకు వచ్చి నేరుగా అటవీ ఉత్పత్తుల్ని సేకరించే వ్యాపారులకే అమ్మేస్తారు. జిసిసి జాబితాలో ఉన్న ధరల్నే చెల్లిస్తే వ్యాపారులు మార్కెట్ ధరను బట్టి చెల్లిస్తారు. సాధారణంగా ఇది జిసిసి ధరకంటే ఎక్కువే ఉంటుంది. అదీగాక జిసిసి అన్ని ఉత్పత్తుల్ని కొనాల్సి ఉన్నా దాని సేకరణ కేంద్రాలు కొన్ని సరకులను కొనకపోవడం వల్ల ఆదివాసులకు వ్యాపారులకు అమ్మేడమే లాభదాయకంగా కనిపిస్తుంది. స్థానిక వ్యాపారులు పంట వేసే సమయంలోనే, పనుల్లేని కాలంలోనో అప్పులు ఇచ్చి పంట చేతికి వచ్చిన తరువాత దాన్ని తీసేసుకోవడం ఆనవాయితీ. ఆపద్ధతుల్లోనే అటవీఉత్పత్తులు కూడా తమకే అమ్మాలంటారు. ఇంకోవైపు కలపేతర అటవీఉత్పత్తుల అమ్మకం ద్వారా జిసిసి బాగానే ఆదాయం పొందుతున్నట్లు తెలుస్తున్నది. ఈ అఆదాయం ఆదివాసులకు కూడా అందేటట్లు చూడడంటం అవసరం (అనుబంధం **2 : 2002-2003 – -2007-2008**ల మధ్య సేకరించిన కలపేతర అటవీఉత్పత్తులు, వాటిపై వచ్చిన ఆదాయం). జిసిసి సేవలు, ఉత్పత్తుల నాణ్యతను పెంచడానికి తీసుకోవలసిన చర్యలను గుర్తించేందుకు గతంలో అనేక అధ్యయనాలు నిర్వహించారు. వీటి సిఫార్సులు జిసిసి దగ్గరే దుమ్ముకొట్టుకుపోతున్నాయి. ఆదివాసులు తమ ఉత్పత్తులకు మెరుగైన ధర పొందేందుకు వీలుగా వీటి ధరల్ని మార్కెట్ ధరలకు అనుగుణంగా మార్చాలి. అటవీఉత్పత్తుల లభ్యత తగ్గుతున్న దృష్ట్యా కాఫీపంటల వంటి ఒకే పంట సాగు చేసే విధానాలను పున:పరిశీలించాలి. ఏకపంటలు, డబ్బు రూపంలో ఆదాయాన్ని పెంచినా అవి కలపేతర అటవీఉత్పత్తుల వంటి ఉమ్మడి వనరులను ప్రజలకు దూరం చేసి పర్యావరణ వ్యవస్థలను దెబ్బ తీస్తాయి. దుష్ఫరిణామాలు స్వల్పకాలంలో కంటికి కనిపించవు. ఒకచోట తగ్గిన ఈడవికి బదులు మరోచోట అటవీకరణ చేయడం వల్ల ప్రయోజనం లేదు. ఎందుకంటే ఈ కృత్రిమ అడవులు జీవవైవిధ్యాలకు నెలవులు కాలేవు. మేము అధ్యయనం చేసిన గ్రామాల్లో సంయుక్త అటవీయాజమాన్యం/సామాజిక అటవీయాజమాన్యాలు అమలు కాలేదు. వీటి అమలుకు ఈప్రాంతం అనువుగా లేదని భావించడమే ప్రధాన కారణం.
- తమ భూముల్లో పెంచే చెట్లు ఆదివాసీ కుటుంబాలకు ఒక ప్రధాన ఆదాయవనరు. వారిలో ఎక్కువ మంది ఏడాదికి రు **2,000** నుంచి రు **12,000** వరకు సంపాదిస్తుండగా కొందరైతే ఎక్కువ మొత్తంలో రు **22,000** నుంచి రు **30,000** వరకు సంపాదిస్తున్నారు. చెట్లు పెట్టుబడి వ్యయంలాంటివి. ఏటా వాటికి పెట్టే ఖర్చు అతి స్వల్పం కాగా వీటి నుంచి ఏటా సొంత వినియోగానికి అవసరమైన ఉత్పత్తులు, ఆదాయం లభిస్తాయి. నిర్వాసితులై వనరులకు దూరం చేయబడే కుటుంబాలకు తృణమో పణమో డబ్బు చేతిలో పెట్టి చేతులు దులుపుకొనే ప్రభుత్వాలు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. విశాఖపట్నంలో రిఫైనరీ, స్మెల్టర్

ప్లాంటులే దీనికి ఉదాహరణ. నిర్వాసితులైన వారికి ఒకో చెట్టుకు ఇచ్చిన పరిహారం కేవలం రు **600**.

- పశువులు, కోళ్ల సొంత ఆహార అవసరాలను తీర్చడమేగాక ఆర్థిక ఇబ్బందులప్పుడు అదనపు ఆదాయం పొందడానికి ఉపయోగపడతాయి. ఇళ్ళలో వస్తువులు కొనడానికి, వైద్యం, చదువులు, ఇళ్ళ మరమ్మతుల వంటి అత్యవసర ఖర్చుల కోసం వీటిని కుటుంబాలు అమ్ముతాయి. భూమిపై ఒత్తిడి పెరగడం వల్ల ఆదివాసులు పశువుల పోషణ సమస్యగా మారింది. ఏకపంట పద్ధతి వల్ల పచ్చికబయళ్ళు తరగిపోయి పశువులకు మేత కరవవుతోంది. పచ్చిక బయళ్ళు వంటి సమష్టి ఆస్తి వనరుల అభివృద్ధికి మరింత పెట్టుబడి అవసరం.

- ఇందిరమ్మ కార్యక్రమం క్రింద ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న పాక్షిక శాశ్వత గృహాలు కుటుంబాలపై కనిపించని ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. లబ్ధిదారులేమీ ఖర్చు చేయనవసరం లేదని ప్రభుత్వం చెబుతున్నా వారి మీద భారంపడుతూనే ఉంది. పునాది కట్టిన తరువాతే మొదటి వాయిదా డబ్బు విడుదల చేస్తారు. ఆ పునాది కట్టడానికి ఆదివాసులు రుణాలు తీసుకుంటారు. ఇందిరమ్మ గృహనిర్మాణ పథకంలో చేరిన బీస్‌పురంలో పలువురు ఆదివాసి కుటుంబాలు ఇంటి మరమ్మతుల కోసం చాలా ఖర్చు పెడుతున్నారు. ఈ ఇళ్ళకు నిర్వహణ, మరమ్మతులకు ఏటా చాలానే ఖర్చవుతుంది. సంప్రదాయ ఇళ్ళే ఉండే నిమ్మల్‌పాడు వంటి గ్రామాల్లో ఇంటి మరమ్మతులకు అవసరమయ్యే వస్తువులు చుట్టుపక్కల అడవుల్లోనే దొరుకుతాయి గనుక డబ్బుల వసరం పెద్దగా ఉండదు. ఇళ్ళ పునాదులు వేయడానికి, ఇళ్ళ నిర్మాణానికి అయ్యే అదనపు ఖర్చుల కోసం బీస్‌పురం గ్రామస్తులు వడ్డీ వ్యాపారుల నుంచి, ఇందిరాక్రాంతి పథం అనే మరో ప్రభుత్వ పథకం క్రింద స్వయం సహాయబృందాల ద్వారా అప్పులు తీసుకున్నారు. పైగా ప్రభుత్వం ప్రారంభించిన పథకాల వెనుక వోట్ల రాజకీయం ఉంటుంది. తరచుగా వాటికి అవరోధాలు ఎదురవుతాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కార్యక్రమం పెరుగుతున్న సిమెంటు, ఉక్కు, ఇసుక ధరలు లబ్ధిదారులపై అదనపు భారంపడటం, అధికారుల్లో అవినీతి, అసంపూర్తి నిర్మాణాలు, బ్యాంకులు సులభంగా రుణాలు ఇవ్వకపోవడం వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటోంది.

- జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఎన్ఆర్ఇజిఎ) కుటుంబాలకు ఒక ముఖ్యమైన ఆదాయ మార్గం. ఈ పథకం క్రింద మరింత పని కల్పిస్తే వలసలు, కూలిపనిమీద ఆదివాసులు ఆధారపడటం తగ్గి వారి ఆదాయాలు పెరుగుతాయి. ఆదివాసి గ్రామాల్లో తాగడానికి, గృహావసరాలకు నీటి సరఫరా పెద్ద సమస్య. భూమి, నీటివనరులు, ప్రకృతి సిద్ధమైన ఊటలు, కుంటలు, వాగుల పరిరక్షణకు చర్యలు తీసుకోవడం ద్వారా ఈ సమస్య తీరుతుంది. ఈ పనులను ఎన్ఆర్ఇజిఎ క్రింద చేపట్టాలి. మేము అధ్యయనం జరిపిన రెండు ప్రదేశాలలో ప్రస్తుతం గ్రామస్తులు ఈ పథకం క్రింద పనిచేస్తున్న రోజులు చాలా తక్కువ. వారికి లభించే వేతనాల మధ్య వ్యత్యాసం కూడా లా ఉంది. పనిని, కనీస వేతనాన్ని డిమాండు చేయడానికి తమకు గల హక్కుల గురించి గ్రామస్తులకు అవగాహన లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఎన్జీవోలు చురుగ్గా ఉన్న చోట అవి కుటుంబానికి **100** రోజుల పని లభించేటట్లు చూస్తున్నాయి. మిగతాచోట్ల అలా జరగడం లేదు, ఉపాధి పథకం అమలు, పర్యవేక్షణ లోపభూయిష్టంగా ఉంటోంది. ఏడాదికి వర్షాకాలంలో ఒకే ఒక పంట పండించే బీస్‌పురం వంటి చోట్ల ఖాళీగా ఉండే గ్రామస్తులకు ఉపాధి కల్పిస్తూ అభివృద్ధి పనులు చేపట్టేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయి.

- అధ్యయనం జరిపిన ప్రాంతాల్లో డిఆర్‌డిపోలలో ఆహార వస్తువుల కొనుగోలుపై (బియ్యం మినహా) గిరిజన కుటుంబాలు వెచ్చించే డబ్బు చాలా తక్కువని తేలింది. వార తమ భూముల్లో ఆహారపంటలను పండించి వాటిని ఇంట్లో వాడకానికి దాచుకోవడం దీనికి కారణం. కూరగాయలు, దుంపలు, పళ్ళు కూడా వారికి అడవిలోనే దొరుకుతాయి. ఇతర సమస్యల వల్ల కూడా ఆదివాసులు డిఆర్‌డిపోల మీద ఎక్కువగా ఆధారపడరు. ఈ డిపోలకు వెళ్ళడానికి దారి సరిగా లేకపోవడం, సరుకులు ఉండకపోవడం, దుకాణాలు నిర్వహించే సిబ్బంది తక్కువగా ఉండటం, ఈ దుకాణాల వేళలు సరిగా ఉండకపోవడం, సరుకులను నల్లబజారుకు మళ్ళించడం, ఎక్కువ ధర వసూలు చేయడం మొదలైనవి వారు ఎదుర్కొనే ఇబ్బందుల్లో కొన్ని. అదివాసీలు బియ్యం/ఉప్పు వంటి నిత్యావసరాలను కొనడానికి చాలా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.

- కేవలం నగదు లావాదేవీల ప్రకారం చూస్తే గిరిజన కుటుంబాల ఆదాయవ్యయాలకు పొంతన ఉండదు. అయితే ఆహారం, వంటచెరకు, కలప, ఔషధాల వంటి వారి ఇంటి అవసరాల్లో అధిక భాగాన్ని వ్యవసాయం, అడవులే తీరుస్తాయన్న విషయాన్ని గుర్తించడం ముఖ్యం. వీటికి వాళ్ళ మీ డబ్బు ఖర్చు చేయరు. పిడిఎస్ నుంచే కొనే వస్తువులపై వారు వెచ్చించేది చాలా స్వల్పం. వస్తుమార్పిడి పద్ధతి కూడా అమల్లో ఉంది. ఉదాహరణకు చింతపండు ఇచ్చి దానికి బదులుగా బెల్లం తీసుకుంటారు. మున్ముందు చేతికొచ్చే పంట, చెట్ల నుంచి వచ్చే ఫలసాయం, తాము సేకరించబోయే అటవీఉత్పత్తులను తాకట్టుగా పెట్టి అప్పులు తీసుకుంటారు. సుస్థిర జీవనోపాధి మార్గాలను పరిశీలించేటప్పుడు సహజవనరులపై వారు ఇలా ఆధారపడటాన్ని, వారి జీవనాధార వ్యవసాయాన్ని పరిగణనలోకి తీసుకోవడం అవసరం. స్థానిక మార్కెట్‌లు అయిన సంతలు ఆదివాసిల ఆర్థికజీవనంలో ఒక ముఖ్యమైన భాగం. ప్రతి కుటుంబం వస్తువుల అమ్మకం, కొనుగోలు, మార్పిడికి సంతను ఉపయోగించుకుటుంది. ఈ మొత్తం లావాదేవీలకు నగదు రూపంలో విలువ కడితే చాలా ఎక్కువగానే ఉంటుంది.

గిరిజన ప్రజల జీవితం భూమి, నీటివనరులు, అడవులతో విడదీయరాని విధంగా ముడిపడి ఉంది. వనరుల పరిరక్షణ, దిగుబడులను మెరుగుపరిచేందుకు అభివృద్ధి చర్యలు, వనరల సుస్థిరవినియోగానికి ప్రోత్సాహం వీటికి ప్రాధాన్యం ఇవ్వాలి. సరైన మార్కెట్ సదుపాయాలు కల్పిస్తే వారు తమ ఉత్పతుల్తకు గిట్టుబాటు ధరలు పొందగలరు. ఈ ప్రాంతం ప్రకృతిరమణీయతకు ప్రసిద్ధి గనుక పర్యాటకుల సంఖ్య కూడా అధికమే గనుక ఈ ప్రాంతంలో పర్యావరణ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఆదివాసీలను భాగస్వాముల్ని చేసే సహజవనరులను పరిరక్షించినటేకట గాక అదనపు ఆదాయాన్ని కల్పించినట్లు అవుతుంది. నిమ్మల్‌పాదులో బిర్లాపెరిక్లేజ్ కాల్సైట్ గనికి రోడ్డు వేసి అదేదో గిరిజనుల్ని ఉద్ధరించడానికన్నట్లు తప్పుడు ప్రచారం చేసుకున్న ప్రభుత్వం ఈటువంటి గిమ్మిక్కులకు స్వస్తి చెప్పి ఆదివాసుల జీవితాన్ని మెరుగుపరిచేందుకు వారి విద్యా వైద్య సౌకర్యాల అభివృద్ధికి, ప్రాథమిక సౌకర్యాల కల్పనకు సమగ్ర చర్యలు చేపట్టాలి. 1992-94 మధ్య మైనింగ్, రోడ్డు నిర్మాణాలకు వ్యతిరేకంగా ప్రజలు చేసిన ఉద్యమాన్ని "అభివృద్ధి వ్యతిరేకంగా"జరిగిన ఉద్యమంగా ప్రభుత్వం చిత్రీకరించింది. స్థానిక గ్రామాల కోసం, ప్రజలకు రావాణా సౌకర్యం కల్పించడం కోసం రోడ్డును నిర్మించినట్లు ప్రచారం చేసింది. కానీ ఈ రోడ్డు వేసి 20 ఏళ్ళు దాటిని ఇంతవరకు ఇక్కడ ప్రజారవాణా సదుపాయంలేకపోవడాన్ని బట్టి ఇది మైనింగ్ కంపెనీ కోసం వేసిన రోడ్డు తప్ప ప్రజల కోసం వేసిందికాదని స్పష్టమువుతుంది. నిమ్మల్‌పాదు, నాది చుట్టు పక్కట గ్రామాలకు ఇంకా ప్రభుత్వ పాఠశాల లేకపోవడం గమనార్హం.

నగదు ఆదాయాలు లేదా వేతన ఉపాధి పెంపు ఆదివాసుల జీవితాలు మెరుగపడతాయని చెప్పలేము. సంప్రదాయక వ్యవసాయ, అటవీ పద్ధతుల ప్రాధాన్యాన్ని గుర్తించి వారి మనుగడకు అవి సుస్థిర మార్గాలుగా ఉపయోగపడతాయని గ్రహించాలి. ప్రభుత్వం చేపట్టే ఏ అభివృద్ధి కార్యక్రమాలైనా వీటికి అనుగుణంగానే ఉండాలి.

## భాగం 2: కోరాపుట్ జిల్లాలో బాక్సైట్ మైనింగ్ ఫలితంగా స్థానిక ప్రజల నిరాశ్రయతపై ప్రభావాల గురించి ఉదాహరణాత్మక అధ్యయనం[6]

### జిల్లా నేపథ్యం :

ఒరిస్సా రాష్ట్రంలో దక్షిణాన ఉన్న కోరాపుట్ జిల్లా గిరిజనులు అధికంగా ఉన్న అడవులతో, ఖనిజ నిక్షేపాలతో కూడి ఉన్న జిల్లా. ఇది 17.4డిగ్రీలు - 20.7 డిగ్రీలు ఉత్తర అక్షాంశం, 81.24.4 డిగ్రీలు - 84.2 డిగ్రీలు తూర్పు రేఖాంశాల మధ్య ఉంది. దీనికి తూర్పున రాయగడ జిల్లా (ఒరిస్సా), శ్రీకాకుళం (ంధ్రప్రదేశ్), పశ్చిమాన బస్సర్ జిల్లా (మధ్యప్రదేశ్), ఉత్తరాన నౌరంగ్‌పూర్ జిల్లా (ఒరిస్సా), దక్షిణాన విజయనగరం, విశాఖపట్నం జిల్లా (ఆంధ్రప్రదేశ్)లు ఉన్నాయి.

జిల్లా మొత్తం విస్తీర్ణం 8,379 చదరపు కిలోమీటరు. సముద్రమట్టానికి ఎత్తు 1000మీటర్లు. సగటు వర్షపాతం 1522 మిల్లీమీటర్లు. ఉష్ణోగ్రతల 12 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 38 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు ఉంటాయి. గాలిలో తేమ ఆగస్టు,

[6] The data for this case study was collected primarily for a parallel study conducted in 2009-10 on the impacts of mining on children. Dhaatri-Samata and HAQ. 2010. India's childhood in the 'pits': A report on the impacts of mining on children in India. Dhaatri Resource Centre for Women and Children-Samata, Visakhapatnam, Andhra Pradesh and HAQ: Centre for Child Rights, New Delhi.

మాచ్‌కుండ్ ఈ జిల్లా మీదుగా ప్రవహించే ముఖ్యనదులు. 500 అడుగులనుంచి 3000 అడుగుల ఎత్తు ఉండే ఉపరితలం ఆధారంగా జిల్లాను నాలుగు విశిష్ట సహజ విభాగాలుగా జిల్లాను విభజించారు. జిల్లాలో 70 శాతం భూభాగంలో ఏదో ఒక స్థాయిల్లో అడవులు ఉన్నాయి. ఈనాడు జిల్లాలో 1410 చదరపు కిలోమీటర్లు లేదా 16.8 శాతం అడవులు ఉన్నాయి.

జిల్లా మొత్తం జనాభా 11,77,954 కాగా అందులో ఆదివాసిలు 5,85,830. అంటే 50.66 శాతం. వీరిలో అత్యధికులు షెడ్యూలు ప్రాంతంలో నివసిస్తున్నారు. ప్రజలు అతి పేదవారు. అన్నరంగాల్లో వెనుకబడి ఉన్నారు. రాష్ట్రంలోని 62 గిరిజన తెగల్లో 52 తెగలవారు జిల్లాలో నివసిస్తున్నారు. వీరిలో బోండాలు, పరోజాలు, కోయలు వంటి అత్యంత ఆదిమజాతులు ఉన్నాయి. పరిపాలనాపరంగా జిల్లాలో 14 బ్లాకులు ఉన్నాయి.

కోరాపుట్ ఖనిజ వనరులు సమృద్ధిగా ఉన్న జిల్లా. దేశంలోని భారీ బాక్సైట్ నిక్షేపాల్లో కొన్ని ఇక్కడ ఉన్నాయి. ప్రధానంగా ఐదు చోట్ల – పంచపత్మాలి, పోతంగి, బలద, మలిపర్బద్, కొడింగమాలి –లలో బాక్సైట్ నిక్షేపాలు కేంద్రీకృతమై ఉన్నాఇయ. పంచపత్మాలి, మలిపర్బత్‌లలో బాక్సైట్ మైనింగ్ జరుగుతోంది. ఇందులో పంచపత్మాలి దేశంలోని అతి పెద్ద బాక్సైట్ (ఓపెన్‌కాస్ట్) గని. ఇక్కడ ఏడాదికి 48 లక్షల టన్నుల బాక్సైట్ వెలికితీస్తున్నారు. ఈ మైనింగ్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నాల్కో కంపెనీ ఈ మైనింగ్ నిర్వహిస్తోంది. కేంద్రప్రభుత్వ రంగసంస్థగా 1981లో ఏర్పాటైన నాల్కో ఈనాడు ఆసియాలోనే అతి పెద్ద సమీకృత అల్యూమినియం సముదాయం. పంచపత్మాతిలో వెలికితీసిన ముడి ఖనిజాలని కన్వేయర్ బెల్ట్ ద్వారా 14.6 కిలోమీటర్ల దూరంలో దమన్‌జోడి పట్టణం (కోరాపుట్ జిల్లానే)లో ఉన్న రిఫైనరీకి తీసుకువెళ్ళి శుద్ధి చేసి అల్యూమినాగా మారుస్తారు. అంగుల్ జిల్లాలోని సొంత విద్యుత్‌కేంద్రం, స్మెల్టర్ ప్లాంట్‌లు ఈ అల్యూమినాను అల్యూమినియంగా మారుస్తాయి. విశాఖపట్నంలో నాల్కో నిర్మించిన యాంత్రికృతి నిల్వ సందుపాయాలు ఓడల్లోకి ఎక్కించే వ్యవస్థలు లోహాన్ని పెద్దమొత్తంలో ఎగుమతి చేయడానికి, శుద్ధి ప్రక్రియకు అవసరమైన కాస్టిక్ సోడాను దిగుమతి చేసుకోవడానికి ఉపయోగపడతాయి. స్థానిక ప్రజలకు ఆర్థిక సౌభాగ్యం కలుగుతుందని, జీవితాలు మెరుగుపడతాయని చెప్పి ఇక్కడ మైనింగ్ ప్రాజెక్టులను చేపట్టారు.

అయితే పంచపత్మాలిలో మైనింగ్, దమన్‌జోడిలో రిఫైనరీతో సహా కోరాపుట్ జిల్లాలో నాల్కో నిర్వహించే వివిధ కార్యకలాపాలు తీవ్రసామాజిక, ఆర్థిక, పర్యావరణ ప్రభావాలను చూపాయి. ఇప్పటికీ కొనసాగుతున్న సమస్యలు నిరాశ్రయత, అసంపూర్ణ పరిహారం/పునరావాసం.

## నిరాశ్రయత, పరిహారం/పునరావాసం

నాల్కో కార్యకలాపాల కోసం కోరాపుట్ జిల్లాలో మొత్తం సేకరించిన ప్రాంతం 4,070.63 హెక్టార్లు (10,058.76 ఎకరాలు). దీనిలో 172.92 హెక్టార్లు (427.30 ఎకరాలు) గనులకోసం, 1067.94 హెక్టార్లు (2,638.96 ఎకరాలు) టౌన్‌షిప్ కోసం కాగా 2829.76 హెక్టార్లు (69992.50 ఎకరాలు) ప్లాంటు కోసం. సేకరించి భూమిలో 2805.40 హెక్టార్లు (6932.51 ఎకరాలు) అంటే 4094 శాతం ప్రభుత్వభూమి, 2834.56 హెక్టార్లు (7004.35 ఎకరాలు) లేదా 41.36 శాతం వ్యవసాయ భూమి. ఆదాయం లేని నెలల్లో గ్రామస్తులు ఈ భూమిలోని చెట్ల నుంచి వచ్చే పళ్ళు, గింజలు, ఆకులు, పూలపై ఆధారపడతారు. ఈ భూముల్ని 70 గ్రామాల ప్రజలు తమ పారిశుధ్య అవసరాలకు ఉ పయోగిస్తారు.

నిర్వాసితుల గురించి రకరకాల అంచనాలు ఉన్నాయి. ప్రాజెక్టు బాధిత వ్యక్తులు (పిఏపిలు) నుంచి నేరుగా సేకరించిన





బాక్సైట్ మైనింగ్ జరిగే గాలికొండలోని అటవీవాలుప్రాంతాలు. ఈ అధ్యయనం జరిపిన టీన్‌పురం ఇటువంటి ఒక కొండవాలవాలులోనే ఉంది.

70 గ్రామాల ప్రజలు తమ పారిశుధ్య అవసరాలకు ఉపయోగిస్తారు.

నిర్వాసితుల గురించి రకరకాల అంచనాలు ఉన్నాయి. ప్రాజెక్టు బాధిత వ్యక్తులు (పిఏపిలు) నుంచి నేరుగా సేకరించిన సమాచారం ప్రకారం కోరాపుట్ జిల్లాలో మైనింగ్ రిఫైనరీల చుట్టుపక్కల మొత్తం 26 గ్రామాల ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బాధితులయ్యారు (నారాయణపట్నం, కోరాపుట్, దస్మంతపూర్, సురబేదు, పోతంగి, సెమ్లిగూడ, లక్ష్మీపూర్ బ్లాకులో ఈ గ్రామాలు ఉన్నాయి). 597 కుటుంబాలు భూములు, ఇళ్ళు కోల్పోయి నేరుగా నిర్వాసితులయ్యారు. ప్రాజెక్టు వల్ల తీవ్రంగా ప్రభావితమైన గ్రామాలుగా పరిగణించబడే అమలబాడి, చంపాపదర్, దమన్‌జోడి, గౌడగూడ, జానిగూడ, మరిచిమల, పుట్సిల్‌లలో ఈ పరిశోధన జరిగింది. అయితే నిరాశ్రయులు చెప్పినదాన్ని బట్టి తాజాగా నాల్కో వల్ల నిరాశ్రయుమైన కుటుంబాల సంఖ్య 631. ఒక కథనం ప్రకారం దమన్‌జోడిలో 19 గ్రామాలకు చెందిన 3,000 మంది నిరాశ్రయులయ్యారు. వీరిలో 15 గ్రామాలలో 610 కుటుంబాలకు చెందిన 2,368 మంది పూర్తిగా నిరాశ్రయులు కాగా నాలుగు గ్రామాలలోని 178 కుటుంబాలకు చెందిన 736 మంది పాక్షికంగా నిరాశ్రయులయ్యారు. గనులశాఖ మంత్రి 2010 మార్చిలో ఒక ప్రకటన చేస్తూ దమన్‌జోడిలో 600 కుటుంబాలు నిరాశ్రయులయ్యారని, వారిలో 598 కుటుంబాలకు రెండు పునరావాస కాలనీలలో పునరావాసం కల్పించామని, మిగిలిన రెండు కుటుంబాలు తమ సొంత గ్రామాల్లోనే ఉంటామన్నాయని చెప్పారు.

నిరాశ్రయులైన వారికి రెండు శిబిరాలలో పునరావాసం కల్పించారు. ఇవి ఒకటి అమలబాడిలోను, ఇంకొకటి చంపాపదర్‌లోను ఉన్నాయి. చంపాపదర్ శిబిరం కంపెనీ టౌన్‌షిప్‌కు చాలా దూరంలో ఉండగా అమలబాడి దగ్గరే ఉంటుంది. నాల్కో మొదట చేపట్టిన పునరావాస కార్యక్రమం ప్రకారం 597 కుటుంబాలను నిరాశ్రయులుగా గుర్తించారు. వారిలో 441 కుటుంబాలను అమలబాడి నిర్వాసితుల శిబిరంలో పునరావాసం కల్పించారు. ప్రాజెక్టు వల్ల ప్రభావితమయ్యే 13 గ్రామాల వారికి పునరావాసం కల్పించడానికి ఉద్దేశించింది ఈ శిబిరం. ఈ శిబిరంలో తరువాత మరో 156 కుటుంబాలకు స్థానం కల్పించారు. దీంతో ఇక్కడ పునరావాసం పొందిన మొత్తం కుటుంబాల సంఖ్య 597కు పెరిగింది. ఖోరగూడ, చంపాపదర్ గ్రామాల్లో నిర్వాసితుల కోసం ఏర్పాటు చేసిన చంపాపదర్ నిర్వాసిత శిబిరంలో మొదట 75 కుటుంబాలకు పునరావాసం కల్పించారు. ప్రస్తుతం ఈ శిబిరంలో 200 కుటుంబాలు నివసిస్తున్నాయి. నాల్కో ఈ కుటుంబాల కోసం 10 అడుగుల వెడల్పు, 10 అడుగుల పొడవు ఉన్న (10×10) ఇళ్ళను నిర్మించింది. పునరావాసం ఎక్కడా అమలు జరగలేదు గనుక తమ ఇళ్ళను కట్టుకోడానికి, చాలీచాలని గదుల్ని పెంచుకోవడానికి బాధితులు సొంత డబ్బే ఖర్చు చేయాల్సి వచ్చింది. ఆదివాసీల సంప్రదాయక నివాసాల్లో పశువులకు, వ్యవసాయోత్పత్తులు ఆరబోసుకోవడానికి, నిల్వ చేసుకోడానికి స్థలం , చిన్న చిన్న కూరగాయలు పెంచుకోడానికి స్థలంఇవన్నీ భాగంగా ఉండేవి. కానీ, నిర్వాసిత శిబిరాల్లో కేటాయించిన ఇళ్ళలో మనుషులకే సరిపడా స్థలం లేదు. వారి రోజువారీ ఆహారంలో అంతకుముందు ఉన్న వైవిధ్యం పోయింది. స్థలం లేకపోవడం, పచ్చికబయళ్ళు, మేతకొరత కారణంగా పశుపోషణ అసాధ్యమయ్యింది. నిర్వాసిత శిబిరాల్లో పశువులు అంతగా కనిపించవు. ఇంట్లో వినియోగానికి వంటచెరకు సేకరించడం పెద్ద సమస్యగా మారింది.

రెండు నిర్వాసిత శిబిరాల్లో మౌలిక నీటివసతి మాత్రమే కల్పించారు. పాక్షికంగా ప్రభావితమైన కొన్ని గ్రామాల్లో బోరుబావులు, ట్యాపులు ఉన్నా చాలా కుటుంబాలు రోజువారీ ఇంటి అవసరాలకు వాగులు, నదిమీదే ఆధారపడతాయి. మండువేసవిలో నీటిఎద్దడి తీవ్రంగా ఉంటుంది. ఈ గ్రామాలకు చెందిన బాధితులకు కంపెనీ ఎటువంటి వైద్యసేవలు అందించదు. తాగునీరు, విద్యుత్తు, విద్య వంటి మౌలిక సౌకర్యాలను కూడా కంపెనీ నామమాత్రంగా కల్పిస్తున్నది.

నష్టపరిహారంగా మొత్తం రు 1,48,73,474.52 చెల్లించినట్లు చెబుతున్నారు. ప్రభావిత గ్రామాల్లో అత్యధిక భాగం సారవంతమైన భూముల్ని కోల్పోయాయి. దమన్‌జోడిలో ఎక్కువ కుటుంబాలు నిరాశ్రయులు కావడం, భూమి కోల్పోవడం జరిగింది. ఈ గ్రామంలో వరి పండే మాగాణికి ఎకరానికి రు 3,300, మెట్టభూమికి రు 1100 చొప్పున నష్టపరిహారం చెల్లించారు. పుట్సిల్ అనే మరో గ్రామంలో ఒకో కుటుంబానికి ముట్టిన సగటు పరిహారం ఎకరానికి రు 13000. మర్చిమాల గ్రామంలో భూముల్ని మాత్రమే కోల్పోయిన 50 కుటుంబాలకు లభించిన సగటు పరిహారం ఎకరానికి రు 1500. జానిగూడ గ్రామంలో నాల్కో 240 ఎకరాలకు పైగా భూమిని తీసేసుకుంది గాని ప్రజలకు ప్రత్యామ్నాయ జీవనోపాధిని దేన్నీ చూపించలేదు. సగటున ఎకరానికి కేవలం రు 15000 చొప్పున పరిహారం

చెల్లించింది.

ఆ నష్టపరిహారం కూడా భూములపై పట్టాలు ఉన్న రైతులకే ఇచ్చారు. పట్టాలు లేని ఆదివాసి, దళిత కుటుంబాలు తమకు గల ఏకైక ఉపాధిని కోల్పోయారు. వారిప్పుడు పొలాల్లో కూలీలుగా, పశువులను మేపుకొంటూ, నిర్మాణరంగంలో రోజుకూలీలుగా కాలం గుడుపుతున్నారు. అమలబాడి గ్రామం విషయానికొస్తే నిర్వాసితుల కోసం అప్పటికే అక్కడ నివసిస్తున్న వారిని నిరాశ్రయుల్ని చేశారు. ఉమ్మడి వనరులకు ఏ నష్టపరిహారం చెల్లించలేదు. చెట్టుకు ఒక్కోదానికి కేవలం రు 150 ఇచ్చారు. చర్చలు జరిపే తెలివితేటలు, అవగాహన లేని నిర్వాసితులు సరైన పునరావాసాన్నిగాని, నష్టపరిహారాన్నిగాని సాధించలేకపోయారు. సాధారణ మార్కెట్ గురించిన పరిజ్ఞానం లేక ఆదివాసులు తీవ్రంగా నష్టపోయారు. నష్టపరిహారంగా అందిన ఆ కాస్త నగదునూ పాతబాకీలు తీర్చడానికి, రోజువారీ వస్తువులు కొనడానికి, వినిమయ వస్తువులకు వెచ్చించారే గాని ఉత్పాదక ఆస్తులపై పెట్టుబడి పెట్టలేదు.

భూమి, ఇల్లు రెండింటినీ కోల్పోయిన కుటుంబాలలో పెద్దకొడుక్కి మాత్రమే ఉద్యోగం ఇచ్చారు. ఈ ఉద్యోగాలూ పాక్షిక నైపుణ్యం లేదా నైపుణ్యం లేని డ్రైవర్లు, ఆపరేటర్లు, మెషిన్ల మీద హెల్పర్లు, కూలీల వంటివే. కంపెనీ ఏర్పాటైన ఈ పాతికేళ్ళలో కేవలం ఏడుగురే పాక్షిక నైపుణ్యం (సెమీస్కిల్డ్) కార్మికుల నుంచి నైపుణ్యం గల (స్కిల్డ్) కార్మికులుగా ప్రమోషన్ పొందారు. ఇలా ఉద్యోగాలు పొందని వారు ప్రైవేటు కాంట్రాక్టర్ల క్రింద రోజుకూలీలుగా పనిచేస్తున్నారు. ఉద్యోగాలు పొందిన నిర్వాసితుల్లో 108 మంది చనిపోగా 20 మందికి పైగా రిటైరయ్యారు. ఈ కుటుంబాల్లో ఒక్కరికీ మళ్ళీ ఉద్యోగం ఇవ్వలేదు. నిర్వాసితుల కథనం ప్రకారం ఇప్పటివరకు 20 మంది స్త్రీలు కంపెనీలో పనిచేస్తున్నారు. చంపాపదర్ నిర్వాసితుల శిబిరంలో 75 నిర్వాసిత కుటుంబాలకు 59 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. వీరిలో ఏడుగురు ఎస్సిలు కాగా మిగిలినవారు ఒబిసిలు. అమలబాడి నిర్వాసిత శిబిరంలో 597 నిర్వాసిత కుటుంబాలకుగాను కేవలం 200 మందికే కంపెనీ ఉద్యోగమిచ్చింది. పుత్సల్ గ్రామంలో 18 కుటుంబాలు భూమి, ఇల్లు రెండూ కోల్పోగా వారందరికీ ఉద్యోగాలిచ్చారు. మర్చిమాల గ్రామంలో 50 కుటుంబాలకు పైగా నష్టపోగా భూమి, ఇల్లు రెండూ కోల్పోయిన ఒకే వ్యక్తికి ఉద్యోగమిచ్చారు. ఇక్కడ కూడా బాగా నష్టపోయింది ఆదివాసీలే. ఎందుకంటే వారికి మార్కెట్‌లో కూలిరేట్ల గురించి తెలియదు. నిరక్షరాస్యత శాతం ఎక్కువగా ఉండటం వల్ల కూడా వారు బాగా దెబ్బతిన్నారు.

## ప్రభావిత గ్రామాల్లో నివసించే పిల్లల విద్యాస్థాయి

అధ్యయనం జరిపిన గ్రామాల్లో మేము సందర్శించిన అంగన్‌వాడిలు దయనీయస్థితిలో ఉన్నాయి. పిల్లల్లో పోషకాహార లోపం స్పష్టంగా కనిపించింది. గౌదగూడలోని మూడు అంగన్‌వాడిలో ఒకటైన పరజవీధిలోని అంగన్‌వాడిలో 5 ఏళ్ళలోపు పిల్లలు 51 మందిఉన్నట్లు అక్కడి కార్యకర్త చెప్పారు. వరిలో 11 మంది పిల్లలు మూడో గ్రేడు పోషకాహారం లోపంతో, 12 మంది పిల్లలు ఒకటో గ్రేడు పోషకాహార లోపంతో బాధపడుతుండగా 10 మంది సాధారణ స్థాయిలో, మిగిలిన 18 మంది పూర్తి స్థాయి పోషకాహారలోపంతో ఉన్నారు. అంగన్‌వాడిలో సదుపాయాలు అంతంతమాత్రం కావడంతో చాలా కొద్దిమంది పిల్లలే అక్కడికి రోజూ వస్తున్నారు. అప్పుడప్పుడు నాల్కో నిర్వహించే ఆరోగ్యశిబిరాలు తప్పించి ఆరోగ్యసదుపాయాలు మృగ్యం. కొందరు టిబితో బాధపడుతున్నట్లు కూడా అంగన్‌వాడి కార్యకర్తలు చెప్పారు గాని కచ్చితమైన వివరాలు ఇవ్వలేకపోయారు. జానిగూడలో ఒక అంగన్‌వాడి కేంద్రం ఉందిగాని కార్యకర్త వేరే గ్రామం నుంచి అప్పుడప్పుడు వచ్చిపోతుంటారు. చంపాపదర్‌లో ఒక అంగన్‌వాడి ఉన్నప్పటికీ సరిగ్గా పనిచేయడం లేదు.

ఇక్కడ నాల్కో రెండు పాఠశాలల్ని నడుపుతోంది. ఒకటి ఢిల్లీ పబ్లిక్ స్కూలు అనే ఇంగ్లీషు మీడియం స్కూలు. కరంపెనీ పెట్టిన స్కూళ్ళు దాని సిబ్బంది పిల్లలకు, అధికారుల పిల్లలకే తప్ప స్థానిక బాధితుల కోసం కదని స్పష్టమవుతోంది. అందువల్ల నిర్వాసిత, ప్రభావిత ఆదివాసీ, దళిత కుటుంబాల పిల్లలెవరూ ఈ స్కూళ్ళలో కనిపించరు. ఈ స్కూళ్ళు కంపెనీ ఉద్యోగులు నివసించే టౌన్‌షిప్‌కు దగ్గరగా ఉంటాయి. బాధితులు, నిర్వాసితులు నివసించే కాలనీలు అక్కడికి చాలా దూరంగా ఉంటాయి. అక్కడినతుంచి నమ్మకమైన రవాణా సౌకర్యాలు ఉండవు. పిల్లలు కూడా పాఠ్యాంశాలను తట్టుకోలేక హైస్కూలు స్థాయికే బడి మానేసి పొలం పనులకు, పశువులు కాయడానికో వెళ్ళిపోతున్నారు. పైగా ఆదివాసీ, దళిత పిల్లలకు, అధికారుల పిల్లలకు మధ్య ఉండే సామాజిక, సాంస్కృతిక అంతరాలు కూడా స్థానికుల పిల్లలను ఈ పాఠశాలలకు రానీకుండా అడ్డుపడుతున్నాయి. చాలామంది నిర్వాసితుల పిల్లలు సౌకర్యాలు మృగ్యమైన ప్రభుత్వపాఠశాలలో ఇద్దరు రెగ్యులర్ టీచర్లు, ఒక తాత్కాలిక టీచరు ఉన్నారు. అయితే ఒక్క హెడ్‌మాస్టర్

ఒక్కరే రోజూ పాఠశాలకు వస్తారని గ్రామస్తులు చెప్పారు. స్కూలు భవనం కూడా శిథిలావస్థలో ఉండి ఎటువంటి సౌకర్యాలకు నోచుకోలేదు. అధ్యయనం జరిపిన గ్రామాల్లో మధ్యలోనే బడి మానేసేవాళ్ళ సంఖ్య చాలా ఎక్కువగా ఉంది.

## బాలకార్మికులు

ఇక్కడి ప్రజలకు మౌలిక విద్యాసౌకర్యాలు, జీవనోపాధి అవకాశాలు, భూవనరులు మైనింగ్ వల్ల క్షీణించాయనడానికి బాలకార్మికుల సంఖ్య పెరగడమే స్పష్టమైన సంకేతం. ఈ నిరశాజనక పరిస్థితి వల్ల పిల్లలు బడులు మానేసి కుటుంబపోషణకోసం పనులకు వెళుతున్నారు. టౌన్‌షిప్‌లో బాలకార్మికులకు ఉన్న డిమాండు కూడా ఇందుకు దోహదం చేసింది. ఉద్యోగుల కుటుంబాలలో ఎంతోమంది స్థానిక బాలికలు పనిమనుషులుగా చేస్తున్నారు. స్కూళ్ళలో అరకొర వసతుల వల్ల తాము పదోతరగతి కూడా పూర్తిచేయలేకపోతున్నామని అక్కడి పిల్లలు చెప్పారు. ఎవరో కొద్దిమంది తప్ప కాలేజి వరకు వెళ్ళేవాళ్ళు లేకపోవడంతో వారంతా లారీ డ్రైవర్లు, క్లీనర్లుగానో, ఆటోడ్రైవర్లుగానో, ప్రైవేటు బస్సుల డ్రైవర్లుగానో, చిన్నచిన్న కొట్లలో వ్యాపారాల్లో పనివాళ్ళు, గుమాస్తాలుగానో పనిచేస్తున్నారు. (పట్టిక 15: కోరాపుట్ జిల్లాలో అధ్యయనం చేసిన జిల్లాలో బాలకార్మికులు, బడిమానేసిన పిల్లలకు సంబంధించిన కొన్ని వివరాలు).

నాల్కో కంపెనీ వాతవరణంలో బాలకార్మికులు లేకపోయిన కంపెనీ చుట్టుపక్కల వీరు కేంద్రీకృతమయ్యారు. స్థానికుల కథనం ప్రకారం దమన్‌జోడిలో వివిధపనుల్లో **500-600** మంది పిల్లలు ఉన్నారు. వలస ప్రజల్లో ఎక్కువ మంది దమన్‌జోడికి అనుబంధంగా ఉన్న మతాల్‌పట్ మురికివాడల్లో నివసిస్తున్నారు. చంపాపదర్ నిర్వాసిత శిబిరానికి చెందిన బాలబాలికలు ఇద్దరూ కాంట్రాక్టర కింద కూలీలుగా చేస్తున్నారు. **30-40** మంది **18** ఏళ్ళలోపు మగపిల్లలు కాంట్రాక్టర్ల దగ్గరో, ఇళ్ళలో పనిమనుషులుగానో చేస్తున్నరు. అమలబాడిలో కూడా పల్లలు మైనింగ్ టౌన్‌షిప్‌లో కూలీలుగా పనిచేస్తున్నారు. వీరిలో ఎక్కువమంది తండ్రి లేని కుటుంబాల నుంచి వచ్చినవారే. మిగిలిన గ్రామాల్లో సైతం ఇదే పరిస్థితి. పుత్సిల్‌లో చాలా కొద్దిమంది పిల్లలు పనులకు వెళుతుండగా గౌడగూడలో **50** మందిపైగా, జానిగూడలో పెద్ద సంఖ్యలో దాదాపు **150** మంది పిల్లలు బడి మానేసి పనులకు వెళు తున్నారు.

చాలామంది పిల్లలు హెూటళ్ళు, దాబాలు, చిల్లరదుకాణాల్లో పనిచేస్తున్నారు. కనీస అంచనాల ప్రకారం **500-1000**మంది ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు చెందిన బాలకార్మికులు లక్ష్మీపూర్, కాకిరిగూమ, దమన్‌జోడి పట్టణం, సెమిలిగూడ, పోతంగి ప్రాంతాల్లో పనిచేస్తున్నారు. అనేకమంది యువకులు జీవనోపాధిని వెదుక్కుటూ చెన్నై, ముబాయి, హైదరాబాద్ నగరాలకు వలసపోయారు.

## ఆరోగ్యం, పర్యావరణ భయాలు

మైనింగ్ వల్ల నీరు, గాలి తీవ్రంగా కలుషితమైనట్టు స్థానికులు తెలిపారు. తీవ్రంగా ప్రభావితమైన గ్రామాలు ముటుండి, కరాజిగూడ, బితర్‌గూడ, లచ్చువాని, గౌడుగూడ. ప్రజలు ఎదుర్కొంటున్న ఒక పెద్ద సమస్య నీటి ఎద్దడి. నీటికోసం మహిళలు, పిల్లలు చాలా దూరం నడవాల్సి వస్తోంది. మైనింగ్ వల్ల పంచపత్మాలి కొండల్లో ఉండే సహజమైన నీటి వాగులు ఎండిపోయాయని, ఏడాదిపొడవునా సాగే వాగుల్లో నీరు అడుగంటుతుందని ప్రజలు చెప్పారు. దీనివల్ల ఇంటి అవసరాలకు, వ్యవసాయానికి కూడా నీరు – ముఖ్యంగా వేసవిలో –కరవవుతోంది. గనుల నుంచి విడిచే వ్యర్థజలాలు, జనాభా పెరగడం వల్ల తయారయ్యే మురుగునీరుకలవడం వల్ల స్థానిక నీటివనరులు కలుషితమవుతున్నాయని స్థానికులు వాపోయారు. దీంతో అతిసారం, చర్మవ్యాధుల వంటి నీటి సంబంధ వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధులు కూడా ప్రబలుతున్నట్టు స్థానికులు, యూనియన్ నాయకులు చెప్పారు. అయితే దాన్ని వైద్యవర్గాల నుంచి ధ్రువీకరించుకోవలసి ఉంది. పుత్సిల్ గ్రామం నుంచి **18** మందికి నాల్కోలో ఉద్యోగాలు ఇవ్వగా వారిలో **10** మంది చనిపోయారు. వారికి చికిత్స చేసిన నాల్కో ఆస్పత్రి నివేదికలనుబట్టి వారు క్యాన్సర్‌తోనే చనిపోయని గ్రామస్తులు తెలిపారు. జానిగూడ గ్రామంలో మా అధ్యయనం సమయంలో రోజు కూలీలలో **30-40** టిబి కేసుల్ని గుర్తించడం జరిగింది. తమ తాగు నీటివనరులు ఎలా కలుషితమయ్యిందీ, దానివల్ల తాము ఏవిధంగా జబ్బు పాలవుతున్నదీ కూడా గ్రామస్తులు వివరించారు.

గౌడగూడలో, అమలబాడిలో ఒకో ఉపప్రాథమిక వైద్యకేంద్రం, దమన్‌జోడిలో ఒక ప్రాథమిక వైద్యకేంద్రం మాత్రమే ఈ ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వఆస్పత్రి.

## సామాజిక అశాంతి, లైంగిక వేధింపు

తమ ఆడవాళ్ళు లైంగిక వేధింపులకు గురైన సంఘటనలు 10-15 జరిగినట్లు గ్రామస్తులు చెప్పారు. కూలి పనుల కోసం గనిప్రాంతాలకు నడిచి వెళ్ళే మహిళలను వలసకార్మికులు, లారీడ్రైవర్లు బెదిరించడం, వేధించడం చేస్తుంటారు. అనాథలు, మగతోడులేని పిల్లల తల్లులు, వితంతువులు పెద్ద సంఖ్యలో మరో బతుకుతెరువు కరవై దమన్‌జోడి, మల్‌పట్ శివార్లలో వ్యభిచార వృత్తి నెరపుతున్నారు. ఈ ప్రాంతంలో 100-200 మంది హెచ్ఐవి/ఎయిడ్స్ బాధితులు ఉన్నట్లు తెలుసున్నా కచ్చితమైన వివరాలు దొరకడం కష్టం. హెచ్ఐవి కేసుల విషయంలో దమన్‌జోడి రెండవ గంజాం(కోరాపుట్ జిల్లాలో హెచ్ఐవి సోకిన వాళ్ళు అధిక సంఖ్యలో గల నగరం)గా పేరు పడుతోంది. గంజాం నుంచి కోస్తా నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు ఇక్కడికి వలస వస్తుంటారు. నిర్వాసిత శిబిరాల్లో సమాజిక పరిస్థితులు గ్రామీణ జీవితం నుంచి మురికివాడల స్వభావాన్ని సంతరించుకున్నాయి. తాగుడు, గృహహింస, దొంగతనాలు, నేరజీవితం సాధారణమైపోయాయి. నిర్వాసిత శిబిరాలలో మౌలిక సదుపాయాలు లేకపోయినా మద్యం దుకాణలకు మాత్రం కొదవలేదు. పునరావాస కాలనీల్లోనే ఈ దుకాణాలు వెలిశాయి. దమన్‌జోడిలో కూడా పరిస్థితి భిన్నంగా లేదు. కూలిపనుల ద్వారా సంపాదించే నాలుగు రూకల్ని మగవాళ్ళు తాగుడుకు తగలబెట్టి భార్యాబిడ్డల్ని చిత్రహింసలు పెడతారు. పిల్లలు కూడా ఈ అధమసామాజిక పరిస్థితుల, అక్కడి హింస, దారిద్ర్యం, పేదరికానికి అలవాటు పడిపోతున్నారు.

మహిళల విషయంలో పరిస్థితి మరీ ఘోరం. ఒకప్పుడు సొంతంగా పనిచేసుకుంటూ వ్యవసాయోత్పత్తిలో భాగస్వాములైన స్త్రీలు నేడు కేవలం కూఈలు స్థాయికి దిగజార్చబడ్డారు. వనరుల ప్రాథమిక వినియోగదారులైన మహిళలపై ఉమ్మడి ఆస్తి అయిన భూమి పరాయీకరణ చెందడం తీవ్రప్రభావాన్ని చూపింది. మహిళలకు గతంలో వారి గ్రామాల్లో ఉండే స్థలం, రక్షణలను నిర్వాసిత శిబిరాలు కల్పించలేకపోయాయి. ఇక్కడ వారిపై గృహహింస, దౌర్జన్యాలు పెరిగాయి. నష్టపరిహారం, పునరావాస విధానాలు స్త్రీ, పురుషుల

**పట్టిక 15: కోరాపుట్ జిల్లాలో అధ్యయనం చేసిన జిల్లాలో బాలకార్మికలు, బడిమానేసిన పిల్లలకు సంబంధించిన కొన్ని వివరాలు**

| బ్లాక్ | గ్రామం | మొత్తం పిల్లలు | బడికి వెళ్ళే పిల్లలు | బాలకార్మికులు | బడి మానేసిన పిల్లలు |
|---|---|---|---|---|---|
| దామన్‌జోడి | అమలబాడి | 800-900 | 250-300 | 150 | 2009లో 20 |
| కోరాపుట్ | చంపాపాదర్ | 300 | 60-70 | 50-70 | - - - - |
| దామన్‌జోడి | దామన్‌జోడి | 3,000-3,500 | దాదాపు2,500 | 500-600 | -- - - - |
| కకిరిగుమ | గౌడుగూడ | 650-700 | 222 | 60 | 2009లో 15-20 |
| దామన్‌జోడి | జానిగూడ | దాదాపు 250 | 30-35 | దాదాపు 150 | 150 కంటే ఎక్కువ |

గమనిక 'స్థానిక పెద్దలు ఇచ్చిన సమాచారం.

మూలం : ధాత్రి-సమత, హెచ్ఎక్యూ. 2010. గనుల్లో భారకతదేశపు పిల్లలు : భారత్‌లో పిల్లలపై మైనింగ్ ప్రభావంపై ఒక నివేదిక. ధాత్రి రిసోర్స్ సెంటర్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ - సమత, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, హెచ్ ఎక్యు : సెంటర్ ఫర్ చైల్డ్ రైట్స్, న్యూఢిల్లీ

మధ్య తేడాను గుర్తించవు. పునరావాస కేంద్రాల్లో స్త్రీలను నాలుగుగోడల మధ్యా, బయట సమాజంలోనూ మరింత దోపిడీకి గురనవుతూ నిస్సహాయులుగా మారడమే ఇందుకు నిదర్శనం. వారి విషయంలో ఇంక పోరాటం కొనసాగుతూనే ఉంది. మహిళలే కుటుంబ పెద్దగా ఉన్న కుటుంబాలకు నిర్వాసితుల జాబితాలో స్థానం కల్పించాలని దమాండుతో 2009లో బాధిత కుటుంబాలు ఒక భారీ ర్యాలి నిర్వహించాయి.

## ప్రజలు కోల్పోయిందేమిటి?

మైనింగ్ ఇతర అభివృద్ధి ప్రాజెక్టులు రాకముందు ఈ ప్రాంతం విస్తారమైన ప్రకృతి వనరులకు నెలవు. ఆదివాసిలు తమ మనుగడ కోసం సహజ వనరులపైనే ఆధారపడేవారు. ఈ ప్రాంతంలో దట్టమైన ఆకురాలు అడవులు, సారవంతమైన సాగుభూములు ఉండేవి. వర్షాల ఆధారంగా, తమ ఆహార అవసరాలకు సరిపడా ఆదివాసులు ఏడాదికి రెండు పంటలు పండించుకునేవాళ్ళు. కుటుంబం మొత్తం పొలంలో పనిచేసి ఫలసాయాన్ని ఉమ్మడిగా అనుభవించే వాళ్ళు. అలాగే కలపేతర అటవీఉత్పత్తుల సేకరణ ప్రధాన జీవనోపాధి మార్గంగా ఉండేది. ఇది ఆరునెలలపాటు కుటుంబాల అవసరాలను తీర్చేది. విద్యా, ఆరోగ్యం, రోడ్డు, రవాణా వంటి అభివృద్ధి కార్యక్రమాలు పరిమితంగా జరిగినా తమ చుట్టుపక్కల గల ప్రకృతి సంపద వల్ల ఆదివాసులు మనుగడ సాగించేవాళ్ళు.

మైనింగ్, రిఫైనరీ ప్రాజెక్టు, ఇతరత్రా ప్రాజెక్టు రాకతో స్థానిక ప్రజల, ముఖ్యంగా ఆదివాసుల సామాజిక-ఆర్థికజీవనం ఛిద్రమైపోయింది. మైనింగ్ దేశానికి, స్థానిక ప్రజలకు కూడా అత్యంత ముఖ్యమని, తక్షణావసరమని నిర్ణయించేశారు. దానివల్ల దేశానికి, స్థానిక ప్రజలకు కూడా ఆర్థికసౌభాగ్యం సమకూరుతుందని చెప్పారు. ఆ ప్రకారంగానే ఒరిస్సాలోని దమాన్‌జోడి నాల్కో బాక్సైట్ మైనింగ్‌ను ప్రారంభించారు. కానీ వాస్తవం దీనికి పూర్తి భిన్నంగా ఉంది. దమాన్‌జోడిలో పైకి పట్టణీకరణ జరిగినా పరిస్థితి అధ్వాన్నంగా మారిందని గ్రామపెద్దలతో, నిర్వాసిత సంఘాలతో మేము జరిపిన సమావేశాలు, నిర్వాసితశిబిరాల్లోని మహిళలతో జరిపిన చర్చలు వెల్లడించాయి. ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితమైన గ్రామాల్లోని పిల్లలు దుర్భర పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారు. నిర్వాసితులైనవారిలో భూమిలేని నిరుపేదల సంఖ్య మైనింగ్‌కు ముందు 20 శాతం ఉండగా మైనింగ్ ప్రారంభమైన తర్వాత 88 శాతానికి పెరిగింది. నామమాత్రపు పరిహారం, కూలిపనులపై ఆధారపడటం, కుటుంబానికి ఒకే ఉద్యోగం, తరతరాలుగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను పరిగణనలోకి తీసుకోవడం, ఉమ్మడి ఆస్తి వనరుల విధ్వంసం, నీటివనరుల క్షీణత, అంతరించిపోతున్న అడవులు, పరిసరాల్లో పెరుగుతున్న కాలుష్యం ఇవన్నీ ప్రభుత్వం వాగ్దానం చూపిన సౌభాగ్యానికి పూర్తి విరుద్ధమైనవి. ప్రాజెక్టు ప్రారంభమైన 30 ఏళ్ళ తరువాత కూడా బాధితుల పునరావాసం జరగలేదనడానికి నిర్వాసితుల నిరసన ఇప్పటికీ కొనసాగుతుండటమే నిదర్శనం. బాక్సైట్ మైనింగ్, దాని అనుబంధ కార్యకలాపాలు స్థానికులకు చేరలేదన్న విషయం కళ్ళకు కనిపిస్తూనే ఉంది. భారీగా బాక్సైట్ నిక్షేపాలు కలిగి ఉన్న కోరాపుట్ ఒరిస్సాలోని పేదజిల్లాలో ఒకటి కావడం గమనార్హం.

## అధ్యయనంలో, చర్చల్లో వెల్లడైన ముఖ్యాంశాలు

కోరాపుట్‌లో స్థానిక ప్రజల అభివృద్ధి, ఆర్థిక సౌభాగ్యాలకు మైనింగ్, దాని అనుబంధ కార్యకలాపాలు దోహదం చేస్తాయని వాగ్దానం చేశారు. కానీ నిర్వాసిత శిబిరాలు, ప్రభావిత ప్రజల పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నంగా ఉంది.

- ఆదివాసీలు, స్థానిక ప్రజలకు సంబంధించినంత వరకు మైనింగ్ జీవవైవిధ్యం, ఆహారభద్రత, సంప్రదాయకజీవనోపాధులపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపింది. విస్తారమైన వ్యవసాయభూముల్ని మైనింగ్, టౌన్‌షిప్, మురికివాడలు, నివాస ప్రాంతాలకు మళ్ళించిన ఫలితంగా మైనింగ్ ప్రాంతం పరిసరాల్లో వ్యవసాయ కార్యకలాపాలు తగ్గిపోయి ప్రజలు కూలిపనుల కోసం వలసపోవడం పెరిగింది. అడవుల విస్తీర్ణం, జీవవైవిధ్యం క్షీణించి దాని స్థానంలో కంపెనీ ప్రవేశపెట్టిన ఏకపంట సాగు విధానం అమల్లోకి వచ్చింది. మైనింగ్ కోసం నాశనం చేసిన అడవులకు పరిహారంగా అంటూ కంపెనీ జామాయిల్, పరన చెట్లను మాత్రం అది కూడా చెల్లాచెదరుగా, పెంచుతున్నది. సంప్రదాయ పద్ధతులైన వేట, అటవీఉత్పత్తుల సేకరణ నాల్కో పరిసరాల్లో దాదాపు అంతరించిపోయాయి. బయటి నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడేవారి సంఖ్య ఒక్కసారిగా పెరిగిపోవడంతో అడవులు తరిగిపోయి వంటచెరకు, ఇంటినిర్మాణాలకు కలపకు కొరత ఏర్పడింది.
- పునరావాసం, ఉపాధికల్పన సరిగా జరగలేదు. ఈరోజుకు కూడా నిరసనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి.

సంప్రదాయాల నుంచి కుటుంబాలను పెకలించి ముందు తాత్కాలిక శిబిరాల్లోకి, తరువాత అమలబాడి శిబిరంలోకి తరలించడం నిర్వాసితుల జీవితాలను కకావికలం చేసింది. వారి సంప్రదాయక ఇళ్ళల్లో పశువులు, కోళ్ళకు పాకలు, పెరడ్లు ఉండేవి. కానీ నిర్వాసిత శిబిరాల్లో వారికి ఇచ్చిన **10×10** అడుగుల పిచ్చుకగూళ్ళు పశువుల, కోళ్ళ సంగతి అటుంచి మనుషులకే సరిపోవడం లేదు. వీరికి తాగునీరు, వంటచెరకు, విద్య, ఆరోగ్యం వసతులు కూడా అంతంత మాత్రమే. పాక్షికంగా ప్రభావితమైన ప్రజల పరిస్థితి కూడా ఇంతే. వీరికి ఇచ్చిన అనేక హామీలలో చాల నెరవేరలేదు. దీనికి భిన్నంగా టౌన్‌షిప్‌లలోని కంపెనీ అధికారులకు సకల సదుపాయాలు కల్పించారు.

- సేకరించిన భూమి, ఇళ్ళు, ఇతర నిర్మాణాలకుగాను నగదురూపంలో చెల్లించిన పరిహారం చాలా తక్కువ. ఈ పరిహారం, ముఖ్యంగా వరి పండే భూములకు మార్కెట్ రేట్ల కంటే తక్కువ )అనుబంధం 3: భూమికి చెల్లించిన పరిహారం, (ప్రస్తుతం రేట్లు) పూర్తిగా పెరిగిన చెట్టుకు కేవలం రు **150** పరిహారం చెల్లించారు. ఈ డబ్బులు నిర్వాసితులకు ఎక్కువ కాలం ఉపయోగపడలేదు. చాలామంది రోజువారీ అవసరాలు, వాచీలు, రేడియోల వంటి వినియోగ వస్తువుల కొనుగోలుకు, లేదా బాకీలు తీర్చడానికి ఖర్చు చేశారు. భూమి వంటి పెట్టుబడి ఆస్తులపై మదుపు చేయడానికి నిర్వాసితుల దగ్గర డబ్బు లేకుండా పోయింద. నిర్వాసితులు, ముఖ్యంగా ఆదివాసులు అక్షరాస్యత లేని, లోకంపోకడ, అభంశుభం తెలియని అమాయకులు. తమకు మెరుగైన ప్యాకేజి కోసం చర్చలు జరిపే తెలివితేటలు వారికి లేకపోయాయి. ఇచ్చిందేదో తీసుకుని కొంపాగోడూ, పొలాలూ వదులుకున్నారు.
- ఉమ్మడి వనరులకు ఏ పరిహారం చెల్లించలేదు. ఈ ఉమ్మడి ఆస్తివనరులు పోవడం ఆదివాసులకు పెద్దదెబ్బ. ఎందుకంటే కలపేతర అటవీఉత్పత్తుల సేకరణ వారి ప్రధాన ఆదాయమార్గాల్లో ఒకటి. నిర్వాసిత శిబిరాలు ఉమ్మడి పచ్చిక బయళ్ళేమీ లేకపోవడంతో నిర్వాసితుల కుటుంబాలు పాడిపశువులను పెంచలేకపోతున్నారు.
- కుటుంబంలో ఒకరికీ, అది కూడా పెద్ద కొడుక్కే ఉద్యోగం అన్న నిబంధన మహిళల పట్ల వివక్ష ప్రదర్శించింది. ఇచ్చిన ఉద్యోగాలు కూడ అపాక్షిక నైపుణ్యం, అసలు నైపుణ్యం లేని ఉద్యోగాలు, వీటికి ఎన్నాళ్ళు కష్టపడినా ఎదుగూబొదుగూ ఉండదు. ఉద్యోగం చాలా పరిమితమైన భద్రతను, అదీ ఒక తరానికే కల్పిస్తుంది. ఉద్యోగాలు దొరకనివారు రోజుకూలీలుగా బతకాల్సిన పరిస్థితి ఏర్పడింది.
- గతంలో మొత్తం కుటుంబం పొలంలో పనిచేసి ఉత్పత్తిలో భాగస్వాములయ్యేవాళ్ళు. భూమి నుంచి లభించిన ఉత్పత్తి దానికి తోడుగా అడవుల నుంచి సేకరించిన ఉత్పత్తులు కుటుంబాలకు ఒకరకమైన ఆహారభద్రత కల్పించేవి. కానీ పునరావాసం వీటన్నిటినీ చెరిపేసింది. ఈనాడు కుటుంబాలు భూమికి పూర్తిగా దూరమై చివరికి కూరగాయలు, దుంపలు, పళ్ళచెట్ల వంటి ఇంట్లో వినియోగానికి అవసరమయ్యే వాటిని కూడా సాగుచేయలేకపోతున్నారు.
- పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. బడి ఈడు పిల్లలు చదువు మానేస్తున్నారు. బడుల్లో కనీస సౌకర్యాలు, బోధనా సిబ్బందిలేమి ఇలా ఎక్కువ మంది పిల్లలు బడి మానేయడానికి కారణం. పేదరికం కారణంగా నిర్వాసితుల పిల్లలు ఇళ్ళల్లో పనిమనుషులుగా, రోజువారీ కూఈలుగా పనిచేయాల్సివస్తోంది. ఈ ప్రాంతంలో బాలకార్మికుల సంఖ్య అధికంగా ఉండటమే కాక అంతకంతకూ పెరుగుతోంది.
- అందరికంటే ఎక్కువ నష్టపోయింది మహిళలు. భూమి, అడువుల, ఉమ్మడి ఆస్తివనరులను కోల్పోవడం, మహిళలను తీవ్రంగా దెబ్బతీసింది. నిర్వాసిత శిబిరాల్లో, పని ప్రదేశాల్లో, బాధిత గ్రామాల్లో వారు మరిన్ని సామాజిక, భౌతిక ముప్పులకు, లైంగిక వేధింపులకు గురవుతున్నారు. ఉద్యోగాలు మగవాళ్ళకే పరిమితం కావడంతో ఆడవాళ్ళు పూర్తిగా వారిపైనే ఆదారపడవలసివస్తోంది. దీనివల్ల కుటుంబంలో వారి పరిస్థితి దిగజారింది.
- మైనింగ్ ప్రారంభమైన తర్వాత సామాజిక పరిస్థితి దిగజారింది. గృహహింస, తాగుడు, వ్యసనాలు పెరిగాయి.
- స్థానిక ప్రజల్లో బాగా నష్టపోయింది ఆదివాసులు. చదువుసంధ్యలు, చర్చించే తెలివితేటలు, బయట సమాజం గురించి అవగాహన లేకపోవడం వల్ల నష్టపరిహారం, ఉద్యోగాల విషయంలో వారు తీవ్రంగా నష్టపోయారు. దళితులు, ఒబిసిలు వంటి ఇతర వర్గాలు పరిస్థితులకు త్వరగా అలవాటుపడి గిరిజనులకంటే కొంత మెరుగుగా ఉన్నారు.

[7] This percentage is from among 100 families displaced as a result of mining by NALCO

- పరిసరాల్లో దుమ్మూధూళి, నీటికాలుష్యం పెరిగి ఆరోగ్య సమస్యలు పెరిగాయి. క్షీణిస్తున్న నీటినిల్వలు స్థానికులకు పెద్ద సమస్యగా మారాయి. దమాన్‌జోడి చుట్టుపక్కల ఏడాదిపొడవునా పారే వాగుల్లో పట్టే చేపలు ఎన్నో తరాలుగా ఇక్కడి ప్రజలకు ప్రధాన పోషకాహారంగా పనికొచ్చేవి. కానీ ఇప్పుడీ వాగులు, ఎన్నో జానపదగాథలకు కేంద్రబిందువులైన ఈ ప్రాంతనదులు వేసవిలో ఎండిపోతున్నాయి. వాటిలో చేపలు పట్టడం కూడా తగ్గిపోయింది. గిరిజనులు పవిత్రంగా భావించి పూజలు జరిపే నాల్కొ ప్రాజెక్టు పక్కన ఉన్న వెదురుపొద ఇప్పుడు దాదాపు అంతరించిపోయింది. కొన్నేళ్ళ క్రితం ఇక్కడి అడవుల నుంచి గంధపుచెట్లు దొంగరవాణా జోరుగా సాగింది. ఇప్పుడు ఇక్కడ గంధపుచెట్లను కనుక్కోవడం చాలా కష్టం. గనుల్లోని ఎర్రటి కాలుష్యాలతో నిండిన గుంటలు దిగువనున్న గ్రామాల నెత్తిన కత్తిలా వేలాడుతున్నాయి. వానాకాలంలో వర్షాలు పడినప్పుడు ఈ వ్యర్థాలు కొండల నుంచి కిందకు ప్రవహించి భూముల్ని, వాగుల్ని, చెరువుల్ని ముంచేస్తాయి. చర్మవ్యాధులు, క్యాన్సర్ మరణాలు పెరిగినట్లు నిర్వాసిత శిబిరాల్లోని గ్రామస్తులు చెబుతున్నారు. అయితే క్యాన్సర్ మరణాల గురించి కచ్చితమైన వైద్యసమాచారం ఇంకా లభించలేదు.
- నిర్వాసిత శిబిరాల్లోని ప్రజలకు కల్పించిన అరకొర అధ్వాన్నపు వసతులకు, ఉద్యోగులు, అధికారుల టౌన్‌షిప్పుల్లో కల్పించిన బ్రహ్మాండమైన సదుపాయాలకు పోలికే లేదు. శిబిరాల్లో నీరు, ఆరోగ్యం, విద్యాసౌకర్యాలు అంతంత మాత్రం కాగా టౌన్‌షిప్పుల్లో ఏ సౌకర్యాలకు కొదవలేదు. దీనిపై నిర్వాసిత శిబిరాలవాసుల్లో ఆగ్రహం గూడుకట్టుకుని ఉంది.
- నాల్కో తన లాభాల్లో కేవలం ఒక శాతాన్ని కార్పొరేట్ సామాజిక బాధ్యతాకార్యకలాపాలకు కేటాయిస్తోంది. **2009-10** వరకు చుట్టుపక్కల ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుపెట్టిన మొత్తం రు **136.87** కోట్లు కాగా అందులో దమాన్‌జోడికి ఖర్చు చేసింది రు **48.88** కోట్లు(**40** శాతం) ఇది అత్యంత స్వల్ప మొత్తం.

## సెక్షన్ 3 : సిఫార్సులు, ముగింపు

ఆదివాసి జీవనం నిజానికి ఒక సుస్థిరమైన, ప్రకృతితో గట్టిగా ముడిపడిఉన్న జీవనవిధానం. అధ్యయనం జరిపిన ప్రదేశాలలో కనిపించిన ఆహార వైవిధ్యం, ఆదాయాలలో భిన్నత్వం. అవి తక్కువ స్థాయిలో ఉన్నప్పటికీ, ప్రకృతి శక్తుల గురించిన లోతయిన అవగాహనతో ముడిపడిఉన్న ఒక ప్రణాళికబద్ధమైన జీవన విధానంలో అవి ఒక అంతర్భాగమని విదితమవుతుంది. కనుక వారికి విభిన్న సంపదులతో కూడిన ప్రణాళికాబద్ధమైన జీవనవిధానం. ఒక్క ఆహారానికే కాక దైనందిన వినియోగానికి సంబంధించి కూడా స్థానిక సంత వారి జీవితంలో ఒక కీలమైన అనుసంధానం. ఆదాయాల విషయానికొస్తే మార్కెట్ స్థానిక సరుకుల సులభ సరఫరాకు, నష్టాలు లేని పరిస్థితికి, సుస్థిన ఆదాయాలకు దోహదం చేస్తుంది. అందువల్ల ఆదివాసుల సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థలోను, వ్యవసాయ విధానంలోను రైతులు ఆత్మహత్యలు చేసుకున్న ఉదంతాలు కనిపించవు.

రకరకాల పంటు, అటవీ వనరులు కల్పించే ప్రత్యామ్నాయ మార్గాల కారణంగా ఆదివాసుల మనుగడ ఆహారం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేది. మార్కుట్ ఆధారిత లేదా నగదు ఆధార ఆర్థిక వ్యవస్థను ప్రాతిపదికగా తీసుకుని ఆదివాసుల ఆదాయవ్యయాలను లెక్కించడం, వారి జీవన విధానాన్ని మదింపు చేయడం కష్టం. అయినా ఈ అధ్యయనంలో నగనదు రూపంలో ఆదాయాలపరంగా కాకుండా సుస్థిర జీవనం, వనరుల లభ్యతల కోణం నుంచి వారి జీవన విధానాన్ని పరిశీలించడం జరిగింది. బీన్పుపురం వంటి రోడ్డు పక్క గ్రామాలలో నగదును ఎక్కువగా వినియోగించాల్సి వచ్చినా అక్కడి ప్రజలు కాఫీతోటలు కలిగిఉ న్నప్పటికీ వినియోగించేది మాత్రం తక్కువేనన్న విషయం మా అధ్యయనంలో వెల్లడైంది. కాఫీతోటల పై ఖర్చులు ఎక్కువ కనుక ఇక్కడ నగదు వినియోగం ఎక్కువ. దానీ వల్ల ఇక్కడి ప్రజలు చైకధరల దుకాణాలపై(పిడిఎస్0 ఆధారపడటం కూడా అధికమే. ఆహార సేకరణ ఎక్కడ ఎక్కువగా అందుబాటులో ఉందో అక్కడ ప్రజలకు ఆహార భద్రత కూడా ఎక్కువగానే ఉ న్న విషయాన్ని మేము గుర్తించాము.

డబ్బు రూపేణ ఆదాయాలు పెరిగినంత మాత్రాన ప్రజల వినియోగం నాణ్యత. వారి ఆహార భద్రతా పెరుగుతాయని భావించలేమని కూడా ఈ అధ్యయనంలో తేలింది. ప్రస్తుత రాజకీయ ఆర్థిక అభివృద్ధి నమూనాలు ఎగుమతులు, విదేశీమారకం ఆర్జనకే అధిక ప్రాధాన్యమిస్తున్నాయి. ఈవిధంగా ఏర్పడే సంపద అద్వాలుల్లో నివసించే ప్రజలకు కూడా చేరుకుటుందని మన ప్రణాళికాకర్తల నమ్మకం. అయితే ఈ అభివృద్ధి వ్యూహంలో ఆదివాసులకు అందుబాటులో ఉండే సమృద్ధి పోషకాలు గల ఆహారం, ఔషధమూలికల ప్రాముఖ్యత తక్కువగా అంచనా వేయరాదు. దీనికి భిన్నంగా, భారీ మైనింగ్ ప్రాజెక్టులు నడుస్తున్న కోరాపుట్

జిల్లాలో ఆదివాసి ప్రజల జీవితాల్లో మార్పులను పరిశీలిస్తే నగదు ఆర్థిక వ్యవస్థ వారి ఆహారభద్రత, సామాజిక భద్రతలు మొత్తం మీద చూస్తే వాస్తవంలో క్షీణించినట్టు అర్థమవుతుంది.

అందువల్ల పర్యావరణపరంగా సుసంపన్నమైన ఇటువంటి ప్రాంతాలలో గనులవంటి ఖనిజవనరులను వెలికితీసి అభివృద్ధి నమూనాలను అనుసరించేముందు సంప్రదాయక భూమి, వనరలు ఆధారిత ఆర్థక నమూనాలతో వాటిని పోల్చి లాభనష్టాలను మదింపు చేయడం తక్షణావసరం. స్థానిక ప్రజల కోణం నుంచి ఈ కొత్త ప్రతిపాదనలు ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావు. కొత్త రాతియుగం కాలం నుంచి తూర్పుకనుమలను పరిరక్షిస్తూ వస్తున్న ఈ సంప్రదాయక జ్ఞానాన్ని ప్రభుత్వాలు తేలిగ్గా కొట్టిపారేయకూడదు. ఈ ప్రాంతాల్లో కాఫీని ప్రవేశపెట్టింది ప్రభుత్వమే అయినప్పటికీ, అదే ప్రభుత్వం ఈ పంట దీర్ఘకాల మనుగడను దెబ్బతీసి మైనింగును కూడా సరిగ్గా ఇదే ప్రదేశాల్లోనే ప్రవేశపెట్టింది. ఇటువంటి ప్రయోగాల్లో ప్రభుత్వం పెట్టే పెట్టుబడులు భారీగా ఉండటమేగాక పెద్దసంఖ్యలో ప్రజలపై ఇవి ప్రభావం చూపుతాయి గనుక తన పరస్పర విరుద్ధమైన, పొంతనలేని విధానాలను ప్రభుత్వమే పున:పరిశీలించుకోవాలి.

మొట్టమొదటి వాణిజ్యపంట అయిన కాఫీని ఈ అటవీప్రాంతాల్లో ప్రవేశపెట్టిన తర్వాత డబ్బు ప్రధానంగా గల ఒక ఆర్థిక నమూనా ఇక్కడ ఆవిర్భవించింది. భూమిని ఇలా ఒకే పంటకు మళ్ళించడం స్థానిక ప్రజలకు ఇష్టం ఉన్నా, లేకపోయినా ఇది ప్రభుత్వ పథకం గనుక ఇది అమలుజరిగిపోయింద.ఇ అయితే ఈ పతరిస్థితి ఎక్కడికి దారి తీసిందంటే కార్పొరేట్ శక్తులు ఇదే అదనుగా పొగాకు, చెరకు వంటి ఇతర వాణిజ్య పంటలను సాగు చేయడం మొదలుపెట్టాయి. కాఫీతోటలు, ఆదివాసులు మాత్రమే ఉండాల్సిన ఈ ప్రాంతంలో ఈనాడు ఈ వాణిజ్యపంటలు కూడా సాగుచేయడం కనిపిస్తుంది. ఇక్కడి భూమిలో ఎంత భాగాన్ని సంప్రదాయక వ్యవసాయానికి కేటాయించాలి, ఎంత భూమిని నూతన ఆర్థిక నమూనాలకు ప్రయోగాలకు వదిలిపెట్టాలి అనే సంక్లిష్టమైన సమస్యను ప్రభుత్వమే తేల్చాల్సి ఉంది.

సంప్రదాయకంగా వనరులతో సమృద్ధమైన ఈ ప్రాంతంలో ఈనాడు ఆహారభద్రత లేమి, పోషకాహారలోపం ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. పోషకాహారలోపం సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో కూడిన తక్షణ చర్యలు అవసరం. అలాగే అంతకంతకు పెరుగుతున్న సీజనల్ వ్యాధులు, మరణాల నివారణకు ప్రాథమిక చికిత్స, అత్యవసర వైద్యసేవల కల్పన వంటి తాత్కాలిక ఉపశమన చర్యలు కాక తూర్పుకనుమల్లో ప్రకృతి వనరులను మెరుగుపరచడంలాంటి మౌలిక, శాశ్వత ప్రభావం చూపి చర్యలు తీసుకోవాలి.

అనేక వాగులు, వంకలు నీటిఊటల నుంచి నీరు ఏడాది పొడవునా కొండల నుంచి నెత్తురు మాదిరిగా (రక్తకొండ) పారవలసిన చోట నీటికొరత ఏర్పడటం తీవ్రమైన విషయం. తక్కువ నీరు అవసరమయ్యే వాణిజ్యపంటలు, క్షీణతకు గురికాని భూవినియోగ విధానాలతో కూడిన ఆర్థిక వ్యూహాలను ఈ ప్రాంతాల్లో అమలు చేయాలి. మైనింగ్ వంటి పర్యావరణ విధ్వంసక కార్యక్రమాలను ప్రోత్సహించడానికి బదులు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు, భూసారం, నీటిసంరక్షణలను ప్రోత్సహించేందుకు వీలు కల్పించే గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమం వంటి పథకాలను స్థానికులు మరింత ఎక్కువగా ఉపయోగించుకునేటట్లు ప్రభుత్వాలు చూడాలి.

## న్యాయరక్షణలు

ఆదివాసీల ప్రయోజనం కోసమేకాక తూర్పుకనుమల ఆరోగ్యం, రాజకీయ శాంతి కోసమైనా ప్రభుత్వం ముందు ఆదివాసి ప్రజలకు, తూర్పుకనుమల పర్యావరణ వనరులకు న్యాయరక్షణలు కల్పించాల్సిన అవసరం ఉంది. హింసాత్మక అణచివేత, నక్సలిజంపై పోరాటంలో భాగంగా సమీకృత కార్యాచరణ ప్రణాళిక వంటి నగదు ప్రోత్సాహకాలకు బదులు పర్యావరణ ఆరోగ్యాన్ని, ఆహారభద్రతను కల్పిస్తేనే ఆదివాసీ ప్రాంతాల్లో శాంతి నెలకొంటుంది. ఈ ప్రాంతంలోని ఆదివాసీ తెగలు, పర్యావరణ వనరులు, పరిసరాల పరిరక్షణకు అనేక రాజ్యాంగ నిబంధనలు, చట్టాలు ఇప్పటికీ ఉన్నాయి. చేయవలసిందల్లా వీటిని చిత్తశుద్ధితో అమలు చేయడమే.

ప్రేవేటు పారిశ్రామిక కార్యకలాపాల కోసం విస్తారమైన భూముల్ని ధారాదత్తం చేయడం, భూబదిలీ నిబంధన ఉల్లంఘన అడవుల నిర్మూలనకు దారితీసి పర్యావరణ సమతౌల్యంపై తీవ్రప్రభావం చూపుతుంది. ఉదాహరణకు నాల్కో ప్రాంతంలో మైనింగ్‌కు కాకుండా అదనంగా పెద్ద మొత్తంలో (దాదాపు 10వేల హెక్టార్లు) సేకరించారు. ఈనాడు అందులో చాలా భాగం నిరుపయోగంగా పడి ఉండగా ఈ స్థలం నుంచి బలవంతంగా ఖాళీ చేయించబడిన నిర్వాసితులు ఇతర ప్రాంతాలకు వలసపోవడమో, అటవీభూముల్ని ఆక్రమించుకోవడమో జరుగుతున్నది. బయటి నుంచి వలస వచ్చే వారి సంఖ్య పెరగడంతో భూమి మీద, అడవి మీద కూడా ఒత్తిడి పెరుగుతోంది. ఈ దుష్ప్రభావాలను తీవ్రంగా పరిగణించి తూర్పుకనుమలను కాపాడటం కోసం ప్రైవేటు, పారిశ్రామిక అవసరాలకు భూమిని బదలాయించడం ఇక నిలిపివేయాలి.

గ్రామసభ వ్యవస్థ ద్వారా ఆదివాసి ప్రజలను సంప్రదించే ప్రక్రియను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ఏదో మొక్కుబడి సంప్రదింపుల ప్రక్రియను నిర్వహించడం లేదా పూర్తిగా

సంప్రదింపుల ప్రక్రియను నిర్లక్ష్యం చేయడం ద్వారా పెసా(షెడ్యూలు ప్రాంతాలకు పంచాయతీ చట్టం విస్తరణ చట్టం)ను ఉల్లంఘిస్తున్నారు. తమ ప్రాంతంలోని వనరులను పరిరక్షించుకునే, వాటికి సంబంధించి నిర్ణయాలు తీసుకునే హక్కు స్థానిక ప్రజలకు ఉంది. వారి భాగస్వామ్యం లేకుండా స్థానిక వనరులను ప్రభుత్వం తానూ సొంతంగా రక్షించడం అసాధ్యం. ఈ వాస్తవాన్ని గుర్తించి దేశవ్యాప్తంగా సిఎఫ్ఎం (సామాజిక అడవుల నిర్వహణ) ప్రక్రియను దేశవ్యాప్తంగా ప్రారంభించారు. ప్రభుత్వం తనకు అనుకూలమైన చోట్ల స్థానికులను సంప్రదించడం, అనుకూలం కాని చోట వారి మనోగతాన్ని, అభిప్రాయాలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం ఆమోదయోగ్యం కాదు. పర్యావరణపరంగా, సున్నితమైన మన ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఒక స్థిరమైన, ప్రజల అభీష్టాలు, వారి ప్రయోజనాలకు అనుకూలమైన విధానాన్ని అనుసరించాలి.

ఒక ఫార్ములా నిర్వహించే బహిరంగ విచారణల ద్వారా పర్యావరణ పరిరక్షణ చట్టం, **1986**ను అపహాస్యం చేస్తున్న తీరుకు స్వస్తి పలకాలి. ఈ చట్టంతో పాటు పెసా చట్టానికి కట్టుబడి ఉండటంతో పాటు, ప్రభుత్వాలు ఐక్యరాజ్యసమితి ఆదివాసుల హక్కుల ప్రకటనకు అనుగుణంగా వ్యవహరించాలి. స్వేచ్ఛగా, అన్ని విషయాలు తెలుసుకుని, ఆలోచించి నిర్ణయాలు తీసుకోడానికి ఆదివాసులకు గల హక్కును సమితి ప్రకటన గుర్తించింది. ఈ వాస్తవాన్ని గుర్తెరిగి ఆదివాసులకు గల ఈ రాజ్యాంగ హక్కును ప్రభుత్వాలు చిత్తశుద్ధితో గౌరవించాలి.

అటవీ పరిరక్షణ చట్టం, **1980** పారిశ్రామికీకరణ, వాణిజ్య అవసరాల కోసం ఒకపక్క నీరుకారుస్తూ మరోపక్క అడవి ఫలసాయాన్ని అనుభవించడానికి ఆదివాసులకు గల సహజమైన హక్కులను హరించడానికి ప్రభుత్వం దాన్ని అస్త్రంగా ఉపయోగించడం అన్యాయం. ఈనాడు ప్రభుత్వం మైనింగ్, అటవేతర కార్యకలాపాలకు కేటాయిస్తున్న రక్షిత అటవీప్రాంతాలు అక్కడక్కడ ఉండే, చెట్లు లేని ప్రాంతాలు కాదు. విస్తారమైన పచ్చటి, జీవజాలం, వృక్షజాలంతో కూడిన రక్షిత అటవీభూములను ఈ వినాశకర ఆర్థిక కార్యకలాపాలకు ధారాదత్తం చేస్తున్నారు. ఈ కార్యకలాపాల సమగ్ర ప్రభావాన్ని మదింపు చేయడం అవసరం. వ్యక్తులు, స్థానిక ప్రజలకంటే ఈనాడు ఈ ప్రాంతంలో భారీ ప్రాజెక్టుల వల్లే అడవులకు పెద్ద ముప్పు ఎదురవుతున్నది.

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అటవీహక్కులను ధృవీకరించేందుకుగాను అటవీహక్కుల చట్టాన్ని వెంటనే అమలుచేయడంతోపాటు, అటవీవాసుల భూమినియోగం, జీవనోపాధులను మెరుగుపరిచేందుకు పర్యావరణకు హాని కలిగించని ఇతర అనుబంధ చర్యలను కూడా చేపట్టాలి. ఆదాయాల పెంపుతోపాటు ఆహారభద్రతా కూడా ఈ ప్రణాళికా ప్రక్రియలో ఒక ముఖ్యమైన భాగంగా ఉండాలి. ప్రస్తుతం భూవినియోగానికి సంబంధించిన ప్రణాళిక ఒక దిశ అంటూ లేకుండా, అప్పటి అవసరాలనుబట్టి తాత్కాలిక ప్రాతిపదికగా సాగుతోంది. ఆదివాసులు బయటిశక్తుల దోపిడీకి గురయ్యే అవకాశాలు ఇప్పటికీ మెండుగా ఉన్న విషయాన్ని జ్ఞాపకం ఉంచుకుని ప్రభుత్వాలు విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న, ప్రపంచీకరణకు అనుగుణమైన భూవినియోగ వ్యూహాలకు కాక స్థానిక ప్రజల సామర్థ్యాలు, స్థానికంగా నిర్వహించగలిగిన భూవినియోగ విధానాలకు తమ ప్రణాళికలలో ప్రాధాన్య ఇవ్వడం అత్యంత ముఖ్యం. ఇదే అనంతగిరి భూముల్లో ఆదివాసుల కోసం పోరాడిన సమత ఎన్జీవో కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పు అటవీభూమి, వనరుల రక్షణకు అవసరమైన న్యాయరక్షణలకు మరింత బలం చేకూర్చింది. అయితే ఈ తీర్పు అమలు జరిగేటట్టు చూడటానికి ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సహజవనరులు అటవేతర, ప్రైవేటు పారిశ్రామిక మైనింగ్ కార్యకలాపాలకు మళ్ళించబడినప్పుడల్లా ప్రతిఘటించాల్సి వస్తోంది.

సుప్రీంకోర్టు ఈ తీర్పులో ఇచ్చిన సుదీర్ఘ వ్యాఖ్యానంలో రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు ప్రాధాన్యాన్ని, ఆవశ్యకతను వివరిస్తూ ఆదివాసుల సంప్రదాయక భూవినియోగధోరణులను, వారి జీవన విధానాన్ని గుర్తించింది. ఈ ప్రాంతపు పర్యావరణను పరిరక్షించడం కోసమే కాక సామాజిక భద్రతకు కూడా ఆదివాసుల ఈ హక్కులను పరిరక్షించడం రాజ్యాంగ కర్తవ్యమని ప్రకటించింది. తన ఈ రాజ్యాంగబద్ధ కర్తవ్యాన్ని ప్రభుత్వం ఎంతవరకు నిర్వర్తించగలదన్న దానిపైనే తూర్పుకనుమల మనుగడ ఆధారపడి ఉంటుంది.

అటవీ ఉత్పత్తులపై జిసిసి గుత్తాధిపత్యం వంటి రక్షణాత్మక న్యాయచర్యలు ఆదివాసులకు మేలు కంటే కీడే ఎక్కువ చేస్తాయి. జిసిసి ఇప్పుడు అనుసరిస్తున్న గుత్తాధిపత్య ఆంక్షలు చట్టాన్ని దుర్వినియోగం చేయడం తప్ప మరొకటి కాదు. దీనికి బదులు జిసిసి మద్దతు ధరలు ప్రకటిస్తూ, నిత్యావసర వస్తువులను సరఫరా చేస్తూ ఒక మద్దతు సంస్థగా తన బాధ్యతలను నిర్వర్తించాలన్న డిమాండు ఎప్పటి నుంచో వినిపిస్తోంది. పరిపాలనా సౌలభ్యం కోసం తూర్పుకనుమలు ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాలుగా విభజించబడి ఉన్నా ఆర్థిక ప్రయోజనాల కోసం వీటిలో ఏ ఒక్క రాష్ట్రం తీసుకునే నిర్ణయమైనా తూర్పుకనుమల మొత్తం పర్యావరణపై ప్రభావం చూపుతుంది. ఒరిస్సాలో భారీ ప్రాజెక్టులు, నిరాశ్రయత పొరుగునే ఉన్న విశాఖపట్నంలో పర్యావరణ క్షీణతకు దారితీయడమే ఇందుకు ఉదాహరణ. అందువల్ల ఈ మొత్తం ప్రాంతంలో జీవవైవిధ్యం సమతూకాన్ని పరిరక్షించడానికి మొత్తం తూర్పుకనుమలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు రూపొందించాలి.

## References


Agarwal, A. and S. Narain (eds.) 2005. Dying wisdom. State of India's Environment Fourth Citizens Report. Centre for Science and Environment, New Delhi, India.

Anon. (no year) Coffee development programme for non-traditional areas of Andhra Pradesh and Orissa state. XI Plan modalities. URL: http://indiacoffee.org/userfiles/XI%20Plan%20Modalities %20for%20NTA.pdf (accessed December 2010).

Anon. 1998. Andhra Pradesh Panchayat Raj (Amendment) Act 1998. URL: http://www.aptribes.gov.in/html/tcr-protective-panchayat-ap.htm (accessed 16 June 2009).

Anon. 2004. 'Araku' coffee launched. The Hindu Business Line, 3 February 2004. URL: http://www.thehindubusinessline.com/2004/02/03/stories/2004020300731700.htm (accessed August 2010).

Anon. 2007.Ramesh inaugurates coffee processing unit. 24 December 2007 Press release of the Department of Commerce, Ministry of Commerce and Industry, Government of India, New Delhi, India. URL: http://commerce.gov.in/pressrelease/pressrelease_detail.asp?id=2174 (accessed October 2010).

Anon. 2009. Centre plans to develop two biosphere reserves in AP. The Hindu, 7 June 2009. URL: http://www.hindu.com/2009/06/07/stories/2009060757320600.htm (accessed August 2010).

Anon. 2009. AP Girijan co-op aims for Rs. 220 crore turnover. The Hindu Business Line 9 June 2009. URL: http://www.thehindubusinessline.com/2009/06/09/stories/2009060952091700.htm (accessed August 2010).

Anon. 2010. AP Indiramma scheme exposing poor to unscrupulous MFIs. The Hindu, 1 November 2010. URL: http://www.thehindu.com/news/states/andhra-pradesh/article862998.ece (accessed November 2010).

Anon. 2010. GCC to foray into coffee procurement. The Hindu, 20 October 2010. URL: http://www.hindu.com/2010/10/20/stories/2010102052270200.htm (accessed December 2010).

Anon. 2010. NALCO rehabilitated 598 families at Damanjodi of Orissa says Union Minister. Orissa Diary, 9 March 2010. URL: http://www.orissadiary.com/CurrentNews.asp?id=17150 (accessed December 2010).

Anon. 2010. PESA Act. Press release, 26 April, 2010, Press Information Bureau, Government of India, India. URL: http://www.pib.nic.in/release/release.asp?relid=60950 (accessed October 2010).

Anon. 2010. Rising cement prices hits Indiramma housing scheme. The Times of India, 8 October 2010. URL: http://timesofindia.indiatimes.com/city/hyderabad/Rising-cement-prices-hitsIndiramma-housing-scheme/articleshow/6709371.cms (accessed December 2010).

Anon. 2010. Thirteen bauxite mining proposals rejected. The Hindu, 18 September 2010. URL: http://www.hindu.com/2010/09/18/stories/2010091861020500.htm (accessed November 2010).

Anon.2010. Lack of funds hit Indiramma scheme. The Deccan Chronicle, 17 July 2010. URL: http://www.deccanchronicle.com/anantapur/lack-funds-hits-indiramma-scheme-526 (accessed November 2010).

APSHC. 2010. Housing for poor: A saturation approach. Andhra Pradesh State Housing Corporation, Government of Andhra Pradesh, Hyderabad, Andhra Pradesh, India. URL: http://housing.cgg.gov.in/Note%20on%20Indiramma.pdf (accessed December 2010).

APTWD. 2006. Basic information. Andhra Pradesh Tribal Welfare Department, Hyderabad, Andhra Pradesh, India. URL: http://aptribes.gov.in/oldsite/GOs/gosmain.htm/basicstats.pdf (accessed September 2010).

APTWD. 2010. Budget 2010-11. Andhra Pradesh Tribal Welfare Department, Government of Andhra Pradesh, Hyderabad, Andhra Pradesh. URL: http://www.aptribes.gov.in/Budget1011English.pdf (accessed December 2010).

CSD. 2010. Summary report on implementation of the Forest Rights Act. Council for Social Development, New Delhi, India.

CVCPDS. 2009. Report on the state of Andhra Pradesh. Central Vigilance Committee on Public Distribution System, New Delhi, India. URL: http://www.pdscvc.nic.in/ (accessed October 2010).

Dandekar, Ajay. and Chitrangada Choudhury. 2010. PESA, left-wing extremism and governance: Challenges and concerns in India's tribal districts. Report submitted by the Institute of Rural Management, Anand, Gujarat, Commissioned by the Ministry of Panchayat Raj, Government of India, New Delhi, India.

Das, SK. 2000. AP Forest Development Corporation Limited An Overview. Souvenir of the Silver Jubilee Celebrations if the Andhra Pradesh Forest Development Corporation, Hyderabad, Andhra Pradesh, India.

Deshpande, Rajeev. and Subodh Ghildiyal. 2010. Now, government stops bauxite mining in Visakhapatnam. The Times of India, 26 August 2010. URL: http://timesofindia.indiatimes.com/india/Now-govt-stops-bauxite-mining-in-Visakhapatnam/articleshow/6434906.cms (accessed October 2010).

DoRD. 2010. National Social Assistance Programme: Social Security Pensions. Department of Rural Development, Government of Andhra Pradesh, Hyderabad, Andhra Pradesh, India. URL: http://www.google.co.in/search?client=firefox-a&rls=org.mozilla%3Aen-US%3Aofficial&channel=s&hl=en&source=hp&q=NATIONAL+SOCIAL+ASSISTANCE+PROGRAMME+SOCIAL+SECURITY+PENSIONS&meta=&btnG=Google+Search (accessed December 2010).

Downing, E. Theodore. 2002. Avoiding new poverty: Mining-induced displacement and resettlement. International Institute for Environment and Development and World Business Council for Sustainable Development, England.

EPTRI . 2002. Proceedings of the National Seminar on Conservation of Eastern Ghats. 24 to 26 March 2002, at Sri Venkateswara University, Tirupathi, Andhra Pradesh organised by Environment Protection and Training Institute, Hyderabad and Tirumala Tirupathi Devasthanam, Tirupati, Andhra Pradesh.

GoAP. 2008. National Rural Employment Guarantee Scheme (NREGS-AP)-Horticulture- Scheme of Coffee Plantation in Paderu-implementation Arrangements-Orders-issued. Government Order Ms No. 506 on 27 December 2008 to Panchayat Raj and Rural Development Department, Government of Andhra Pradesh, India. URL: http://www.rd.ap.gov.in/Horticulture/coffee%20go%20_Sec_RD-II.pdf (accessed December 2010).

GoAP. 2009. National Rural Employment Guarantee Scheme (NREGS-AP)-Horticulture- Scheme of Coffee Plantation in Paderu-Amendment of GO-Orders-issued. GO Ms No 189, on 24 June 2009 to Panchayat Raj and Rural Development Department, Government of Andhra Pradesh, India. URL: http://www.rd.ap.gov.in/Horticulture/EGS_GoMsNo_189_Horti_Dt_24.06.2009.pdf (accessed December 2010).

Iyer, Lalita. 2009. Gem of a brew. India Environment Portal, 12 July 2009. URL: http://www.indiaenvironmentportal.org.in/content/gem-a-brew (accessed November 2010).

Joseph, G. and V. Ramachandran. (no year). The Eastern Ghats. Ashoka Trust for Research in Ecology and the Environment, Bangalore, Karnataka.

Mahapatra, Richard., S. Kumar Sambhav, Sumana Narayanan and Aparna Pallavi. 2010. How government is subverting forest rights act. Down to Earth, 11–15 November 2010. URL: http://www.downtoearth.org.in/node/2187 (accessed November 2010).

Mallavarupu, Ram Babu. (no year). Development of tribals in the agency areas of West Godavari district, Andhra Pradesh: Problems, perspectives and prospects. Progress cum status report of Ph.D. work. Centre for Regional Studies, School of Social Studies, Hyderabad, Andhra Pradesh, India.

Mazumdar, SK. 1998. Geological evolution of the Eastern Ghats. In: Proceedings of the National Seminar on Conservation of Eastern Ghats, March 1998, Visakhapatnam, Andhra Pradesh. Pp 198–212.

MoTA. 2010. Status report on implementation of the Scheduled Tribes and Other Traditional Forest Dwellers (Recognition of Forest Rights) Act, 2006 [for the period ending 31st August, 2010]. Ministry of Tribal Affairs, Government of India, New Delhi. India.

Naandi Foundation. 2010. The Araku Valley coffee project. Naandi Foundation. URL: http://www.naandi.org/ (accessed November 2010).

Naidu, Subramanyam T. and DR. Yugandar. 2002. Economic dependency of Scheduled Tribes in Eastern Ghats of Andhra Pradesh. In: Proceedings of the National Seminar on Conservation of Eastern Ghats, 24–26 March 2002, Tirupati, Andhra Pradesh. Pp 451–461.

Padel, F. and S. Das. 2007. ‘Agya, what do you mean by development’. In: Caterpillar and the mahua flower: Tremors in India’s mining fields. (ed. Kalshian, R). Pp. 26–27. PANOS, New Delhi.

Pallithanam, Thomas Fr (ed.). 2007. Rekindling hope? Access, retention and development of LAND. A Dalit perspective (Report). Andhra Pradesh Social Watch, Hyderabad, Andhra Pradesh, India.

Patnaik, Santosh. 2009. NALCO gets most difficult block for mining. The Hindu, 27 September 2009. URL: http://www.hindu.com/2009/09/27/stories/2009092752090300.htm (accessed October 2010).

Patnaik, Santosh. 2010.MoEF team for a re-look at bauxite mining. The Hindu, 2 August 2010. URL: http://www.hindu.com/2010/08/02/stories/2010080261580600.htm (accessed October 2010).

Pattanaik, C., SN. Prasad and CS. Reddy. 2009. Need for conservation of biodiversity in Araku Valley, Andhra Pradesh. Current Science 96(10):11–12.

PIB. 2010. Coffee development programme in Agency areas of Andhra Pradesh. Press release, 5 August 2010, Press Information Bureau, Government of India, New Delhi. URL: http://pib.nic.in/release/release.asp?relid=64247(accessed December 2010).

PPP. 2010. State Policy. Andhra Pradesh. Public Private Partnerships in India, Ministry of finance, Government of India. URL: http://www.pppinindia.com/state-policy-andhra-pradesh.php (accessed November 2010).

Prasad, P Devi. and N. Komali Salomi. 2009. Implementation of the old age pension scheme in Visakhapatnam district, AP. A study. Journal of Rural Development 28(4): 439–449.

Rao, Divakara V. 1999. A glimpse into the geology of the Eastern Ghats. EPTRI-ENVIS Newsletter 4(1): 4–5.

Rao, MG. and PK. Raman. 1979. The east coast bauxite deposits of India. Bulletins of the Geological Survey of India, Series A-Economic Geology, No. 46.

Rao, RK. 2000. Life on the coffee estate: Reminisces. Souvenir of the Silver Jubilee Celebrations if the Andhra Pradesh Forest Development Corporation, Hyderabad, Andhra Pradesh, India.

Rasheed, M. Shakeel. 2004. Towards a fair label for Araku coffee. The Hindu, 6 February 2004. URL: http://www.hindu.com/2004/02/06/stories/2004020604560300.htm (accessed August 2010).

Rebbapragada, Ravi., Devendra Pandey and Ravi Chellam.2010. Implementation of Forest Rights Act in Andhra Pradesh, Report of field visit, 27–31 July 2010. URL: Implementation of Forest Rights Act in Andhra Pradesh (accessed November 2010).

Reddy, IUB. 1992. Displacement and rehabilitation. Mittal Publications, New Delhi, India.

Sandhya Rani, S. and T. Pullaiah. 2002. A taxonomic survey of trees in Eastern Ghats. In: Proceedings of the National Seminar on Conservation of Eastern Ghats, 24–26 March 2002, Tirupati, Andhra Pradesh. Pp 5–15.

Sethi, Nitin. 2010. Post-POSCO, forest act appears as rallying point for tribal rights. Times of India, 3 November 2010. URL: http://timesofindia.indiatimes.com/india/Post-Posco-forest-act-emerges-as-rallying-point-for-tribal-rights/articleshow/6867762.cms (accessed November 2010).

Stanley, William. 1996. Machkund, Upper Kolab and NALCO projects in Koraput district, Orissa. Economic and Political Weekly, 15 June 1996, pp 1533–1598.

Subramanyam, V. 2003. Ecology, technology and resources management among the tribes of Eastern Ghats: An anthropological study. Paper submitted for the conference Livelihood strategies among forest related tribal groups of South India. 17 to 19 October 2003, Mysore, India.

Sudhir, SNV. 2005. Nalco trip fails to impress tribals. URL: http://www.mmpindia.org/minenews/nalco_trip_fails_to_impress_trib.htm (accessed July 2010).

Taru. 1996. Orissa Mining Study: Panchpatmali mines and Damanjodi alumina processing facility. Taru, Orissa.

TERI. 2004. Sustainable exploitation, cultivation and market linkages of non-timber forest products (NTFPs) in Andhra Pradesh. The Energy and Resource Institute, New Delhi, India.

TRICOR. 2010. Review of Coffee Plantation Project, Andhra Pradesh Scheduled Tribes Cooperative Finance Corporation, Andhra Pradesh Tribal Welfare Development, Government of Andhra Pradesh, Hyderabad. India. URL: http://www.aptribes.gov.in/html/tricor-up-coffee.htm (accessed December 2010).

Trinadharao, B. and AN. Gurumurthy. 2000. Conservation of forests through cultivation of coffee of APFDC Ltd. Souvenir of the Silver Jubilee Celebrations if the Andhra Pradesh Forest Development Corporation, Hyderabad, Andhra Pradesh, India.



***Dhaatri Resource Centre for Women and Children***
*K-12, Ved Vihar, AWHO Colony, Subhash Nagar, Tirumalgiri*
*Secunderabad 500 015, Andhra Pradesh, India*
*Telephone: +91-40-40121365*
*&*

***Samata***
*D. No.: 14-37-9, First Floor, Krishna Nagar, Maharanipet*
*Visakhapatnam 530 002, Andhra Pradesh, India*
*Telefax: +91-891-2737662/2737653*

*Email: dhaatri@gmail.com, samataindia@gmail.com*
*Website: www.dhaatri.org, www.samataindia.org*